ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
25-6-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 145 పేజీలు : 10+4 వెల : 8.00


విజయవాడ నడిరోడ్డుపై మహిళ దారుణ హత్య 2లో
మణిపూర్‌లో మంత్రి ప్రైవేటు గోదాము దగ్ధం 5లో

# వైద్య పోస్టుల భర్తీకి చర్యలు

## ● ప్రజలకు విస్తృత సేవలు అందుబాటులోకి ● ఏపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ.జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ఆస్ప త్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేయడానికి ప్రత్యేక కార్యచరణను చేపట్టింది. సిఎం వైఎస్ జగన్ వైద్యరంగంలో పలు విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చారు. వైద్యం విషయంలో ప్రజలకు ఎప్పటికప్పుడు విస్తృత సేవలు అందుబాటులో ఉండాలని సిఎం జగన్ అధికారులకు మౌలికాదేశాలు జారీ చేసారు. ఈ సేవలకు ఎక్కడా అంతరాయం ఉండకూడదని సిఎం జగన్ అధికారులకు స్పష్టం చేసారు.గ్రామీణ స్థాయి నుంచి ఇంటి ముంగిటనే వైద్యసేవలు అందించాలని సిఎం జగన్ నిర్ణయం అందులో భాగంగానే విలేజీ క్లినిక్కులు ఏర్పాటు చేసారు.ఈ క్రమంలోనే వైద్యసేవలు నేరుగా ప్రజలకు అందాలంటే ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత ఉండకూడదన్నదే సిఎం జగన్ ఆలోచనా విధానం. అందులో భాగంగానే ఆయన ఎప్పటిక ప్పుడు ఆస్పత్రుల్లో ఖాళీలను గుర్తించి భర్తీ చేయాలని అధికారులను ఆదేశిస్తున్నారు.ఆ క్రమంలోనే వైద్యశాఖలో పోస్టుల భర్తీ కోసం ప్రత్యేకంగా ఏపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డు (ఎంఎస్ఆర్‌బి)ని ఏర్పాటు చేసారు. ఈబోర్డుకు ప్రధానకార్యదర్శి చైర్మన్‌గా ఉంటారు, మెంబరు సెక్రటరీగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, మరో మెంబర్ జాయింట్ డైరెక్టర్‌గా వ్యవహ రిస్తారు. సమాచార,పౌరసంబంధాల శాఖ నుంచి లభించిన వివరాలను అనుసరించి ఈ బోర్డు కార్యకలపాలు త్వరలోనే ప్రారంభం కానున్నట్లు సిఎం జగన్ అధికారులకు వెల్లడించారు. డీహెచ్, ఏపీవీవీపీ, డిఎంఇ పరిధుల్లో సివిల్ అసిస్టెంట్ సర్జన్(సిఏఎస్),సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు (సిఏఎస్ఎస్), అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను రాష్ట్ర స్థాయిలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో భర్తీ చేస్తారు.పదోన్నతుల ద్వారా డిప్యూటీ సివిల్ సర్జన్, సివిల్ సర్జన్, అసోషియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేస్తుంటారు ఇప్పటి వరకు ఈ ప్రక్రియను సంబంధిత విభాగాధిపతుల కార్యాల యాలద్వారానే చేపడుతున్నారు. ఇకపై ఈ నియా మకాలను బోర్డు చేపడుతుంది. ఇందుకోసం ప్రత్యే కంగా వైబ్‌సైట్‌ను రూపొందించారు. ప్రస్తుతం వెబ్‌సైట్ ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. సెప్టెంబరు 1నుంచి ఈకళాశాలల్లో తరగ ≫2



# రష్యాలో తిరుగుబాటు!

### అధ్యక్షుడు పుతిన్‌కు ఎదురుతిరిగిన ప్రైవేటు మిలిటరీ కంపెనీ చీఫ్ ప్రిగోజిన్

### పలు మిలటరీ స్థావరాలు స్వాధీనం

**మాస్కో, జూన్ 24:** ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించి తనదారికి తెచ్చుకు నేందుకు వినియోగించిన ప్రైవేటు సైన్యమే ఇపుడు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఎదురుతిరిగింది. దీనితో పుతిన్ ఇపుడు తనవేలితో తానే కంటినిపొడుచుకున్నట్లుగా మారింది. రష్యాఅధ్యక్షుడు పెంచి పోషించిన వాగ్నార్‌ప్రైవేటు మిలిటరీ కంపెనీ చీఫ్ ఏకంగా రష్యా మిలిటరీ ప్రభుత్వంపై తిరుగు బాటును ప్రకటించారు. ఉక్రెయిన్ ప్రధాన నగరాలను స్వాధీనం చేసుకోవడంలో కీలకంగా పనిచేసిన వాగ్నార్‌సైన్యం తమకు సరైన ఆయుధ సామగ్రి, ≫7

### పలు జిల్లాల్లో కొత్తగా

# సబ్ డిస్ట్రిక్ట్‌ల ఏర్పాటు

### భూముల రీసర్వే, పాలన, పౌర సేవలు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కోసమే

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని పలు జిల్లాల్లో కొత్తగా సబ్ డిస్ట్రిక్ట్‌లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.ఈ కొత్త సబ్ డిస్ట్రిక్‌లను రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలోకి వస్తాయి. భూముల రీసర్వే అనంతరం పాలన, పౌర సేవలు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగంగా చేపట్టేలా కొన్ని జిల్లాల్లో ఈ సబ్ డిస్ట్రిక్ట్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.రిజిస్ట్రేషన్ల చట్టం 1908లోని సెక్షన్ 5 ప్రకారం ఈ కొత్త సబ్‌డిస్ట్రిక్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.తూర్పు గోదావరి, కర్నూలు, ఏలూరు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ, విజయనగరం, కడప, తిరుపతి, శ్రీకాకుళం, నెల్లూరు, పార్వతీపురం ≫2

# జనసేన జెండా ఎగరడం ఖాయం



### పి. గన్నవరంపై ప్రత్యేక దృష్టి: పార్టీ అధినేత పవన్

**అమలాపురం,జూన్ 24, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో జనసేనపార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని,జన సైనికులు గ్రూపు రాజకీయాలకు ప్రాధాన్యత నివ్వకుండా జనసేన లక్ష్యాన్ని సాధిం ≫2

### రాష్ట్రానికి ప్రత్యేక హోదా

# తేలేకపోయిన జగన్

### విభజన హామీలు విస్మరించిన బిజెపి: పిసిసి చీఫ్ గిడుగు



శనివారం మీడియాతో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు

**కడప వైద్యవిభాగం, జూన్ 24, ప్రభాతవార్త:** విభజన హామీలను విస్మరించిన బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవడంలో జగన్ సర్కార్ విఫలమైందని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయ కమిటీ సమా వేశాలకు కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు గిడుగు రుద్ర రాజు హాజరైఅన్నారు. శనివారం స్థానికజిల్లా కాంగ్రెస్ ≫2



సమయానికి పేమెంట్ | ఇంటి వద్దే ఇవేల్యూయేషన్ | ఇబ్బందులు లేని డాక్యుమెంటేషన్
ఇతర వివరాల కోసం స్కాన్ చేయండి
వివరాల కోసం 1800 102 1800కి కాల్ చేయండి | www.marutisuzukitruevalue.com ని సందర్శించండి.
*Black glass on the vehicle is due to lighting effect. Creative visualization. Terms and condition apply.
**VIJAYAWADA:** MITHRA AUTO AGENCY: 8886063544 | VARUN MOTORS: 9885701729 | **ELURU:** NOVELTY REDDY & REDDY MOTORS: 9533290285 | **BHIMAVARAM:** NOVELTY REDDY & REDDY MOTORS: 9948828555 | **GUNTUR:** JAYALAKSHMI AUTOMOTIVES: 7396669031 | **NELLORE:** VISHNU CARS: 7995088876 | BHARGAVI AUTOMOBILES: 9248788999 | **ONGOLE:** JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433 | **ANDHRA PRABHA COLONY:** MITHRA AUTO AGENCY: 7337540033.



శనివారం శ్రీనగర్‌లో 'బలిదాన్ స్తంభం' శంకుస్థాపన చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# తేలేకపోయిన జగన్

≫ పార్టీ కార్యాలయంలో సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎపికి ప్రత్యేక హోదా 10 సంవత్సరాల పాటు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉల్లంఘించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దేశ రథసారధి రాహుల్ గాంధీ నాయకత్వంలో భారతదేశ జూడో యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకున్నదని ఆయన తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని అదే రీతిలో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందని దీని ప్రభావం ఎపిలో కూడా కచ్చితంగా పడుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు, న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. జగన్ ప్రభుత్వం విఫలం చెందిందని కేంద్ర బిజెపి ప్రభుత్వం పట్ల జగన్ మెతక వైఖరి అవలంభిస్తోందని విమర్శించారు. ఏపీకి న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పరిశీలకులు ముయ్యప్పన్, మీడియా ప్రతినిధి తులసిరెడ్డి, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాంధీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రామారావు, ఏఐసీసీ సభ్యులు బండి జకరయ్య, బద్వేలు మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎస్పీ సత్తార్, మాజీ జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు, డిసిసి ప్రధాన కార్యదర్శి కదిరి ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి సుమంత్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్, సుశీల్, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం నాయకులు మామిళ్ల బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజవర్గాల బాధ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ డిస్ట్రిక్ట్‌ల ఏర్పాటు

≫మన్యం, అనకాపల్లి, చిత్తూరు, కృష్ణా జిల్లాల్లో సబ్ డిస్ట్రిక్ట్‌లను ఏర్పాటు చేస్తారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్టాంపులు- రిజిస్ట్రేషన్ల శాఖ తరుపున నోటిఫికేషన్ విడుదల చేసారు.ఈ సబ్‌డిస్ట్రిక్‌లు తక్షణం అమలులోకి వస్తాయి,కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ డిస్ట్రిక్ట్‌లలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటవుతాయని ప్రభుత్వం నోటిఫికేషన్‌లో వివరించింది,కొత్త సబ్ డిస్ట్రిక్ట్‌లోని రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని కుడా ఉత్తర్వుల్లో పేర్కొంది. నోటిఫికేషన్‌ల్లో పేర్కొన్న గ్రామాలు నుంచి కొత్త సబ్ డిస్ట్రిక్ట్‌ల పరిధిలోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. రిజిస్ట్రేషన్ సేవల కోసం గ్రామ సచివాలయాల పరిధిని కుడా నోటిఫికేషన్‌లో పేర్కొంది.ప్రభుత్వ తాజా నిర్ణయంతో భూముల రీసర్వే అనంతరం పాలన, పౌర సేవలు, రిజిస్ట్రే షన్ల ప్రక్రియ ఇకపై సతర్వం జరుగుతుంది.ఆ దిశలో ఉత్తర్వులో స్పష్టం చేసారు.

# పోస్టుల భర్తీకి చర్యలు

≫ తులు ప్రారంభమగుతాయన్నారు. విజయనగరం, నంద్యాల, ఏలూరు, మచిలీపట్ట ్ణం,రాజమండ్రి మెడికల్ కాలేజీల్లో ఆగస్టులో సీట్లు భర్తీ ప్రక్రియను చేస్తామన్నారు.కొత్తగా ప్రారంభ మయ్యే ఈ అయిదు కాలేజీల నుంచి 750 సీట్లు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ప్రతి జిల్లాకు ఒక్కటి చొప్పున వైద్యకళాశాల ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సిఎం జగన్ అన్నారు.రాష్ట్రంలో త్వరలో మరో 12కళాశాలలు అందుబాటులోకి రానునా ్నయన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగేళ్లలో వైద్యవిద్యలో పిజి సీట్లును 462కి పెంచినట్లు తెలిపారు.ఒక్కొక్క వైద్య కళాశాల ఏర్పాటుకు రూ.500కోట్లు ఖర్చు పెడుతున్నా మన్నారు.

ఆరోగ్యశ్రీ,104,108 వాహనాలు తదితరంశాలపై ప్రభుత్వం నిరంతరం దృష్టి పెట్టి పనిచేస్తోం దన్నారు.ఆరోగ్యశ్రీ పథకం కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.3,336 కోట్లు కేటాయించిందదన్నారు. గత ప్రభుత ్వం కేవలం 1,059 ప్రోసీజర్లుకు మాత్రమే ఈ పథకం వర్తింపచేసిందన్నారు.అయినప్పటికి సేవలు అందించే విషయంలో పూర్తిగా విఫలమైంద న్నారు.తమ ప్రభుత్వం కొత్తగా మరో 2,446 ప్రోసీజర్‌లను చేర్చిందన్నారు.దీంతో ఏకంగా 3,225 ప్రోసిజర్లుకు వైద్యం ఉచితంగా ప్రజలకు అందుతోందన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం ఏడాదికి రూ.1000 కోట్లు వరకు మాత్రమే ఖర్చు చేసేదన్నారు.తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం రూ.3వేలకోట్లుకుపైగా ఖర్చు చేస్తోందన్నారు. అదే విధంగా ఆరోగ్య ఆసరా కోసం రూ.445 కోట్లు,108 వాహనాల నిర్వహణకు రూ.187 కోట్లు, 104 వాహనాల నిర్వహణకు రూ.164 కోట్లు,ఈహెచ్ఎస్ కోసం రూ.140 కోట్లు చొప్పున ఖరు ్చ చేస్తోందన్నారు. ఏపీలో 2,061 ఆస్పత్రుల్లో,తెలంగాణాలో 132, కర్ణాటకలో 49, తమిళనాడులో 22 ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైఎస్సా ర్ ఆరోగ్య ఆసరా పథకం దేశంలోఎక్కడా లేదన్నారు.గతంలో ఎన్నడు జరుగునంతగా వైద్యశాఖలో ఉద్యోగాల భర్తీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే 49వేలకుపైగా ఉద్యో గాలను భర్తీ చేసామని తెలిపారు.వైద్యానికి కావా ల్సి న బడ్జెట్ పెంచామన్నారు.ఫ్యామిలీ డాక్టర్ కాన్సె ప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చా మన్నారు.

రాష్ట్రంలో ఎక్కడ వైద్యసిబ్బంది కొరత ఉందని సమాచారం వచి ్చనా అక్కడ ఆ ఖాళీలు భర్తీ చేస్తామన్నారు.విలేజీ క్లినిక్ వ్యవస్థ ఎంతగానో ప్రయోజనకర వైద్యసేవలను ప్రజలకు అత్యంత అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తోం దన్నారు.రాష్ట్రంలో వంద ఏళ్లకు పూర్వం విశాఖలో తొలి వైద్యకళాశాల ప్రారంభమైందన్నారు.అనంతర కాలంలో 11 మెడికల్ కాలేజీలు మాత్రమే అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగేళ్లల్లో 17 వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ప్రజలందరికి మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు వైద్యసేవలు ఇంకా మెరుగ్గా చేయడానికి ఈ ట్రైనింగ్‌ను ఏర్పాటు చేసామన్నారు.కోవిడ్ కాలంలో అద్భుతమైన వైద్యసేవలు అందించారన్నారు.రోగికి సంతృప్తి చెందితే మన జగనన్న ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు.ప్రజలకు ప్రభుత్వాస్పత్రులలో సేవలు పెరిగాయన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రజలకు చాలా ఉపయోగకరంగా చేస్తున్నామని వెల్లడించారు. వైద్యశాలల్లో మెరుగైన సౌకర్యాలు,వైద్య సేవలు కల్పించేందుకు నిత్యం తపిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు గొప్పసేవలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు డాక్టర్ వైఎస్సా ర్ ఆరోగ్యశ్రీ పథకం అపర సంజీవనిలా మారిందన్నారు. దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటా యన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగు తాయన్నారు.

24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్య వసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యావసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథ మిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు.1,149 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు నియా మకంగా పూర్తయిందని అధికారవర్గాల సమాచార మన్నారు. క్యాన్స ర్ వ్యాధిని పూర్తి స్థాయిలో నియంత్రించే దిశలో రాష్ట్రంలో వైద్యసేవలను విస్తరిస్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.భారత్‌సహా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కాన్స ర్ మరణాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. విశాఖ, తిరుపతి, గుంటూరులో క్యాన్స ర్ నివారణపై సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పెట్టాలన్నారు.




మణిపూర్‌లో హింస ఆగకపోవడంతో నిరసనల ప్రదర్శన జరిపిన పలు సంఘాలు

# జనసేన జెండా ఎగరడం ఖాయం

≫ చేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని జనసేనాని పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురంలో పి.గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ ప్రజాప్రతినిధులు,జనసైనికులు,వీర మహిళలతో సమావేశమై దిశానిర్దేశం చేసారు.మలికిపురం మండలం దిండి రిసార్ట్స్ వద్ద శనివారం సాయంత్రం జరిగిన సమావేశంలో పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలకు ప్రాధా న్యతనివ్వకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.వర్గాలపోరులో పడి జనసేనపార్టీని క్రిందకు లాగవద్దని హితవు పలికారు.పార్టీ అభివృద్ధికి కష్టించి పనిచేసే ప్రతీ జనసైనికుడిని తాను గుర్తిస్తానని పవన్‌కల్యాణ్ తెలిపారు.పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసే ప్రతీ కార్యకర్తకు నన్ను ప్రశ్నించే హక్కు ఉందన్నారు.పార్టీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్న పి.గన్నవరం నియోజకవర్గంలో వీర మహిళలు కూడా ఎక్కువగా ఉన్నారని,ఈ నియోజకవర్గం తన వ్యక్తిగత పర్యవేక్షణలో ఉంటుందని పవన్‌కల్యాణ్ జనసైనికులకు హామీనిచ్చారు.

2024లో జరగబోయే ఎన్నికల్లో పి.గన్నవరం నియోజకవర్గంలో జనసేనపార్టీ జెండా ఎగుర వేస్తుందని పవన్ కల్యాణ్ ధీమా వ్యక్తం చేసారు.వారాహి విజయయాత్రలో భాగంగా శుక్రవారం చేపట్టిన ర్యాలీలో అంబాజీపేట నుండి పి.గన్నవరం వరకు అడుగడుగునా హారతులు పట్టిన వీర మహిళలు,రోడ్డుకిరువైపులా ఉండి ఘనస్వాగతం పలికిన జనసైనికులకు,ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.

# వామపక్ష సీట్ల విషయం త్వరగా తేల్చాలి

## సిఎం కెసిఆర్ అప్పాయింట్‌మెంట్ కోరిన నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్24:** బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో వామపక్షాల నేతలు చర్చలు జరపాలని నిర్ణయించారు.

ఈనెల 21 మఖ్దూం భవన్‌లో సిపిఐ,సిపిఎం కార్యదర్శులు, ముఖ్యనేతలు సమావేశమై బిఆర్ఎస్‌తో చర్చలు జరపాలని ఏకాభిప్రాయానికి వచ్చారు.ఇందుకుగాను ఆ పార్టీ నేతలు సిఎం అప్పాయింట్‌మెంట్ కోరారు. ఒకటి,రెండు రోజుల్లో అప్పాయింట్‌మెంట్ ఖరారు చేస్తామని సిఎంవో సమాచారం ఇచ్చింది. అప్పాయింట్‌మెంట్ ఖరారు కాగానే ముఖ్యమంత్రి కెసిఆర్‌తో సిపిఐ,సిపిఎం రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం ఇతర నేతలు భేటీ కానున్నారు. ఎన్నికల్లో ఈ పార్టీలకు కేటాయించే సీట్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని బిఆర్ఎస్‌పై వామపక్ష పార్టీలు ఒత్తిడి తెస్తున్నాయి. ఎన్నికలు సమీపిస్తుండటంతో సీట్ల విషయం త్వరగా తేల్చాలని,ఆలస్యం చేస్తే మొదటికే మోసం వస్తుందనే భావనలో వామపక్ష నేతలు ఉన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:24/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 847265
2nd Prize Rs.7000/- 79649
3rd Prize Rs.3500/-
04669 05493 11904 18983 19038
20425 28301 32886 41139 47802
4th Prize Rs.200/-
2842 3599 4228 5396 5729 6696 7073
7182 8167 8396
5th Prize Rs.100/-
2666 3586 4045 5209 6330 6540 8380
8641 9454 9823
6th Prize Rs.50/-
0116 1379 2698 4199 5691 7886 8687
0128 1479 2722 4336 5774 7890 8822
0363 1480 2745 4405 5780 7905 8916
0423 1492 3124 4452 5929 7914 8929
0501 1829 3130 4458 6339 7926 9129
0502 1851 3157 4541 6472 7994 9478
0860 1997 3159 4553 7044 8048 9514
0936 2090 3270 4683 7100 8069 9525
0952 2253 3300 4692 7312 8115 9880
1075 2437 3313 4806 7313 8165 9908
1089 2451 3469 4837 7372 8182
1169 2553 3843 5373 7472 8235
1228 2580 3949 5554 7622 8277
1301 2585 4134 5562 7649 8370
1355 2611 4176 5679 7773 8609

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 252937
2nd Prize Rs.7000/- 57876
3rd Prize Rs.3500/-
06730 07473 11859 31508 45516
60008 61170 66886 78183 80222
4th Prize Rs.200/-
1377 2181 3983 5017 6437 8245 8472
8763 9037 9483
5th Prize Rs.100/-
2690 3349 4224 4324 4985 6337 6853
7425 7600 7627
6th Prize Rs.50/-
0051 1124 2891 4069 5460 6732 8381
0099 1183 2947 4113 5464 6857 8454
0216 1313 3071 4151 5674 6955 8980
0415 1408 3100 4164 5773 7000 8991
0426 1693 3253 4218 5818 7275 9045
0521 1750 3258 4285 5836 7368 9578
0836 1760 3374 4346 5947 7489 9677
0902 1884 3470 4457 6112 7492 9794
0947 2017 3616 4514 6126 7504 9817
0960 2047 3675 4601 6148 7623 9966
0973 2254 3754 4896 6149 8080
0996 2355 3801 4984 6178 8182
1087 2389 3994 5049 6218 8201
1118 2411 4034 5159 6369 8352
1123 2639 4063 5217 6597 8354

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:24/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 189754
2nd Prize Rs.7000/- 98309
3rd Prize Rs.3500/-
15498 19731 53717 57499 67225
75031 87546 88341 96628 97739
4th Prize Rs.200/-
0100 3970 4356 5038 5330 7759 7791
7867 7919 7991
5th Prize Rs.100/-
0102 2265 3675 3921 5354 6006 6296
8283 8729 9104
6th Prize Rs.50/-
0185 2056 3697 4584 6665 8147 8940
0474 2136 3749 4819 6751 8149 9143
0547 2225 3752 4823 6778 8154 9174
0567 2246 3810 4994 6855 8264 9293
0624 2366 3901 4996 7093 8286 9463
0637 2399 3955 5025 7129 8316 9587
1054 2706 4017 5232 7230 8493 9645
1254 2901 4070 5243 7293 8564 9686
1261 3330 4091 5387 7378 8590 9807
1345 3335 4228 5435 7454 8621 9984
1355 3337 4235 5564 7703 8657
1546 3352 4242 5661 7849 8781
1634 3471 4467 5887 7879 8858
1774 3546 4481 5968 8049 8860
1870 3676 4543 6233 8060 8883

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 687771
2nd Prize Rs.7000/- 35790
3rd Prize Rs.3500/-
04959 15256 40446 41611 52693
62931 70610 72901 76996 91064
4th Prize Rs.200/-
0721 1026 1935 3444 4361 4533 4878
7599 9370 9518
5th Prize Rs.100/-
0412 0770 1381 2214 2613 5482 5528
6282 8902 9569
6th Prize Rs.50/-
0418 2326 3728 4737 6084 7957 9215
0682 2425 3785 4849 6225 7978 9251
0910 2578 3834 4924 6285 8078 9470
1181 2899 3860 5014 6354 8103 9471
1197 3173 3916 5060 6408 8128 9513
1307 3276 3920 5118 6522 8272 9555
1430 3331 3966 5139 6542 8291 9842
1510 3343 4107 5199 6567 8419 9852
1622 3476 4183 5369 6570 8714 9860
1824 3536 4262 5377 6586 8834 9970
1893 3560 4341 5410 6639 8840
1972 3633 4365 5416 6725 8883
2012 3672 4513 5718 7107 8922
2070 3700 4537 5974 7310 9054
2109 3712 4591 6049 7898 9094

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:24/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 454942
2nd Prize Rs.7000/- 34040
3rd Prize Rs.3500/-
08624 11369 30085 54696 54936
62467 66370 76889 83172 92294
4th Prize Rs.200/-
0239 0316 0903 1954 2932 4874 5118
5414 8233 8968
5th Prize Rs.100/-
0862 1081 1101 1780 2812 2899 4998
8131 9384 9739
6th Prize Rs.50/-
0318 1826 3441 5681 7138 7949 9323
0373 1993 3442 6050 7170 7957 9387
0392 2016 3734 6205 7214 8018 9426
0501 2237 3984 6330 7226 8118 9465
0741 2359 4127 6354 7246 8124 9544
0815 2407 4179 6502 7306 8288 9561
0894 2451 4301 6514 7329 8333 9605
0911 2512 4495 6589 7388 8547 9672
0927 2590 4501 6662 7406 8580 9758
1083 2658 4570 6679 7479 8871 9786
1088 2720 4657 6751 7513 8911
1357 2857 4805 6757 7627 9054
1475 3038 5110 6758 7662 9055
1550 3164 5283 7064 7748 9073
1728 3381 5603 7086 7786 9151

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 331793
2nd Prize Rs.7000/- 48298
3rd Prize Rs.3500/-
01681 09408 14719 26018 29310
61951 74072 79599 84859 89759
4th Prize Rs.200/-
1569 1729 2981 4393 5872 6942 7529
8614 9181 9745
5th Prize Rs.100/-
0328 1327 1786 3159 3835 5850 6070
6594 8051 9903
6th Prize Rs.50/-
0045 1528 3003 4685 6055 7782 9041
0053 1580 3009 4846 6062 8034 9098
0115 1744 3049 5002 6209 8079 9180
0121 1797 3173 5071 6262 8151 9380
0124 1883 3213 5184 6264 8220 9464
0131 2106 3275 5337 6286 8272 9544
0169 2112 3284 5422 6358 8307 9639
0334 2172 3335 5498 6390 8321 9730
0502 2343 3615 5639 6732 8348 9772
0525 2344 3649 5648 7002 8440 9860
0741 2379 3693 5688 7130 8470
0883 2394 3870 5765 7166 8554
1002 2632 4113 5772 7363 8557
1137 2677 4190 5828 7399 8709
1139 2968 4350 5974 7701 8964

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:24/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 549719
2nd Prize Rs.7000/- 69395
3rd Prize Rs.3500/-
03189 25221 35849 37203 37429
53992 55029 72689 81376 93469
4th Prize Rs.200/-
0082 0266 1719 3559 3935 6160 6523
7394 7926 8394
5th Prize Rs.100/-
0015 0843 0939 1140 1316 2492 3222
6579 6895 7379
6th Prize Rs.50/-
0022 1664 3174 4858 6134 7547 8593
0533 1996 3305 4922 6222 7859 8623
0575 2150 3422 4939 6234 7892 8841
0740 2231 3460 4942 6264 7959 8958
0803 2235 3492 4946 6311 7991 9115
0818 2418 3498 5055 6358 8123 9317
0856 2503 3879 5121 6505 8161 9581
1133 2614 3984 5318 6516 8162 9645
1288 2709 4439 5509 6617 8164 9722
1347 2727 4475 5532 6757 8186 9783
1359 2748 4524 5623 7082 8220
1395 2758 4686 5799 7164 8374
1419 2919 4687 6025 7211 8422
1421 2991 4689 6038 7375 8444
1490 3136 4726 6049 7421 8524

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 548629
2nd Prize Rs.7000/- 97061
3rd Prize Rs.3500/-
00742 17464 42541 48638 49198
66798 68129 78002 78158 83460
4th Prize Rs.200/-
1629 2030 3937 5060 6640 7603 9030
9267 9449 9645
5th Prize Rs.100/-
0974 4387 6105 6720 6983 7193 7435
7807 7935 9927
6th Prize Rs.50/-
0107 1113 2791 5079 7589 8987 9681
0204 1117 2813 5116 7605 9141 9718
0206 1155 2911 5294 7630 9166 9743
0252 1247 2965 5319 7744 9184 9785
0253 1288 3160 5330 7929 9306 9792
0292 1312 3281 5351 7951 9384 9829
0303 1466 3303 5619 7976 9388 9872
0502 1585 3702 5873 8065 9470 9945
0698 1750 3710 5925 8082 9546 9955
0725 1864 4002 6338 8130 9551 9970
0738 2034 4364 6541 8209 9603
0762 2292 4542 6930 8422 9640
0792 2473 4668 6991 8527 9660
0835 2659 4795 7389 8787 9671
0865 2701 4954 7546 8937 9676

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:24/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 829564
2nd Prize Rs.7000/- 64924
3rd Prize Rs.3500/-
25043 29302 41146 42824 50096
64873 70753 76567 78816 87549
4th Prize Rs.200/-
0042 0689 0857 2023 2063 3579 3961
6622 7524 7745
5th Prize Rs.100/-
0589 0722 2586 3493 3742 5488 6537
7486 8778 9422
6th Prize Rs.50/-
0006 1250 2281 4295 6023 7110 9102
0060 1318 2339 4476 6311 7260 9163
0068 1443 2433 4488 6350 7377 9190
0107 1531 2898 4544 6380 7657 9248
0330 1738 2999 4545 6423 7718 9510
0401 1810 3143 4615 6464 7991 9513
0406 1969 3194 4718 6488 8097 9542
0499 1977 3262 4840 6590 8127 9619
0506 2048 3430 4947 6598 8268 9625
0611 2058 3725 4967 6795 8278 9711
0828 2089 3862 5431 6810 8353
0889 2091 4155 5675 6874 8671
0970 2208 4222 5818 6898 8789
1100 2253 4266 5981 6936 8905
1189 2274 4276 6021 7098 9038

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 256299
2nd Prize Rs.7000/- 36826
3rd Prize Rs.3500/-
02775 04892 20084 20551 24815
55423 68162 86559 88166 98871
4th Prize Rs.200/-
0062 0204 0524 1023 2240 2527 2593
3620 3757 6482
5th Prize Rs.100/-
0357 1490 2127 2177 2928 4241 4512
7728 8094 8280
6th Prize Rs.50/-
0052 1188 3007 4254 5692 7490 8849
0153 1191 3073 4259 5772 7624 9027
0157 1205 3074 4400 5815 7662 9214
0232 1328 3211 4425 5977 7750 9259
0328 1465 3257 4426 6019 7848 9486
0399 1647 3420 4518 6450 7856 9499
0574 1707 3427 4567 6572 7986 9599
0686 1770 3544 4569 6630 8090 9663
0759 1895 3571 4676 6715 8164 9731
0827 1980 3711 5058 6872 8298 9947
0928 2207 3748 5205 6887 8340
0937 2308 3854 5589 6892 8412
0940 2618 3941 5607 7077 8462
1067 2852 4230 5674 7156 8677
1083 2945 4240 5682 7201 8824

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:24/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 583627
2nd Prize Rs.7000/- 37436
3rd Prize Rs.3500/-
15434 26713 37858 48433 59748
61205 72922 83720 94414 94711
4th Prize Rs.200/-
0018 3597 3912 4333 5027 6144 7888
8161 8822 9116
5th Prize Rs.100/-
0419 0715 1670 1697 3531 5306 5910
5983 7691 9085
6th Prize Rs.50/-
0141 1223 2954 4250 5490 7412 8694
0208 1228 3030 4280 5752 7421 8737
0232 1264 3086 4293 5858 7441 8811
0256 1459 3128 4427 5873 7516 8928
0291 1605 3172 4452 5896 7702 8967
0361 1608 3177 4511 5985 7949 8968
0603 1819 3211 4588 6193 8001 9595
0651 2179 3319 4698 6505 8075 9694
0845 2251 3393 4852 6790 8145 9718
0850 2253 3427 4877 6917 8318 9819
0940 2619 3618 5029 6973 8339
1124 2631 3867 5082 7100 8460
1147 2816 3880 5087 7131 8489
1156 2876 4156 5353 7270 8533
1212 2898 4228 5487 7298 8629

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 836808
2nd Prize Rs.7000/- 58789
3rd Prize Rs.3500/-
14497 25742 36477 47555 58499
69248 71440 82134 82986 93550
4th Prize Rs.200/-
4447 5351 5699 5818 5907 6399 7805
8276 8556 9811
5th Prize Rs.100/-
1463 4384 4613 4647 5092 5657 7329
8081 9300 9555
6th Prize Rs.50/-
0071 1735 3266 5200 6699 7778 9134
0151 1855 3409 5274 6778 7786 9178
0293 2039 3554 5289 6863 7969 9330
0409 2413 3752 5635 6899 8009 9368
0544 2554 3963 5656 6999 8304 9400
0570 2601 4059 5725 7011 8417 9430
0579 2647 4197 5820 7040 8571 9525
0627 2685 4217 6009 7151 8676 9898
0737 2797 4451 6060 7212 8694 9913
0814 2806 4474 6202 7283 8766 9955
1027 2900 4484 6251 7394 8833
1172 2921 4541 6305 7478 8836
1438 2993 4588 6379 7581 8923
1660 3021 4744 6435 7682 8982
1703 3158 4910 6503 7686 9002

## విజయవాడలో నడిరోడ్డుపై

# మహిళ దారుణ హత్య

**విజయవాడ,జూన్24, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర శివారులోని చనుమోలు వెంకట్రావు ఫ్లైవోవరు వద్ద నడిరోడ్డుపై అత్యంత కిరాతకంగా శనివారం రాత్రి సమయంలో హత్య చేసారు. జక్కంపూడి జెఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీకి చెందిన గోగులు నాగమణి రెండవ కుమార్తెతో అల్లుడికి నడుమ విబేధాలు తలెత్తాయి. ఈ వ్యవహారంలో కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది.ఈ క్రమంలో అత్తమామలపై కక్ష పెంచుకున్న అల్లుడు రాజేష్ పథకం వారితో మాట్లాడాలని ఫ్లైవోవర్ ప్రాంతానికి రావాలని పిలిచాడు. వారు వచ్చిన వెంటనే ద్విచక్ర వాహనంపై ఉన్న మామను నరికేందుకు ఉన్నట్లుండి ఆయనపై దాడికి ప్రయత్నించాడు.దాంతో బండి దిగి పక్కకు పరుగులు తీయగా, మామ అల్లునికి దొర్కకుండా తప్పించుకుని పారిపోయాడు. ఆ తరువాత రాజేష్ భయంతో పరుగులు తీస్తున్న అత్తపై వెంటాడి వేటాడి కత్తితో విచక్షణా రహితంగా దాడిచేసి పొడిచి చంపాడు. ఆమె మరణించిందని తెలుసుకున్న తరువాత ఆమె శవాన్ని కాలితో తన్నుతూ కొద్ది సేపు భయానక వాతావరణం సృష్టించాడు. అక్కడి నుంచి పరారయ్యాడు.ఘటన స్థలికి చేరుకున్న టూటౌన్ కొత్త పేట పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.శవాన్ని విజయవాడ జీజీ హెచ్‌కు శవపంచనామా నిమిత్తం పంపించారు. రద్దీగా జనం రాకపోకలు సాగిస్తున్న కూడలిలో ఈ హత్య జరుగుతున్న ఎవ్వరు ప్రతిఘటించడంగాని పోలీసులకు సమాచారం ఇవ్వడంగాని చేయలేదు. హత్య చేస్తున్న వ్యక్తి చూస్తూ పక్క నుంచి సాదాసీదా నడిచివెళ్లినట్లు సమాచారం.

## ట్రిపుల్ ఐటిని సందర్శించిన

# కేంద్ర మంత్రి చౌహాన్



ఇన్‌స్టిట్యూట్ అవరణలో మొక్కలు నాటి నీరుపోస్తున్న కేంద్రమంత్రి, మాజీ ఎంపీ టీజీ

**కర్నూలు విద్య, జూన్ 24, ప్రభాతవార్త:** నగర శివారులోని ట్రీపుల్ ఐటీని కేంద్ర మంత్రి దేవుసిన్‌హా చౌహన్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌లు సందర్శించారు. ఈసందర్భంగా వారికి ట్రిపుల్ ఐటీ ఇన్స్టిట్యూట్ డైరెక్టరు డివిఎల్ ఎన్ సోమయాజులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర ్భంగా కేంద్రమంత్రి ట్రిపుల్ ఐటీ ఇన్స్టి ట్యూట్‌పై జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. అనంతరం ఇన్స్టిట్యూట్ అవరణలో మొక్కలు నాటి నీరుపోశారు. కేంద్రమంత్రి చౌహాన్‌కు, రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇన్స్టిట్యూట్ డైరెక్టరు సోమ యాజులు వివరించారు. ఇన్‌స్టిట్యూట్‌లోని అన్ని విభాగాలను పరిశీలించిన కేంద్ర మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. కర్నూలు ట్రిపుల్ ఐటిలో ఉన్న కోర్సులను గురించి, విద్యార్థుల సంఖ్య గురించి, ఇన్‌స్టిట్యూట్‌లో ఎంతమంది చదివింది ఎంత మంది ఉద్యోగాలు సంపాదించారు అన్ని వివరాలు కూడ ఆయనకు సోమయాజులు వివరించారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఐటీ రాష్ట్రానికి గర్వకారణం అని వివరించారు. ట్రిపుల్ ఐటి ప్రగతి నివేదిక తాను పరిశీలించానని ఈసంస్థ వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ట్రిపుల్ ఐటీకి రాష్ట్ర ప్రభుత్వంకూడ సహాయ సహకారాలు అందించా ల్సి న అవసరం ఉందన్నారు. తాము గమనించి 30 ట్రిపుల్ ఐటీ అన్ని ఇన్‌స్టిట్యూట్‌లలో వన్ అఫ్‌ది బెస్టు ఇని ్స్టట్యూట్‌గా కర్నూలు ట్రిపుల్ ఐటీని కేంద్ర మంత్రి అభివర్ణించారు. దేశంతో పాటు రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల అభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్రమోఢీ సంపూర్ణ సహకారం అందజేస్తున్నారని తెలియజేశారు. కర్నూలులోని ఈప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గౌరవాన్ని పెంచిందని వివరించారు. ప్రస్తుతం ఈ ఇన్స్టిట్యూట్‌లో 750 మంది విద్యార్థులు ఉన్నారని త్వరలో 1000 మందికి చేరుతారని కేంద్రమంత్రి చౌహాన్ అభిప్రాయపడ్డారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి చౌహాన్, రాజ ్యసభ మాజీ సభ్యులు, టీజీ వెంకటేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు రామస్వామిలను ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు సోమయాజులు శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

25-6-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
సప్తమి రా.08-13; పుబ్బ ఉ.07-16
వర్జ్యం మ.03-07 ల 04-51
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా గడుపుతారు.

**వృషభం:** బంధు, మిత్రులతో మనస్పర్ధలకు ఆస్కారం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** ప్రశాంతత కరువవుతుంది. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**కర్కాటకం:** కుటుంబంలో మనస్పర్థలు. క్రయ-విక్రయాలు యథాతథం.

**సింహం:** ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** శారీరక, మానసిక ఒత్తిడికి గురవుతారు. గృహ సౌఖ్యం.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. రుణాలు తీరుస్తారు. చర్చలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** ఆర్థికంగా బాగుంటుంది. అనుకున్న పనులు పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** వాహన యోగం. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

**కుంభం:** మొండి బకాయిలు వసూలు. భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది.

**మీనం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. అనుకోని ధన లాభ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# జీవితం ఇచ్చిన యూనివర్సిటీ ఉన్నతికి తోడ్పాటు

## - ఆచార్య నాగార్జున వర్సిటీ ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్24, ప్రభాతవార్త:** వర్సిటీ ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థులు తమ అమూల్యమైన దాతృత్వాన్ని ప్రకటించారు. యూనివర్సిటీ తమకు జీవితాన్ని ఇచ్చిందని వర్సిటీకి ఎంతో కొంత సహకారం అందించి యూనివర్సిటీ ఉన్నతికి తోడ్పాటునందిస్తామని పూర్వ విద్యార్థులు ప్రకటించారు. వర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కొందరు



మాట్లాడుతున్న రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి

పూర్వ విద్యార్థులు ఐఎఎస్, నావీ, మిలటరీ, టీచింగ్, ఎన్‌జిఒ, పోలీస్, ప్రభుత్వ రంగంతో పాటు ప్రయివేట్ రంగంలో స్థిరపడిన వారు మాట్లాడారు. తమకు వర్సిటీ అనే కుటుంబం జీవితాన్ని ఇచ్చిందని ఇక్కడ విద్యనభ్యసించడం వద్ద తాము ఉన్నతశిఖరాలు అధిరోహించామన్నారు. మాకున్న దానిలో ఎంతోకొంత వర్సిటీకి ఇచ్చి వర్సిటీ అభివృద్ధిలో భాగస్వాములుగా నిలుస్తామన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి మాట్లాడుతూ యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులు అంబాసిడర్‌లుగా నిలిచి ప్రపంచానికి తెలియచేయాలన్నారు. గతంలో ఒకే కళాశాలగా ఉన్న యూనివర్సిటీలో నేడు 6కళాశాలలతో దినదినాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే పూర్వ విద్యార్థుల సహకారం అందించాలని కోరారు. విలువలతో కూడిన ఉద్యోగ, ఉపాధికల్పన దిశగా విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ మాట్లాడుతూ వర్సిటీలో నాటి రోజులతో పోల్చుకుంటే ఎన్నో ఉపాధి అందించే కోర్సులు వచ్చాయని, ప్రతీ ఏడాది వాటి సంఖ్య పెరుగుతూనే ఉందన్నారు. సమాజానికి వర్సిటీ ప్రగతిని తెలియజేసి అభివృద్ధికి సహకారం అందించాలని పేర్కొన్నారు. ఆర్ట్స కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.స్వరూపరాణి మాట్లాడుతూ విభిన్న కోర్సుల నిలయంగా విరాజిల్లుతున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించడం గొప్పవిషయమన్నారు. తాను కూడా వర్సిటీకి పూర్వ విద్యార్థినే అన్నారు.
ప్రతీ ఒక్క పూర్వ విద్యార్థి తమవంతు సహకారం వర్సిటీకి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం డైరెక్టర్ ఆచార్య జివి.ఎస్ఆర్ ఆంజనేయులు, కార్యదర్శి డాక్టర్ బట్టు నాగరాజు, సిడిసి డీన్ ఆచార్య కె.మధుబాబు,
కామర్స్ విభాగాధిపతి ఆచార్య శివరాంప్రసాద్, పూర్వ విద్యార్థులుగా గుంటూరు మహాత్మాగాంధీ కళాశాల నిర్వాహకులు ఆచార్య డిఎఆర్ సుబ్రహ్మణ్యం, ప్రముఖ న్యాయవాది డాక్టర్ మద్దు అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికీ జగనన్న సురక్ష

## డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,జూన్24,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు, అవసరమైన ధృవ పత్రాలను ఉచితంగా ఇచ్చేందుకు ఇంటింటికీ జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. పట్టణం లోని 1,2,3 వార్డులు, రూరల్ మండలం లోని చినతాడేపల్లి గ్రామం, పెంటపాడు మండలంలోని అలంపురం గ్రామంలో ఆయన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు వెళ్లినపుడు ఎదురైన అనుభవాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. చిన్న చిన్న సాంకేతిక కారణాలతో కొంతమంది అర్హత కలిగి ఉండి పథకాలు అందుకోలేకపోతున్నారని గ్రామంలో అలాంటి వాటి పరిష్కారానికి ఈ కార్యక్రమం రూపకల్పన చేయబడిందన్నారు. ప్రతి క్లస్టర్ పరిధిలోను వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, సచివాలయం ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమవుతారన్నారు. జగనన్న ప్రభుత్వం రైతులు, మహిళలు, పిల్లలు...ఇలా పలువురు కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించి ఆ ఇంటి నుంచి ఏమైనా లోటుపాట్లు ఉంటే సేకరిస్తారన్నారు. అలాగే వారికి ఎలాంటి ధృవపత్రాలు కావాలన్నా నమోదు చేసుకుని వారం రోజులు అనంతరం సచివాలయంలో జరిగే శిబిరానికి ఆహ్వానించి అక్కడ వారి సమస్యలకు పరిష్కారం చూపించి భోజనాలు పెట్టి మరీ ఎంతో గౌరవంగా పంపిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నెల రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అన్నింటికీ అతీతంగా పేదరికమే ప్రామాణికంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమ పథకాలు అందిస్తుండడంతో 2019 కంటే 2024 ఎన్నికల్లో వైకాపాకు ఓట్లు, మెజారిటీ కూడా పెరుగుతాయని మంత్రి కొట్టు సత్యనారాయణ స్పష్టం చేసారు. పథకాలు అందుకుంటున్న ఇతర పార్టీల వారు కూడా ఈసారి వైకాపాకే మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు బహిరంగంగానే చెబుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో 39 లక్షల మందికి పెన్షన్లు ఇస్తే ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో 64 లక్షల మందికి ప్రతీ నెలా 1600 కోట్ల రూపాయలకు పైగా పెన్షన్లుగా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఒక కోటి 60 లక్షల కుటుంబాలకు రెండు లక్షల పదహారు వేల కోట్ల రూపాయలను సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. 32 లక్షల కుటుంబాలకు 1 లక్ష 20 వేల కోట్ల రూపాయలు విలువైన ఇంటి స్థలాలను ముఖ్యమంత్రి జగనన్న ఇచ్చారన్నారు. ఇంత చేసినా ఇంకా ఎక్కడైనా పథకాలు అందవలసిన వారు ఒకరిద్దరు ఉన్నా వారికి కూడా సంపూర్ణ న్యాయం చేయడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. 1వ వార్డు వీవర్స్ కాలనీలో జి.సురేష్ రెడ్డి ఇంటిని సందర్శించి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంత్రి కొట్టు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ ఇంటి యజమాని సురేష్ రెడ్డి మాట్లాడుతూ పథకాలతో సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. గతంలో ఏదైనా పని కావాలంటే ఆఫీసుల చుట్టూ తిరిగేవాళ్లమని, కాని నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన వాలంటీర్, సచివాలయం వ్యవస్థతో ఇంటి నుంచి బయటకు వెళ్లకుండానే అన్ని పనులు అయిపోతున్నాయని ప్రభుత్వం పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. చినతాడేపల్లి గ్రామంలో కంఠిపాటి రాజు,రాజేలు ఇంటిని సందర్శించారు. అలంపురంలో పలు గృహాలను సందర్శించి వారికి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించి ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు కుల,ఆదాయ తదితర ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమాలలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, హార్టికల్చర్ జిల్లా అధికారి అడపా దుర్గేష్, పెంటపాడు మండలం స్పెషల్ ఆఫీసర్, జిల్లా పంచాయితీ అధికారి జి.వి.కె.మల్లికార్జునరావు, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కరరావు, వన్ టౌన్ సచివాలయాల కన్వీనర్, ఒకటవ వార్డు ఇన్‌ఛార్జి కొలుకులూరి ధర్మరాజు, టిఎల్ఎఫ్ చైర్పర్సన్ బోళెం రామలక్ష్మి, రెండో వార్డ్ ఇన్‌ఛార్జి పత్సమట్ల సత్యం, ఉప సర్పంచ్ చిట్టూరి కాశీ, వైకాపా మండల అధ్యక్షుడు, కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్ర కుమార్, అలంపురం సొసైటీ ఛైర్మన్ కొలనువాడ సత్యనారాయణ రాజు (దత్తుడు), సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# అంతరిక్ష రంగంలో అంతర్జాతీయ అవగాహన అవసరం

## - పరస్పర సహకారానికి నాసాతో ఒప్పందం

**శ్రీహరికోట (తడ), జూన్ 24 ప్రభాతవార్త** అంతర్జాతీయంగా అంతరిక్ష రంగంలో అన్ని దేశాలు కలిసి ఒప్పందం కుదుర్చుకొని ముందుకు సాగాలని అమెరికాకు చెందిన నాసా, భారత్‌కు చెందిన ఇస్రో పరస్పర ఒప్పందానికి వస్తున్నాయి. ఇందులో భాగంగా ప్రతిష్టాత్మకమైన నాసా ఉన్నతాధికారులతో ఇస్రో ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. నాసాతో సహకారం అంతరిక్షంలో అనేక సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని ప్రపంచ వ్యాప్తంగా వివిధ అంతరిక్ష పరిశోధనా సంస్థలు ముందుకు వస్తున్నాయని ఈ సందర్భంగా చెప్పారు. ఇండియాకు చెందిన ఇండిస్ట్రియల్ అంబాసిడర్ కరన్‌జిత్ సంగ్, నాసా అడ్మినిస్ట్రేటర్ డి.నెల్సన్, మన దేశ శాస్త్రవేత్తలు ఆర్గనైజింగ్ కౌన్సిలర్ క్రునాల్ జోష్, నాన్సిజోన్ సెక్రటరి ఫర్ ఇండియన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్‌కు ఎరువుల కొరత లేదు : వ్యవసాయశాఖ

## రైతుబజారుల్లో సిద్ధంగా ఉన్న 10 లక్షల టన్నులు

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువులను సిద్ధం చేసారు.ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు వ్యవసాయశాఖప్రకటించింది. వ్యవసాయ అవసరాలకు ఈ ఏడాది ఆయా తరుణాల్లో 15లక్షల టన్నుల ఎరువులను అవసరమవుతాయని వ్యవసాయ శాఖ స్పెషల్ కమీషనర్ సీహెచ్. హరికిరణ్ తెలిపారు. వ్యవసాయంలో ఈ ఖరీఫ్ తరుణంలో మంచి వ్యవసాయ ఉత్పత్తులను దిగుబడి చేసేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఎరువులు,విత్తనాలు,ఇతర అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయశాఖ పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.సమాచార శాఖ విడుదల చేసిన పత్రికా ప్రకటనను అనుసరించి ఇప్పటికే 10లక్షల టన్నులను రైతు భరోసా కేంద్రాలు(ఆర్బీకె)ల్లో అందుబాటులో ఉంచామని తెలిపారు.ఈ ఖరీఫ్ సీజన్ కోసం అయిదు లక్షల క్వింటాళ్ళ విత్తనాలు అవసరమవుతాయన్నారు.ప్రస్తుతానికి నాలుగు లక్షల క్వింటాళ్ళను సిద్ధం చేసామని చెప్పారు,వీటిలో కోస్తాంధ్రకు వరి, రాయలసీమకు వేరు శనగ విత్తనాలు ఎక్కువగా అవసరమవుతాయని తెలిపారు.ఈ ఏడాది ఎల్నినో ప్రభావం ఉండే అవకాశం ఉందన్న సమాచారం నేపథ్యంలో అందుకు తగినట్లుగా ఇప్పటి నుంచే తీసుకుంటున్నామన్నారు.అయితే ఎల్నినో ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై అంతగా ఉండక పోవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసిందన్నారు. ముందు జాగ్రత్తగా ఆగస్టు 15 వరకు రాష్ట్రంలో వర్షాలు కురవకపోతే ప్రత్యామ్నయ పంటలపై అన్ని జిల్లాలనుంచి సమాచారాన్ని తెప్పించామన్నారు.అందుకు సమగ్ర కంటింజెన్సీ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు, ఆర్బీకెల ద్వారా నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.

# ఎన్టీఆర్ జిల్లాలో దారుణం

# భార్యకు విషం ఇచ్చి చంపిన భర్త

**కంచికచర్ల,(విజయవాడ)జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గొట్టెముక్కల గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. భార్యకు తన కుటుంబ సభ్యుల సహకారంతో ఆహారంలో విషం కలిపి,తిన్పించి హత్య చేసాడో భర్త. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పెనుగంచిప్రోలు మండలానికి చెందిన జ్యోతిని కంచికచర్ల మండలం గొట్టెముక్కల గ్రామానికి చెందిన కన్నెటి హనుమంతరావు 12 ఏళ్ళకితం వివాహం చేసుకున్నాడు.వారికి ఇద్దరు ఆడపిల్లలు.ఇటీవల కొంత కాలం నుంచి కుటుంబంలో చిన్న.చిన్న గొడవలు ప్రారంభమయ్యాయి. భర్త హనుమంతురావు తరచు జ్యోతిని అనుమానిస్తూ వేధిస్తున్నాడు,అతనికి తల్లి చిట్టెమ్మ,తమ్ముడు కోటేశ్వరరావు సహకరిస్తున్నారు.ఈ విషయాన్ని జ్యోతి పుట్టింటి వారికి తెలిపి వాపోయేది.ఈ క్రమంలో ఇంట్లో రూ.అయిదువేలు కన్పించడం లేదంటూ,అందుకు బాధ్యురాలు జ్యోతేనంటూ హనుమంతరావు ఆమెపై గొడవ పడ్డాడు.తనకు ఆ డబ్బు విషయం తెలియదని చెప్పినా విన్పించుకోలేదు.కొద్ది రోజుల కితం జ్యోతి భర్త హనుమంతురావుతో కలిసి భోజనం చేసేందుకు కూర్చోంది.పక్కన గిన్నెలో వున్న కూరను బాగుంది తిను అంటూ భార్యతో తిన్పించాడు హనుమంతరావు. ఆ తరువాత కొద్ది సేపటికే ఆమె తీవ్ర అస్వస్థతకు గురై వాంతులు చేసుకోసాగింది.తరువాత కోమా స్దితికి చేరుకుంది.అయితే ఏమీ తెలియనట్లు భర్త ఆమెను కంచికచర్లలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తీసుకుని వెళ్ళారు.ఈ విషయం తెలిసి ఆస్పత్రికి వచ్చిన పుట్టింటి వారికి స్పృహలోకి వచ్చిన జ్యోతి తనపై విషప్రయోగం జరిగిందని తెలిపింది. దాంతో పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసులు జ్యోతి చికిత్స పొందుతున్న ఆస్పత్రికి వచ్చారు.వారికి తనపై భర్త,అత్త.,మరిది విష ప్రయోగం చేసారని జ్యోతి వాంగ్మూలం ఇచ్చింది.పోలీసులు వెంటనే కేసు నమోదుచేసి,వైద్యుల ద్వారా జ్యోతికి కొన్ని పరీక్షలు చేయించి. ల్యాబ్‌కు పంపారు.ఈ నివేదికల్లో జ్యోతిపై విష ప్రయోగం జరిగినట్లు ధృవీకరించారు.ఈ క్రమంలో పది రోజులకు పైగా మృత్యువుతో పోరాడిన జ్యోతి ఆస్పత్రిలోనే మరణించింది. అయితే విషయం పోలీసుల దృష్టికి వెళ్ళకుండా చేయాలని హనుమంతరావు జ్యోతి పుట్టింటి వారితో రాజీ ప్రయత్నాలు చేసాడు. ఆ ప్రయత్నాలు బెడిసి కొట్టి జ్యోతి పుట్టింటి వారు పోలీసులకు ఇచ్చిన సమాచారాన్ని అనుసరించి పోలీసులు ఈ ఘటనపై జ్యోతి భర్త, అత్త,మరిదిపై హత్యా కేసు నమోదు చేసినట్లు పోలీసులు శనివారం తెలిపారు.




# విజయవాడలో ఘనంగా ప్రారంభమైన జగన్నాధుని రథయాత్ర

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరంలో ఇస్కాన్ జగన్నాధుని రథయాత్ర శనివారం ఘనంగా ప్రారంభమైంది.ఇస్కాన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఏర్పాటు చేసిన ఈ రథయాత్రను ఏపీ ప్రభుత్వ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ ప్రారంభించారు.కొబ్బరి కాయకొట్టి హారతిని ఇచ్చి రథోత్సవాన్ని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ ప్రారంభించారు. దేశం నలుమూల నుంచి ఉన్న ఇస్కాన్ భక్తులు, కళాకారులు రథయాత్రలో పాల్గొని వివిధ సాంస్కృతికంశాలను ప్రదర్శించారు. విభిన్నరీతుల్లో నృత్యాలను రథయాత్రలో ప్రదర్శిస్తున్నారు.మహాత్మాగాంధీ రోడ్డులోని డీ అడ్రస్ మాల్ నుంఇ ఈ రథయాత్ర నగర పరిధిలో 8 కిలో మీటర్లు మేరకు సాగుతుంది. రథయాత్రలో కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తంగా మూడు రోజుల పాటు రథయాత్ర మేళా కొనసాగుతుంది.ఈ సందర్భంగా ప్రతి రోజు 50వేల మంది భక్తులకు అన్నదాన సౌకర్యాన్ని ఇస్కాన్ టెంపుల్ యాజమాన్యం ఏర్పాటు చేస్తోంది. రష్యా, అమెరికా, ఉక్రెయిన్ నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ రథయాత్రకు తరలివచ్చారు.

# ప్రతిష్టాత్మక ప్రయోగానికి షార్‌లో కీలక పరీక్షలు

**శ్రీహరికోట (తడ), జూన్ 24 ప్రభాతవార్త** భారత ప్రతిష్టాత్మక ప్రయోగం చంద్రయాన్-3కి ఇస్రో శాస్త్రవేత్తలు తుది ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీహరికోటలోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి వచ్చే నెలలో జరగనున్న చంద్రయాన్-3 ఉపగ్రహ ప్రయోగానికి ఇస్రో అన్ని ఏర్పాట్లు చేస్తోంది. షార్ అధికారులు క్షణం విరామం లేకుండా పనిచేస్తుంటే ఇస్రో శాస్త్రవేత్తలు షార్‌లోనే మకాం పెట్టారు. ఇప్పటికే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పలుమార్లు ఈ ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షించారు. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంతరిక్ష పరిశోధన సంస్థలు ఇస్రో చేస్తున్న ఈ భారీ గగనయానాన్ని ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. శ్రీహరికోట నుంచి ఇప్పటిదాకా అతిపెద్ద రాకెట్ జిఎస్ఎల్వి మార్క్3, ఎల్వీఎం3లు అతి తక్కువ పరాజయాలను మాత్రమే ఎదుర్కొన్నాయి. దీనితో ప్రస్తుత ప్రయోగం కూడా సక్సెస్ సాధిస్తుందని నమ్ముతున్నారు.

# 'అమ్మఒడి' పండుగ వాతావరణంలో నిర్వహించాలి

## విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఫోన్

**నంద్యాల విద్య, జూన్ 24, ప్రభాతవార్త:** విద్యాశాఖను రాష్ట్రస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన నూతన విద్యా సంస్కరణలను కిందస్థాయిలో అమలుపరిచేందుకు రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో ఈనెల 28వ తేదిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న అమ్మఒడి కార్యక్రమాన్ని తల్లుల ఖాతాలో నిధులు జమచేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఆరోజున రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులు కొత్త యూనిఫాంలో స్కూల్స్‌కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రతి తల్లికి రూ.13 వేలు సొమ్ము వారి ఖాతాలో జమచేస్తామన్నారు. తల్లులను చైతన్యపరిచి విద్యార్థులను పాఠశాలలకు సక్రమంగా పంపేవిధంగా హెచ్ఎంలు, ఎంఇఓలు, డిప్యూటి డిఇఓలు, డిఇఓలు ఆర్జేడిలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీచేశారు. పాఠశాలలు ప్రారంభమయిన దృష్ట్యా సోమవారం నుంచి రెండు పూటల పాఠశాలలు నిర్వహించాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు దగ్గర టైంటేబుల్ ఉండాలన్నారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం విధులు నిర్వహించాలి. గ్రామంలో తిరిగి విద్యార్థులను పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంటు చేయాలని అయా పాఠశాలల అభివృద్ధి నివేదికలు కరపత్రాల రూపంలో తల్లిదండ్రులకు పంచాలి. తరగతుల వారిగా ఏ రోజు అడ్మిషన్లు ఆరోజు ఉన్నతాధికారులకు చేరవేయాలి. జగనన్న విద్యాకానుక ప్రతి పిల్లవానికి చేయాలి. విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ సోమవారం నుంచి విద్యార్థుల తల్లిదండ్రులకు రోజు కు 50 మంది ప్రకారం జెవికే కిట్లు అందాయా లేదా అనే అంశాలను తల్లిదండ్రులతో చర్చించనున్నారు. విద్యార్థుల నోట్ బుక్కులు, టెస్టు బుక్కులు కరెక్షన్ చేయాలని లేనిపక్షంలో టీచర్లపై చర్యలు తప్పవన్నారు. లెసన్ ప్లాన్‌లు, సిలబస్ అప్‌డేట్‌గా ఉండాలి.
ఫేసియల్ అటెండెన్స్ తప్పనిసరిగా ఉండాలి. బైజ్యూస్ ట్యాబ్‌లు విద్యార్థులు అందరు ఉపయోగించేలా చూడాలి. సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని సమావేశాలు నిర్వహించుకోవాలి. విద్యార్థులకు ఇచ్చే గుడ్డు 45 నుంచి 52 గ్రాములు ఉండాలి. పిల్లల వద్ద ఎటువంటి పైసలు వసూలు చేయరాదు. హెచ్ఎం, ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలి. చదువులో వెనకబడిన 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ఉదయం సాయంత్రం తరగతులు నిర్వహించాలి. 1, 2 తరగతులపై ఎంఇఓలు దృష్టిపెట్టి చదవడం, రాయడం చక్కగా నేర్పించాలి. నిబంధనలు పాటించి హెచ్ఎంలు, ఉపాధ్యాయుల తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి పాఠశాల అభివృద్ధికి కృషిచేయాలని పేర్కొన్నారు.


విద్యాశాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్

# అభయ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక అలంకారాలు

**శ్రీకాళహస్తి, జూన్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు. సుమారు 25వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా. కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావతం కనబడుతుంది. శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 25వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయుటింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. ఈ నేపథ్యంలో తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భక్త జనంతో కిటకిట లాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ లోకేష్‌రెడ్డి , టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



# గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), జూన్ 24 ప్రభాతవార్త** గత కొద్ది రోజులుగా ఆంధ్రా ఒడిశా సరిహద్దు పురుషోత్తపురం సమీపంలో గంజాయి అక్రమ రవాణా పెద్దఎత్తున సాగుతున్న సంగతి తెల్సిందే. గంజాయి అక్రమ రవాణా కేసులో తమిళనాడుకు చెందిన ఆరుగురు వ్యక్తులతో పాటు పురుషోత్తపురంనకు చెందిన ముగ్గురిని పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణ పోలీసులు టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఒడిశా నుంచి తమిళనాడుకు అక్రమంగా తరలిస్తున్న 23 ప్యాకెట్లలో 46 కిలోల గంజాయిని స్వాధీనపర్చుకున్నట్లు చెప్పారు. వీరిలో ఆరుగురు తమిళనాడుకు చెందిన వారు కాగా ముగ్గురు పురుషోత్తపురం గ్రామానికి చెందిన వారు. తమిళనాడుకు చెందిన వారిలో మైనర్ బాలిక కూడా ఉండడంతో జువైనాల్ కోర్టుకు తరలించినట్లు చెప్పారు. తమిళనాడుకు చెందిన తంజావూరు జిల్లా నందకుమార్ పొడుకొట్టై జిల్లాకుచెందిన అరుల్ విన్నరథన్, మాణిక్యం, విశ్వ రూబన్ విశ్వనాథన్, తిరువల్లూరు జిల్లాకు చెందిన అయ్యప్ప మురుగన్, రామన్‌లను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. పురుషోత్తపురంనకుచెందిన బర్రి పాపమ్మ, దంత పూర్ణ, దనపాన మోహనరావులను కూడా అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరిలో దనపాన మోహనరావు రౌడీ షీటర్‌గా, తంజావూరుకు శ్రవణన్, మీనన్‌లు పరారీలో ఉండడంతో వీరిని అరెస్ట్ చేయాల్సి ఉందని అన్నారు.వీరి వద్ద నుంచి గంజాయితో పాటు తొమ్మిది మొబైల్ ఫోన్లు, స్కూటీని సీజ్ చేసినట్లు చెప్పారు. వీరంతా ఒడిశా గజపతి జిల్లా మోహన బ్లాక్, గంజాం జిల్లా దిగపూండి గ్రామాల నుంచి గంజాయిని తీసుకువచ్చి రవాణా చేస్తున్నట్లు చెప్పారు. రెండు రోజుల క్రితం పురుషోత్తపురం వద్ద 113 కిలోల గంజాయి, కిలో నల్లమందు సీజ్‌చేసిన విషయం చెప్పారు. ఈ నేపథ్యంలో పురుషోత్తపురంతో పాటు పర్లాఃమిడి, పాతపట్నం వద్ద నిఘా పెంచుతున్నట్లు చెప్పారు. ఎపిఎస్‌పి ప్లాటూన్ బలగాలను కూడా మోహరించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే గంజాయి, ఇతర మత్తు పదార్థాల విషయమై ప్రజలను చైతన్యం పరిచేందుకు విద్యాసంస్థలు, కళాశాలలు, యూనివర్శిటీల వద్ద కోచింగ్‌లను ఏర్పాటు చేశామని, ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉన్నా గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడిన 14500 నెంబరుకు సంప్రదించాలని కోరారు. ప్రైవేటుబస్సులు,కొరియర్లలో తరలించే అవకాశం ఉన్నందున 66 మందికి నోటీసులు అందజేసినట్లు చెప్పారు. లాడ్జీలకు కూడా నోటీసులిచ్చామని, అపరిచిత వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని చెప్పారు. పాత గంజాయి నేరస్తులు, రౌడీ షీటర్లపై కూడా నిఘా ఉంచుతున్నట్లు చెప్పారు. పదేపదే ఇటువంటి కేసుల్లో పట్టుబడితే పీడీ చట్టం ప్రయోగిస్తామని అవసమైతే జిల్లా బహిష్కరణ చేస్తామని చెప్పారు. ఇప్పటికే గంజాం జిల్లా అధికారులతో జూమ్ సమావేశం ఏర్పాటు చేసి పరస్పర సహకారం తీసుకుంటున్నట్లు చెప్పారు. 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్న 35 సరిహద్దు గ్రామాల్లో సారా రవాణాపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ఎస్ఇబి సహకారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జాగృతి బృందాలు, సచివాలయం మహిళా పోలీసులతో కూడా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. గతంలో నాటుసారా తయారు చేసే 150 గ్రామాలు రెడ్‌జోన్‌లో ఉండేవని, నవోదయం ద్వారా ఆ గ్రామాలన్నీ గ్రీన్‌జోన్‌కి మార్చినట్లు చెప్పారు. దాడుల్లో పాల్గొన్న సిఐ ఆర్.ఈశ్వర్ ప్రసాద్, టౌన్ ఎస్సై గోవిందరావులను, ఇతర పోలీస్ సిబ్బందిని అభినందించారు. సమావేశంలో కాశీబుగ్గ డిఎస్పీ నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



# తిరుమలలో కాల్వలోకి దూసుకెళ్లిన కారు

## - తమిళనాడు భక్తులకు గాయాలు

**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** పెరుమాళ్ దర్శనం కోసం తిరుమలకు వచ్చిన తమిళనాడు తిరువళంగాడ్‌కు చెందినకుటుంబం దర్శనానంతరం శనివారం సాయంత్రం తిరుపతికి దిగు తుండగా మొదటిఘాట్‌లో చివరిమలుపు వద్ద అదుపుతప్పి రోడ్డుపక్కన కాల్వలోకి ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో కారునడుపుతున్న వ్యక్తికి కుడిచేతికి బలమైన గాయాలయ్యాయి. కారులో ఉన్న కుటుంబసభ్యులు భయపడిపోయారు. దిగే సమయంలో మలుపువద్ద కారును అదుపుచేయలేక పక్కనేఉన్న కొండగోడను ఢీకొని కాల్వలోకి ఒరిగిపోయింది. ఎడమవైపు దూసుకెళ్ళివున్నా పెద్దప్రమాదం జరిగి లోయలోకి దూసుకెళ్ళేది. సమాచారం అందుకున్న విజిలెన్స్ అధికారులు అక్కడకు చేరుకుని కారును తొలగించారు. గత వెరుసగా వాహనాలు మళ్ళీ మొదటిఘాట్‌లో ప్రమాదాలకు గురవుతున్నాయి.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
'e' Procurement Tender Notice No. 18/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC, Dt:22.06.2023
Tender Notice No: 18/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC, Dt:22.06.2023
**Number of Works - 10, Value of works Rs. 1145.68Lakhs**
**Tender Opening Dt. 23.06.2023, Closing Date 10.07.2023**
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-VIII Cell No. 9912349454.
**Note:** For any other details required in respect of above Tender Notice, Please Contact E.E-VIII:@ www.apeprocurement.gov.in website.

# ఖరీఫ్‌పై రుతుపవనాల ప్రభావం!

నైరుతి రుతుపవనాలు ఆగమనం అనేది వ్యవసాయంపై ఆధారపడి జీవనోపాధి పొందే లక్షలాది మంది ప్రజలు ఎంతో ఎదురుచూసిన సంఘటన. తెలుగు రాష్ట్రాలతో పాటు, భారతదేశ వ్యవసాయంలో కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాకుండా ప్రపంచ జనాభాలో ఐదవ వంతుమంది జీవనోపాధిని ప్రభావితంచేస్తాయి. రుతుపవనాల కాలం సాధారణంగా జూన్‌నుండి సెప్టెంబరు నెల వరకూ కొనసాగుతుంది. ఇది భారత దేశ వ్యావసాయ రంగానికి కీలకమైంది. ఎందుకంటే ఇది దేశంలోని వార్షిక వర్షపాతంలో 70శాతం కంటేఎక్కువ. గత కొన్నేళ్లలో ఎన్నడూ లేనంతగా నైరుతి రుతుపవనాల రాకలో తీవ్ర జాప్యం జరిగింది. దీంతో ఆలస్యంగాప్రవేశించిన నైరుతి రుతుపవనాల ప్రభావం ప్రస్తుత ఖరీఫ్ సాగుపైఎంతవరకూ ఉంటుందనేది పెద్దప్రశ్నార్థకమవుతోంది. గత నాలుగేళ్లుగా మేచివరి, జూన్ మొదటి వారంలో రుతుపనాలు ప్రవేశించి వరుణుడు పలకరించడం తెలిసిందే. అయితే ఈ ఏడాదినైరుతి రుతుపవనాలుజూన్ ఆఖరువారంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రవేశించాయి. రుతుపవనాలు సకాలంలో రాకపోవడంతో వర్షాలుపడక వ్యవసాయంపై ప్రభావం పడుతోంది. ఈనేపథ్యంలో ఖరీఫ్‌సాగు లక్ష్యంపై నీలినీడలుకమ్ముకునే అవకాశాలపై రైతాంగంలోఆందోళనవ్యక్తమవుతోంది. ప్రస్తుత సీజనకు సంబంధించి ఈనెల2, 3 తేదీల్లో కేరళను తాకాల్సిన నైరుతి రుతుపవనాలు 8వతేదీకి ప్రవేశించాయి. తర్వాత క్రమంగా తమిళనాడుతోపాటు, కర్నాటక, ఆంధ్రరాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు విస్తరించాయి. ఈ నెల 15వ తేదీ నాటికి తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉందని తదుపరిదేశంలోని వివిధరాష్ట్రాలకు విస్తరిస్తాయని తొలుతఅంచనా వేశారు. కానీ బిపోర్ జాయ్ తుపాను ప్రభావంతో రుతుపవనాల కదలిక మందకొడిగా ఉందని, తెలంగాణలోకి రావడానికి మరోవారం పడుతుందని లెక్కకట్టారు. కాని మూడవవారంలో వేగంపుంజుకుని తెలంగాణలోకి ప్రవేశించాయి. ఇవి రాష్ట్రమంతటా వ్యాపించేందుకు మరికొద్ది రోజులు పడుతుంది.

**చేదులూరి వీర వెంకట రఘుబాబు**

నైరుతి రుతుపవనాలు సకాలంలో రాకపోవడంతో వానలు పడక వ్యవసాయంపై ప్రభావం పడుతోంది. రుతుపవనాల ప్రారంభం ఆలస్యం కావడం, వేడి ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి, ఆహార భద్రతకు ముప్పువాటిల్లే పరిస్థితి ఎదురుకానుంది. దేశంలో దాదాపు సగ భాగం 60 శాతం లేదా అంతకంటే ఎక్కువ వర్షపాతం లోటును ఎదుర్కొంటుండగా, మరోపక్క పశ్చిమ, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని రాష్ట్రాలు మాత్రం వరదల్లో ఉన్నాయి. వార్షిక నైరుతి రుతుపవనాలు జూన్ నుండి సెప్టెంబరు వరకూ కొనసాగుతాయి. ఈ ఏడాది రుతుపవనాల రాక జూన్ 1 నుండి 22వ తేదీ వరకూ ఆలస్యం అయింది. ఇది 50 ఏళ్ల సగటుతో పోలిస్తే దేశ వ్యాప్తంగా 31 శాతం లోటును నమోదు చేసింది. రుతుపవనాల జాప్యం ఫలితంగా తక్కువ సాగు, దిగుబడి తగ్గి సాధారణం కంటే తక్కువ వ్యవసాయ ఉత్పత్తికి దారి తీస్తుంది. సాధారణంగా రుతుపవనాలు కేరళతో మొదలై జూలై 15వ తేదీనాటికి దేశం అంతటా పూర్తిగా విస్తరిస్తాయి. రుతుపవనాల రాకను పరిశీలిస్తే 2014, 2016, 2019 సంవత్సరాల్లో వారంనుండి పది రోజుల ఆలస్యంగా వచ్చాయి. చివరిసారిగా 2019లో లేటుగా ప్రవేశించినా, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో వేగంగా పది రోజుల్లోనే దేశంలోని మెజారిటీ రాష్ట్రాలకు విస్తరించాయి. కానీ ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ఇది గత పదేళ్లతో పోల్చితే ఏకంగా మూడు వారాల పాటు ఆలస్యం కావడం గమనార్హం. దేశంలో దీర్ఘకాల సగటు కంటే 58 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. అయినా ఈ సంవత్సరం రుతుపవనాలు సాధారణంగా ఉండవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీర్ఘకాల సగటులో 96 శాతం వర్షాలు కురిసే అవకాశం ఉంది. రుతుపవనాల జాప్యం కారణంగా జూన్ నెలలో దేశ వ్యాప్తంగా ఖరీఫ్ పంటల సాగు 30 నుండి 35 శాతం తగ్గింది. ఇందువల్ల దిగుబడి, నాణ్యతపై ప్రభావం పడనుంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఈ జూన్ నెలలో ఖరీప్ పంటల మొత్తం విస్తీర్ణంలో 25 శాతానికి పైగా తగ్గుదల నమోదైంది. జూన్ 9వ తేదీ నాటికి దేశ వ్యాప్తంగా 1,95,00,000 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఖరీఫ్ సాగైంది. ముఖ్యంగా తూర్పు, మధ్య, ఉత్తర భారత దేశంలో నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా రావడం అనేక పంటల విత్తనాల వేయడాన్ని ప్రభావితం చేసింది. ప్రధానంగా వరి, గోధుమలు, పత్తి, చెరకు, సోయాబీన్స్, వేరుశెనగ వంటి నూనెగింజలు, పప్పుధాన్యాలు, ముతక తృణ ధాన్యాల సాగు తగ్గే ప్రమాదం ఏర్పడింది. రుతుపవనాల రాకలో జాప్యం వల్ల తెలంగాణతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో



ఖరీఫ్ పంట సాగుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రుతపవనాల ప్రభావం ఖరీఫ్ సాగుపై పెద్దగా చూపలేదు. ఇదే సమయానికి గత ఏడాది ఏమేరకు సాగైందో ఇప్పుడు కూడా అదేవిధంగా ఖరీఫ్ పంటలు సాగు జరిగింది. సాధారణంగా ఏటా జూన్ రెండో వారంలో తొలకరి వర్షాలు మొదలవుతాయి. అప్పటికే పొలాలను దుక్కి దున్ని సిద్ధం చేసిన రైతులు మెట్టభూముల్లో అపరాలు, చిరుధాన్యాలు, నూనె గింజలు, కూరగాయల పంటలను వేస్తుంటారు. కానీ జూన్ నాల్గవవారం వరకూ వర్షాలు లేకపోవడంతో ఖరీఫ్ సాగు తీవ్ర జాప్యం అవుతుంది. తెలంగాణలో గత ఏడాది 22వ తేదీ నాటికి 9.16 శాతం మేర వానాకాలం (ఖరీఫ్) సాగైంది. వివిధ పంటలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 11,30,115 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ఇందులో వరి, మొక్కజొన్న, జొన్న, కంది, పెసర తదితరఆహారధాన్యాలు 88,238ఎకరాల్లో వేశారు. ప్రధాన పత్తి పంట అయితే 8,82,594 ఎకరాల్లో వేశారు. అంతకు ముందు ఏడాది అంటే 2021 వానాకాలంలో జూన్ 22వ తేదీ నాటికి 18,88,499 ఎకరాల్లో వివిధ పంటలు సాగ య్యాయి. ఆ ఏడాది 2,59,782 ఎకరాల్లో ఆహారధాన్యాలు, 14,81,533 ఎకరాల్లో పత్తి సాగైంది. కానీ ప్రస్తుత వానాకాలం సీజనులో రుతుపవనాల రాక జాప్యం కారణంగా వర్షాలు లేకపోవడంతో అన్ని పంటలూ కలిపి ఇంత వరకూ 5వేల ఎకరాలు కూడా సాగుకాలేదు. తెలంగాణలో ఈసీజనులో 1.54 కోట్ల ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలను సాగుచేస్తారని అంచనా. ఇందులో 1.40 కోట్ల ఎకరాల్లో వరి, పత్తి తదితర పంటలు, మరో 14లక్షలఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవనున్నాయి. ఇందుకు అను గుణంగా 18లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం అయితే ఒక నెల ముందుకు వానాకాలం, యాసంగి (రబీ)పంటలను వేసేలా రైతుల్లో అవగాహన కల్పించే ప్రయత్నం చేసింది. అయితే రుతుపవనాల రాక జాప్యం వల్ల నెల రోజులు ముందు సాగుచేయాలని ప్రతిపాదించినా, అందుకు అనుకూలం కాగపోగా, మరో నెల రోజులు లేటుఅయింది. జూన్ మొదటి వారంలోనే తొలకరి వర్షాలు ప్రారంభమై ఈసమయానికి రైతులు పంటలు వేసే పనుల్లో నిమగ్నమై ఉంటారు. కానీ ఈఏడాది వాతావరణం పూర్తి భిన్నంగాఉంది. వర్షాకాలంలో కూడా రుతుపవనాలు రాక వేసవితీవ్రత అధికంగా ఉండడం, రికార్టు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదుకావడం, వర్షాల జాడ లేకపోవడంతో వానాకాలం సాగుకు అనుకూల వాతావరణం ఏర్పడలేదు. దీంతో సాధారణ సమయంతో పోలిస్తే మెట్ట పంటల సాగు దాదాపు నెల రోజులు ఆలస్యం అవుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ వానాకాలంలో దీర్ఘకాలిక రకాలసాగు శ్రేయస్కరం కాదని, మధ్య, స్వల్పకాలిక వరి వంగడాలు మాత్రమే సాగు చేయాలనేది వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీర్ఘకాలిక రకాలసాగుకు కటాఫ్‌తేదీజూన్15 కాగా మధ్యకాలికరకాల సాగుకు జూన్ 3,4 వ వారం వరకూఅవకాశం ఉంటుంది. జూలై 1వరకూ అయితే స్వల్పకాలిక రకాలు సాగు చేయాల్సిఉంది. వీటిని సాగుచేస్తే 115 రోజుల నుండి 125రోజుల్లో పంట చేతికి వస్తుంది. ఇందులో తెలంగాణ సోనా, జగిత్యాల రైస్, కూనారం సన్నాలు, ఎంటీయూ-1001 రకాలను సాగు చేస్తే మంచిదని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. దీర్ఘకాలిక వంగడాల పంట కాలపరిమితి కనీసం 150 నుండి 165 రోజులు ఉంటుంది. విత్తనాలు చల్లి, నారు చేతికి రావాలంటే నెల పడుతుంది. ఈ క్రమంలో దీర్ఘకాలిక రకాల జోలికిపోవద్దని, ఒకవేళ ప్రతికూల పరిస్థితుల్లో సాగుచేస్తే దిగుబడితగ్గనుంది. కాగాఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాల రాక జాప్యంవల్ల ఖరీఫ్‌సాగుపై ఎటువంటి ప్రభావం చూపలేదు. రాష్ట్రంలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 92లక్షల ఎకరాలు కాగా, ఈ సీజనులో దాదాపు 20 లక్షల టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అంచనా. ఇందులో ఈ నెల 21వ తేదీ నాటికి 3 శాతం చొప్పున 2,50,000 ఎకరాల్లో వివిధ పంటల సాగు జరిగింది. గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఇదే సమయానికి 2,80.000 ఎకరాల్లో పంటలు సాగుచేశారు. ఒక్క వరినాట్లు 88వేలఎకరాల్లో వేశారు. గతఏడాది అయితే ఇదే సమయానికి 68వేల ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. ఈ లెక్కన రుతు పవనాలు జాప్యం అయినా గత ఏడాది ఖరీఫ్ సీజను కంటే ఈ సీజనులో ఎక్కువ విస్తీర్ణంలో సాగు కావడం విశేషం. ●

# జితుడా? అజితుడా!

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

అదిచేస్తా.. ఇది చేస్తానని ప్రగల్భాలు పలికి, చివరికి ఏమీ చేయకుండా నిరుత్తరుడైనవాడు రాజకీయంగా ముందుకు వెళ్లడం కష్టమే. మహారాష్ట్రలో అజిత్ పవార్‌ను చూస్తే అదే అభిప్రాయం కలుగుతుంది. పార్టీలో చీలికతెచ్చేంత పని చేయడంతో ఎన్సీపి అధ్యక్ష పదవి నుంచి తప్పుకొంటున్నట్లుగా శరద్‌పవార్ ఆ మధ్య చేసిన ఒక ప్రకటన చాలా సంచలనంకలిగించింది. పార్టీపగ్గాలు తనకు అందించనట్లయితే తన అనుచరులతో కలిసి కొత్త పార్టీ పెట్టడమో, బిజెపిలోకిజంప్ చేయడమో తప్పదంటూ అజిత్‌పవార్ ఒక 'హెచ్చరిక' చేయడంతో పవర్ అంతటి రాజకీయ యోధుడుకూడా అందుకు తలఒగ్గి రాజీనామా ప్రకటన చేయవలసి వచ్చింది. అయితే వెంటనే ఆయన ముఖ్య అనుచరులు గట్టిగా ఒత్తిడి తేవడంతో రాజీనామా నిర్ణయాన్ని శరద్‌పవార్ వెనక్కితీసుకున్నారు. కానీ అజిత్‌హెచ్చరిక ప్రభావం బాగానే కనిపించింది. ఆయన ఏ ఉద్దేశంతో ఆ హెచ్చరిక చేశాడో కానీ, చాలా మంది ఎమ్మెల్యేలు ఆయన వెంట నడవడానికి కూడా ముందుకువచ్చారు. నిజంగానే పార్టీలోచీలిక వస్తుందేమోనని చాలా మంది ఆందోళన వ్యక్తం చేశారుకూడా. ఎన్సీపిలో కీలకస్థానంలో ఉన్న అజిత్‌ను బయటకు లాగితే, మరి కొందరు ఎమ్మెల్యేలు కూడా వస్తారు గనుక తమకు లాభం చేకూరవచ్చని బిజెపికూడా భావించింది. సిఎం ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలోని శివసేన గ్రూపుమద్దతు లేకపోతే, మరో గ్రూపుమద్దతు అవసరం గనుక అజిత్ గ్రూపును ఆకర్షించడానికి బిజెపి ప్రయత్నించడంలో ఆశ్చర్యమేమీ లేదు. నెలన్నర క్రితం ఎన్సీపిలో సంభవించినసంక్షోభం ఎటుదారితీస్తుందోనని కూడా అంతా భావించారు. అన్న కొడుకు కావడంతో అజిత్‌కు శరద్ పవార్ కీలకస్థానమే ఇచ్చి, పార్టీలో నంబర్-2 అనుకున్నట్లు చేశారు. అయితే పవార్‌కుమార్తె సుప్రియా సూలె రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండడంతో ఆమెకూడా పార్టీ నాయకత్వం కోసం పోటీపడవచ్చని అనుకున్నారు. పవార్ నిజంగా అధ్యక్షస్థానం వదులుకుంటే, సుప్రియ, అజిత్‌లో ఎవరు నాయకత్వం స్వీకరిస్తారనే అంశంపై భారీ చర్చకూడా మొదల యింది. అజిత్, సుప్రియలతోపాటు పార్టీరాష్ట్రశాఖకు అధ్యక్షుడుగాఉన్న జయంత్‌పాటిల్ పేరుకూడా అప్పట్లో ప్రముఖంగానే వినిపించింది. మహారాష్ట్రలో అధికారాన్ని కొనసాగించుకొనడానికి అవసరమైతే ఎన్సీపిని చీల్చడం, ముఖ్యమంత్రి పదవి అప్పగించే దుకు కూడా బిజెపి సిద్ధం కావడం రాజకీయ వాతావరణాన్ని బాగా వేడెక్కించాయి. ఏ జరుగుతుందో అనే ఉత్కంఠ కూడా బాగా పెరిగిపోయింది. ఈ దశలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనే కొత్త పదవిని సృష్టించి సుప్రియకు, మరో ముఖ్య నేత ప్రఫుల్ పటేల్‌కు పవార్ ఆ పదవిని కట్టబెట్టడంతో ఎన్సీపిలో రాజకీయం మరో కొత్త మలుపు తిరిగింది. అజిత్ సమక్షంలోనే శరద్‌పవార్ ఆ ప్రకటనచేశారు. అజిత్‌ను సంప్రదించి, ఆయన అంగీకారంతోనే వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి సుప్రియకు ఇచ్చానంటూ పవార్‌చెప్పడంతో అజిత్ కూడాఏమీ మాట్లాడకలేక పోయారు. పార్టీ అధ్యక్షుడు తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్ నంబర్-2అవుతారు గనుకపవార్ తర్వాత ఇక కీలక స్థానం సుప్రియదే అవుతుంది. ప్రఫుల్ పటేల్ నామమాత్రమే. అంటే పవార్ తర్వాత పార్టీలో చక్రంతిప్పేది సుప్రియ ఒక్కరే అవుతారు. అజిత్ నమ్మెదిగా పక్కకువెళ్లినట్లే. ఆయన ప్రతిపక్షనేత హోదాలోమాత్రమే ఇక కొనసాగుతారన్న మాట. దాని వల్ల రాజకీయంగా తనకు ఒరిగేదేమీలేదని భావించిన అజిత్ తనను ఆ బాధ్యతనుంచి కూడా తప్పించాలంటూ పవార్‌కు విన్నవించారు. దానితో మూడు రోజుల క్రితం అజిత్ చేసిన తాజాప్రకటన మరోసారి పార్టీలో సంచలనం కలిగించింది. పార్టీ రాష్ట్రఅధ్యక్ష బాధ్యతలు తనకు అప్పగించాలని ఆయన మనసులో భావించి ఉండవచ్చు. 'పార్టీ పదవి ఏదైనా ఇస్తే సంతోషమే' అని ఆయన ప్రకటించడంలో ఆంతర్యం అదే కావొచ్చు. కానీ జయంత్ పాటిల్ ఆ సీట్లో ఇప్పటికే ఉన్నారు. ఆయనతో అజిత్‌కు పొసగడం లేదు. వారిద్దరు మాట్లాడుకుని కూడా చాలా కాలమైందని పార్టీలో అనుకుంటున్నారు. అజిత్‌కోసం జయంత్‌ను తొలగిస్తే అదికూడా కొత్త సమస్యలకు దారితీస్తుంది. సుప్రియను తిరుగులేని నేతగా తీర్చిదిద్దాలనే శరద్‌పవార్ సంకల్పానికి అజిత్ వల్ల ఇబ్బందిరాకుండా ఉండాలంటే ఆయనకు పార్టీపదవులేవీ ఇవ్వకూడదనే అభిప్రాయంకూడా ఉంది. అందుకే ఇప్పుడు అజిత్ ఎటునడుస్తారనే అంశాన్ని అందరు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. పాతిక సంవత్సరాల క్రితం ఎన్సీపి ఆవిర్భవించడంతో, కొత్త తరం కూడా పార్టీలో మొదలయింది. ఆ తరానికి ఇప్పుడు అజిత్ ప్రతినిధిగా ఉన్నారు. సుప్రియ కూడా యువతరానికే ప్రతినిధి కావడంవల్ల ఇద్దరి మధ్యపోటీ ఎక్కువయింది. బెంగాల్‌లో మమత, ఢిల్లీలో కేజ్రివాల్ ప్రభుత్వాలను ఏర్పాటు చేసినప్పుడు మనమెందుకు చేయలేకపోతున్నాం? అనికూడా అజిత్ ప్రశ్నించడం పార్టీ వర్గాలలో కలకలం రేపుతోంది. శరద్‌పవార్ వార్ధక్యంలో ఉన్నా ఇంకా ఆయనే అధ్యక్షుడేమిటని కూడా ఒకసారి పరోక్షంగా అజిత్ ప్రశ్నించారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే ఎన్సీపిలో త్వరలోనే మరో 'భూకంపం' రావొచ్చనే అనిపిస్తుంది. అధికార హోదా కోసం అర్రులు చాస్తున్న అజిత్ తన పార్టీలో అది దక్కదనుకొంటే పార్టీ మారడానికైనా వెనుకాడబోరని గతంలో ఒకసారి రుజువైంది గనుక ఆయన తాజా వ్యూహమెలా ఉంటుందనే అంశంపై సస్పెన్స్ కొనసా గుతోంది. ప్రస్తుతం ఆయన దృష్టి పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవిపైనే ఉంది. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లభించలేదు గనుక, ఇదైనా తనకు ఇవ్వాలనే ఒత్తిడి ఆయనగట్టిగానే చేస్తున్నట్లు కనబడుతోంది. రానున్న రోజుల్లో ఎన్సీపిలో ఇంకా ఎన్ని పరిణామాలు సంభవిస్తాయోమరి! పార్టీలో చీలిక రాకుండా చేయడానికి సుప్రియ అను సరించే వ్యూహం ఎలా ఉంటుందో చూడాలి. అజిత్ జితుడో, కాదో తేలవలసి ఉంది. ●



అజిత్‌పవార్

# పుతిన్‌కు 'వాగ్నార్' తలనొప్పి!

రష్యా

**గన్ని మోహన్**

ఏడాదిన్నరకాలానికిపైగా ఉక్రెయిన్‌పై నలువైపుల నుంచి దండయాత్ర కొనసాగిస్తున్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఇపుడు తాను నియమించిన తిరుగుబాటుదారులనుంచే ముప్పు ఏర్పడింది. ఉక్రెయిన్‌లోని బఖుమత్‌నగరం రష్యా సేనల పరం అయ్యేందుకు కీలకంగా పనిచేసిన వాగ్నార్ ప్రైవేట్ ఆర్మీ ఇపుడు నేరుగా సోవియట్ నగరాలపైనే విరుచుకుపడుతోంది. సుమారు 50వేల మందికిపైగా రష్యా సైనిక మాజీలు ఉన్న ఈదళం అత్యంత పటిష్టంగా మారింది. కేవలం ఐదువేలమంది తో ప్రారంభమైన ఈ వాగ్నార్ ఆర్మీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అత్యంత విధేయంగా పనిచేసింది. ఉక్రెయిన్ యుద్ధంలో కూడా పాలుపంచుకుంది. కీలకనగరాలను స్వాధీనం చేసుకోవడంలో ప్రముఖ పాత్రపోషించింది. క్రిమియాలోని రష్యా అనుకూల వేర్పాటువాదులకు అండగా పనిచేసింది. అలాంటి గ్రూప్ ఇపుడు రష్యాపైనే యుద్ధం ప్రకటించింది. పుతిన్‌కు చీఫ్‌గా పిలిచే 61 యేళ్ల యెవెగ్ని ప్రిగోజిన్ ఈ వాగ్నార్‌కు సారథిగా ఉన్నాడు. 2014లో ఈ వాగ్నార్‌సైన్యాన్ని గుర్తించారు. రష్యాకు చెందిన కీలక సైనిక విభాగాల్లో ఉన్నతస్థాయిలో పనిచేసిన మాజీలు కూడా ఈ వాగ్నార్‌లో ఇపుడు భాగస్వాములుగా ఉన్నారు. 2022లోనే భారీ సంఖ్యలో నియామకాలు చేపట్టింది. రానురాను రష్యా ఆర్మీనుంచి సమస్యలు ఎప్పటికైనా ఎదురుకావచ్చని భావించిన పుతిన్ వాగ్నార్‌ను ప్రోత్సహించాడు. 80శాతం వాగ్నార్ సభ్యులంతా కూడా జైళ్లనుంచి వచ్చినవారే. తిరుగుబాటుదళాలు రష్యాను అక్రమం అని చట్టాలున్నా వాగ్నార్‌గ్రూపు 2022లో రిజిస్టరు అయింది. సెయింట్ పీటర్స్‌బర్గ్ కార్యాలయంగా పనిచేస్తూ ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాదళాలకు యుద్ధతంత్రం నేర్పిందనే చెప్పాలి. మొట్టమొదటి కమాండర్‌గా డిమిత్రీ ఉట్కిన్ నియమితుడయ్యాడు. ఇపుడు ప్రిగోజిన్ సారథిగా ఉన్న ఈదళానికి అత్యంత క్రూరత్వం ఉన్న దళంగా పేరుంది. ఆఫ్రికా, మధ్య ఆఫ్రికా రిపబ్లిక్, లిబియా, మాలీ దేశాల్లో అత్యంత క్రూరంగా హింసించి అణిచివేత చర్యల్లో పాల్గొన్నట్లు చరిత్ర ఉంది. అటువంటిది ఇపుడు రష్యా నగరాల్లోకి ప్రవేశించి ఒక్కసారిగా ఆక్రమించుకుంటున్నట్లు ప్రకటించిందంటే పుతిన్‌కు ఇపుడు సొంతదేశంలో తలనొప్పి పెరిగిందనే తెలుస్తోంది. వాగ్నార్ చీఫ్‌పై ఎఫ్ఎస్‌బి కేసు నమోదుచేసింది. రష్యాలోని రోస్తోవ్‌ను స్వాధీనం చేసుకుంది. ఇపుడు మాస్కోవైపునకు వస్తామని అవసరమైతే మాస్కోను స్వాధీనం చేసుకుంటామని మరీ ప్రకటించిన వాగ్నార్‌ను దారికి తెచ్చుకునేందుకు ఇపుడు రష్యాసేనలు సొంతదేశంలోనే కట్టడి వ్యూహం అనుసరించాల్సి వస్తోంది. సోస్తోవ్ ఆన్‌డాన్ నగరం మిలిటరీ కేంద్ర స్థావరాలున్న నగరం స్వాధీనంలోకి వచ్చిందని ప్రకటించగానే పుతిన్ ఉలిక్కిపడ్డారు. అంత ఘోర రాజద్రోహంగా పరిగణిస్తున్నట్లు పుతిన్ ప్రకటించి కఠినాతికఠినమైన శిక్ష ఉంటుందని హెచ్చరించారు. రష్యాకు ఇదొక విషమ పరిస్థితి అని మాతృభూమిని పరిరక్షించుకునేందుకు ఎలాంటి ద్రోహులనైనా ఉపేక్షించబోమని పుతిన్ చెప్పారు. వాస్తవానికి గడచిన కొంత కాలంగా వాగ్నార్ చీఫ్ రష్యా రక్షణ మంత్రిత్వశాఖతో విభేదిస్తున్నారు. మాస్కోదళాలు తమ దళాలపై ప్రమాదకర క్షిపణులతో దాడిచేయడం కుట్రపూరితమేనని చెపుతూ ఇందుకుప్రతీకారం ఉంటుందని హెచ్చరిస్తూ వచ్చారు. 25వేలమంది తిరుగుబాటుదారులతో ఇపుడు వాగ్నార్‌గ్రూప్ రోస్తోవ్ హెడ్‌క్వార్టర్స్‌ను స్వాధీనం చేసుకుని మాస్కోవైపునకు దూసుకువస్తోంది. అంతటితో ఆగకుండా రష్యా సైనికులు, పౌరులు తమదళంలో చేరాలని, మాస్కో మిలిటరీ నాయకత్వాన్ని శిక్షించేందుకు ఇదే మంచి తరుణమని రెచ్చగొడుతోంది. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించిన తర్వాత వాగ్నార్ తిరుగుబాటుతో ఇపుడు పుతిన్‌కు ఊపిరాడని ముప్పు నెలకొంది. రష్యాకు దక్షిణం వైపున ఉన్న ఉక్రెయిన్ సరిహద్దు మీదుగా మాస్కోలోకి ప్రవేశిస్తున్నట్లు వాగ్నార్ చీఫ్ ప్రకటించాడు. అంతే కాకుండా తానిప్పుడు రోస్తోవ్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ లోనే ఉన్నానని ప్రకటించి పుతిన్‌కు చెమటలు పట్టించాడు. లొంగుబాటు ప్రశ్నేలేదని రష్యా అధ్యక్షుడు తనపట్ల తప్పు చేసారని వాగ్నార్ యోధులను ద్రోహులుగా చూపిస్తున్నారని ఆరోపించారు. మా మాతృభూమికి మేం దేశభక్తులమని ఎఫ్ఎస్‌బి, లేదా మరెవ్వరు హెచ్చరించినా లొంగేదిలేదన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు రష్యాలో జరుగుతున్న తిరుగుబాటుపై స్పందించారు. వాగ్నార్ తిరుగుబాటు ఇపుడు రష్యాలో కౌంటర్ టెర్రిస్టు ఆపరేషన్‌గా వర్ణిస్తూ ఇపుడు కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులో పుతిన్‌కు మరింత ముప్పు తప్పదని అంచనా వేసారు. మొత్తంగా చూస్తే ఉక్రెయిన్‌ను స్వాధీనం చేసుకునేందుకు నిరంతర పోరాటంతో ఏడాదిన్నర కాలంలో ఆ చిన్న దేశాన్ని స్మశానంగా మారుస్తున్న పుతిన్‌కు ఇపుడు సొంత దేశంలో, తాను ప్రోత్సహించిన ప్రైవేటు సైన్యమే తిరుగుబాటు చేస్తోందంటే పుతిన్‌కు ఇక కష్టకాలం తప్పదని తెలుస్తోంది. ఉక్రెయిన్‌లోని కీలకనగరాలను స్వాధీనం చేసుకోవడంలో రష్యాకు అండదండలందించిన ఈ వాగ్నార్ చీఫ్ ఒకదశలో తమకు ఆయుధాలు సరఫరా చేయడం లేదని, ఆయుధసామగ్రి, నిధులు కూడా సక్రమంగా అందించడంలేదని రష్యా మిలిటరీ చీఫ్, రక్షణమంత్రిపైనా ఆరోపణలు చేసారు. ఇలాగే కొనసాగితే తాము ఉక్రెయిన్ నుంచి దళాలను ఉపసంహరించుకుంటామని కూడా హెచ్చరించారు. ఇపుడు ఏకంగా తమపైనే క్షిపణి దాడులకు పూనుకున్న రష్యాకు గుణపాఠం తప్పదని చెపుతూ ఏకంగా రష్యా కేంద్ర మిలిటరీ స్థావరంపైనే దాడి చేసి స్వాధీనం చేసుకుని అక్కడే మకాం వేసిన వాగ్నార్ చీఫ్‌తో రష్యా అధ్యక్షుడికి ఎప్పటికైనా తలనొప్పి తప్పదని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●



ప్రిగోజిన్

# ప్లాస్టిక్ వ్యర్థాలతో ఎన్నో అనర్థాలు



కె. యాదగిరిరెడ్డి

ప్లాస్టిక్ వ్యర్థాలుచాలా సంవత్సరాలుగా వెంటాడుతున్నాయి. నీటికి, గాలికి అవి చెదిరిపోయినా, సముద్రంలో చేరి కొన్ని దశాబ్దాల పాటు పేరుకుపోతుంటాయి. అక్కడ క్రమంగా మెల్లగా మైక్రోప్లాస్టిక్స్‌గా తునాతునకలవుతాయి. ఈ సూక్ష్మ ప్లాస్టిక్ తునకలు సముద్ర ప్రాణుల పాలిట ప్రాణాంతకమవుతున్నాయి. వీటిని అవి ఆరగించి ఆకలి క్షీణించి, చివరికి అనారోగ్యంతో అంతరించిపోతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి దక్షిణాఫ్రికా తీరంలో అనేక మంది పరిశోధనలు నిర్వహించారు. అనేక సంస్థలు నడుంకట్టుకుని సముద్రం నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుచేసే భారీ కార్యక్రమాలను చేపట్టారు. ఇది ఒక రోజుతో పూర్తయ్యే పనికాదు. కాబట్టి నిరంతరం కొన్ని సంస్థలు ఈ పనిలో నిమగ్నమవుతున్నాయి. ఈ ప్లాస్టిక్ వ్యర్థాల బెడద దక్షిణాఫ్రికా రాజధాని కేప్‌టౌన్ నగరాన్ని స్వచ్ఛమైన నీరు లేని కరవు ప్రాంతంగా మార్చుతోంది. మిగతా ప్రపంచానికి ప్రమాద సంకేతాలు పంపుతోంది. నాలుగు మిలియన్ ప్రజలతో కోస్తా స్వర్గంగా పేరొందిన ఈ అత్యంత ఆధునిక ప్రధాన నగరం నీటి వనరులుకరవై అల్లాడుతుండడం ప్రపంచంలోనే అరుదైన సంఘటన. గత కొన్నేళ్లుగా సముద్రాలు మానవ ప్రమేయ కాలుష్యంతో సమతమవుతున్నాయి. జలచర జీవ ప్రాణుల వినాశనం, విపరీతంగా చేపలను వేటాడడం, సముద్ర ఆమ్లీకరణ, తదితర కారణాలు సముద్ర వాతావరణ పర్యావరణ వ్యవస్థలను నాశనం చేస్తున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో కలిసి అనర్థాలను తెస్తున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యానికి, వాతావరణ మార్పులకు సంబంధం వల్ల కర్బన ఉద్గారాలు విపరీతంగా వెలువడుతున్నాయి. ప్లాస్టిక్‌వ్యర్థాలు నేరుగా సముద్రంలోకి కలియడంతో సముద్ర పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటోంది. సున్నితమైన జీవుల నివాసాలకుముప్పు తెస్తున్నాయి. జంతువులు ప్లాస్టిక్ వ్యర్థాలను తీసుకొని జీర్ణించుకోలేక అనారోగ్యం పాలవుతున్నాయి. ఫలితంగా వాటి మనుగడ దెబ్బతింటోంది. ఎండకు, సముద్రజలాలకు ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రభావితమై ఫోటో డిగ్రేడేషన్ ప్రక్రియకు గురవుతున్నాయి. ఫలితంగా హానికరమైన రసాయనాలు వెలువడుతున్నాయి. దానివల్ల సముద్ర జలాలు ఆమ్లీకరణమవుతున్నాయి. సముద్ర పర్యావరణ వ్యవస్థలోని ఆమ్ల, క్షార సమతుల్యత తారుమారవుతోంది. దీనివల్ల పగడాల రెమ్మల మనుగడకు ముప్పు వాటిల్లుతోంది. నత్తగుల్లలకు, ఇతరసముద్ర ప్రాణులకు ప్రమాదం కలుగుతోంది. ప్లాస్టిక్ ఉత్పత్తి, వినియోగం, వ్యర్థాల పారవేత, గ్రీన్ హౌస్ వాయువులు వెలువడడానికి దారి తీస్తున్నాయి. వాతావరణ మార్పులకు దోహదపడుతున్నాయి. ప్లాస్టిక్ వస్తువులు సాధారణంగా శిలాజ ఇంధనాల నుంచితయారవుతుంటాయి. ప్రధానంగా పెట్రోలియం ఉత్పత్తుల నుంచి వీటిని తయారు చేస్తుంటారు. ఈ సందర్భంగా తయారీ ప్రక్రియ నుంచి విప రీతంగా కార్బన్ డై యాక్సైడ్, మేథేన్ వెలువడి, వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు ఒకంతట విచ్ఛిన్నం కావు. పర్యావరణంలో వందల ఏళ్లు ఉంటాయి. వాతావరణ సమస్యలను సమర్థంగా పరిష్కరించాలంటే శాస్త్రవేత్తలు, ప్రభుత్వాలు, సమాజాలు వ్యక్తుల మధ్య సమన్వయం, శాస్త్రసమాచార పరిజ్ఞానం ఇచ్చిపుచ్చుకోవడం ఎంతో అవసరం. ఈ మేరకు ప్రభుత్వాలు, పరిశోధన కేంద్రాలు, ప్రభుత్వేతర సంస్థలు సమష్టిగా ముందుకు సాగి ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలి. ఆధునిక నూతన విధానాలు అవలంబించాలి. ఈ దిశగా రువాండా ప్రభుత్వం వేసిన అడుగు అందరికీ మార్గ దర్శకం. 1999లో భూటాన్ ప్లాస్టిక్‌ను నిషేధించగా 2008లో రువాండా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించింది. ఈ దూరదృష్టి ఎత్తు గడ ప్లాస్టిక్ వ్యర్థాలను బాగా తగ్గించగలిగింది. సుస్థిరమైన ప్రత్యామ్నాయాల వైపు మళ్లించగలిగింది. ముఖ్యంగా రువాండా ప్రభుత్వ బలమైన



విధానాలు, వ్యక్తుల వ్యక్తిగత కార్యాచరణ, మంచి మార్పును తీసుకురాగలిగింది. ఓషన్ క్లీనప్ అనే సంస్థ గ్రేట్ పసిఫిక్ గ్యార్బేజ్ పాచ్ క్లీనప్ అనే ప్రణాళికతో ప్లాస్టిక్ వ్యర్థాలను పసిఫిక్ సముద్రంనుంచి తొలగించే పనులనుచేపట్టడం సత్ఫలితాలను ఇచ్చింది. దీనికోసం అత్యంత ఆధునిక టెక్నాలజీని కూడా వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రం నుంచి వేరు చేస్తున్నారు. సముద్ర జీవరాశులకు ముప్పులేకుండా చూస్తున్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం, గ్రీన్‌పీస్, డబ్ల్యుడబ్ల్యుఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలు చొరవ చూపిస్తున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యంపై పోరాటం సాగిస్తున్నాయి. పరిశ్రమలు తమ వ్యర్థాలను తగ్గించుకునేలా ప్రయత్నిస్తున్నాయి. ప్రత్యామ్నాయ మార్గాలను ప్రోత్సహిస్తున్నాయి. ఈ దిశగా భారత్ కూడా చెప్పుకోదగిన అత్యంత ఆధునిక విధానాలను అనుసరిస్తోంది. స్వచ్ఛభారత్ అభియాన్ ద్వారా వ్యర్థాలను నిర్మూలించడం, వాటిని రీసైకిల్ చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్‌కు బదులు ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం చేస్తోంది. ప్లాస్టిక్‌వ్యర్థాల నుంచి నగరాలకు విముక్తి అనే ప్రచారంతో వాలంటీర్లను, ప్రజలను ఉత్తేజ పరుస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేలా చూస్తున్నారు. ఈ మేరకు పురోగతి సాధించడానికి ముందుకు కదులుతున్నా మరోవైపు ప్రధాన సమస్యలు సవాళ్లుగా ఎదురవుతున్నాయి. వ్యర్థాల నిర్వహణ యాజమాన్య వ్యవస్థకు కనీస సౌకర్యాలు లోపించడం కీలకమవుతోంది. ఇందులో అభివృద్ధి చెందుతున్న దేశాలు తగినంత సామర్థ్యం సాధించడానికి అంతర్జాతీయ సహకారం చాలా అవసరం. ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేయగలిగేలా, తిరిగి వినియోగించగలిగేలా ప్లాస్టిక్ డిజైన్, దానికి తగ్గట్టు ఉత్పత్తి ఉండేలా ప్రభుత్వాలు, వాణిజ్య సంస్థలు కొత్త విధానాలకు మద్దతు ఇవ్వాలి. తిరిగి ఉపయోగపడే విధానాలను అనుసరించడమే కాదు. మరోవైపు ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, రీసైక్లింగ్ కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రభుత్వంతో కలిసి ప్రజలు ఈ విధానాల్లో పాలుపంచుకోవడం ద్వారా ప్లాస్టిక్ సమస్యలు పరిష్కారమవుతాయి. 2019 సంవత్సర కాలంలో ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయంలో ఆహార ఉత్పత్తులను వినియోగదారులకు చేర్చేవరకు అన్ని దశల్లో మొత్తం కోటి 25 లక్షల టన్నుల ప్లాస్టిక్‌ను విని యోగించినట్టు ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఓ) అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా పంటలు, ఉద్యానవనతోటల సాగులో, పశువుల పెంపకాల్లో యేడాదికి కోటి టన్నుల ప్లాస్టిక్ వాడుతుండగా అందులో మల్చింగ్ ఫిల్మ్‌వాటా 34 లక్షల టన్నులు. చేపలవేట, ఆక్వాసాగులో 21 లక్షల టన్నులు, అటవీ ఉత్పత్తులకు సంబంధించి మరో 2 లక్షల టన్నులు ప్లాస్టిక్ సామాగ్రి వాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా వాడుతున్న ప్లాస్టిక్‌లో సింహభాగం అంటే 60 లక్షల టన్నులు ( ప్రపంచ వినియోగంలో సగం) ఆసియా రైతులే వాడుతున్నారని ఎఫ్ఎఓ చెబుతోంది. నగరాల్లో ముంబై మున్సిపల్ కార్పొరేషన్ అంటే బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంసి)2022 గణాంకాలు పరిశీలిస్తే నగరంలో రోజూ 6400 టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఇందులో 73 శాతం తడి చెత్త లేదా ఆహార పదార్థాల వ్యర్థాలు కాగా, మిగతా 27 శాతం అన్ని రకాల పొడి చెత్త ఉంటుంది. ఈ పొడి చెత్త యేటా 6.3 లక్షల టన్నుల వరకు ఉంటుంది. ఇందులో 3.2 శాతం ప్లాస్టిక్. అయితే వీటిని తక్కువస్థాయిలో రీసైక్లింగ్ చేయడమే పెద్ద సమస్య. గత యేడాది కేవలం 47,000 టన్నుల పొడి వ్యర్థాలను మాత్రమే రీసైక్లింగ్ చేయగలిగారు. ఇందులో 12,402 టన్నులు ప్లాస్టిక్ వ్యర్థాలు ఉన్నాయి. దీని అర్థం ముంబైలోని ప్లాస్టిక్ వ్యర్థాల్లో సగానికి సగం గుంతల్లో లేదా నేలలో పూడ్చివేతతో మిగిలిపోతోంది. చివరకు ఇవి నీటి వనరుల్లో కలిసిపోతున్నాయి. ఢిల్లీ నగరంలో రోజూ 1100 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రస్తుతానికి 78 శాతమే రీసైకిల్ చేయగలుగుతున్నామని ఢిల్లీ చెబుతోంది. వచ్చే యేడాది జూన్ నాటికి 100 శాతం రీసైక్లింగ్ చేయగలుగుతామని వెల్లడించింది. ఈ సమస్య దేశంలోని ప్రతి నగరం, పట్టణంలోనూ కనిపిస్తోంది. ప్రభుత్వం ప్లాస్టిక్ వినియోగం నిషేధించడానికి వీలైనన్ని విధానాలు రూపొందించాలి. దానికి ప్రజలు కూడా స్వచ్ఛందంగా శాస్త్రీయ దృష్టితో భవిష్యత్ ప్రగతి కోసం సహకరించాలి. అప్పుడే కొంతైనా సమస్య పరిష్కారమవుతుంది. ●

# పుతిన్‌కు గుదిబండగా మారిన ప్రిగోజిన్



**మాస్కో, జూన్ 24:** ఉక్రెయిన్‌పై సైనిక చర్యల్లో రష్యాకు కొండంత అండగా నిలిచిన వాగ్నార్ సైన్యం ఇపుడు రష్యాపైనే తిరుగుబాటును ప్రకటించింది. మాస్కో సైనిక నాయకత్వాన్ని కూలదోసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వాగ్నార్ కిరాయిసైన్యం ప్రకటించింది. ఆసంస్థ చీఫ్ యెవెజెనీ ప్రిగోజిన్ ఇప్పటికే తాము దక్షిణ రష్యాలోని మిలిటరీ స్థావరాలున్న నగరం రోస్‌టోవ్‌ను చేరామని, మాస్కోనగరానికి సైతం వెళ్తున్నట్లు ప్రకటించారు. రష్యా రక్షణ శాఖపై గత కొంతకాలంగా భారీ అసంతృప్తిని వ్యక్తంచేస్తున్న ప్రిగోజిన్ ఇపుడు ఏకంగా రష్యా అధ్యక్షుడిపైనే తిరుగుబాటును తెలిపాడు. మాస్కోను ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసిన ఈ ప్రిగోజిన్, అతడు స్థాపించిన వాగ్నార్ సైన్యానికి ఎంతో చరిత్ర ఉంది. రష్యాపాలనలో ఒలిగార్క్‌ల శక్తి వేరుగా ఉంటుంది. వారే రష్యాకు ఖనిజాలు, ఇంధనం వంటి వాటిని నియంత్రిస్తారు. దేశాన్ని శాసిస్తారు. వీరితోపాటు ప్రైవేటు మిలిటరీ కంపెనీ కూడా ఒకటి ఉంది. అదికూడా ఒక ఒలిగార్క్ చేతిలోనే ఉంది. ఆతడే యెవిజెనీ ప్రిగోజిన్. ఆసైన్యంపేరు వాగ్నార్ మొత్తం కిరాయిసైనికులే ఉంటారు. రష్యాకు, పుతిన్‌కు అవసరమైన లక్ష్యాలుసాధించేందుకు రహస్యంగా పనిచేస్తారు. ఉక్రెయిన్ సైనికచర్యల్లో భఖుమత్ నగరం స్వాధీనంలో వీరిదే కీలకపాత్ర. ఇక రష్యా అధ్యక్షుడు పుతిన్ పొలిటికల్ సర్కిల్లో ప్రిగోజిన్ ముఖ్యుడు. పుతిన్ చెఫ్‌గా కూడా పేర్కొంటారు. అంతరంగికుల్లో ఒకడిగా పేరున్న ప్రిగోజిన్ 1980ల్లో దొంగతనంచోపిడీ కేసుల్లో సుమారు 9 ఏళ్ల జైలుశిక్ష అనుభవించాడు. 1990ల్లో పుతిన్‌కు, ప్రిగోజిన్‌కు పరిచయం అయ్యింది. 2000లో పుతిన్ రష్యా అధ్యక్షుడు అయ్యాడు. ప్రిగోజిన్ రెస్టారెంట్లు ఇతర వ్యాపారాలు విస్తరించాడు. 2001నుంచి పుతిన్‌కు అత్యంత సన్నిహితంగా ప్రిగోజిన్ మసలుతున్నాడు. ఆతడి ఆధ్వర్యంలోనే వాగ్నార్ పిఎంసిని ఏర్పాటు చేశారు. గతంలో క్రిమియాను స్వాధీనం చేసుకోవడంలో లిటిల్‌గ్రీన్ మాన్ రూపంలో వాగ్నార్ వీరి హస్తం ఉంది. అమెరికా ఎఫ్‌బిఐ డిటెక్టివ్‌లో కూడా వీరి పేరు ఉంది. ఆతడిపై 2.50 లక్షల డాలర్ల రివార్డు ప్రకటించింది. రష్యా సైన్యంలోని మాజీ లెఫ్టినెంట్ కల్నల్ డిమిట్రి ఉత్కిన్ ఈ వాగ్నార్‌ను ప్రారంభించాడు. జర్మనీ నియంతకు ఇష్టమైన ఒపేరా కంపోజర్ వాగ్నార్‌పేరిట ప్రారంభించాడు. దెబెన్‌లో జరిగిన రెండుయుద్ధాల్లో వాగ్నార్ సైన్యం ప్రమేయం ఉంది. ఉత్కిన్‌ప్రిగోజిన్‌ల మధ్య సన్నిహిత సంబంధాలు న్నాయి. వాగ్నార్ బృందంలో ఉత్కిన్ తర్వాత ప్రిగోజిన్‌కు సారథ్యం వచ్చిన తర్వాత ఇక ఎదురేలేకుండాపోయింది. వాగ్నార్‌లో మాజీ సైనికులే ఎక్కువ. సాధారణ సైనికుల కంటే ఎక్కువ చెల్లింపులు ఉంటాయి. మరణిస్తే కుటుంబానికి 50వేల డాలర్లు అందుతాయి. 2017లో ఈ గ్రూప్‌లో ఆరువేలమంది మాత్రమే ఉన్నారు. రష్యామిలిటరీ, ఇంటెలిజెన్స్ నియంత్రణలో వీరుంటారు. కేవలం రష్యాకు మాత్రమే పరిమితం కాకుండా లిబియా అంతర్యుద్ధం, మొజాంబిక్, మాలి, సూడాన్, దిసెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, వెనిజులా దేశాల్లో కూడా కీలకంగాపని చేసింది. సిరియాలో రష్యా అనుకూల బషర్ అల్ అసద్ ప్రభుత్వానికి అండగా వాగ్నార్ రష్యా సైన్యంతో పని చేసింది. ఉక్రెయిన్‌లను ఇపుడు రష్యాకు అండగా పోరాడుతోంది. వాగ్నార్‌వల్ల రష్యా రక్షణశాఖకు ఎంతో లాభం. శిక్షణపొందిన కిరాయి సైనికులు ఉంటారు. విదేశాల్లో లక్ష్యాలుసాధించేందుకు రష్యా యూనిఫామ్‌లో మనుషులను పంపించాల్సిన పనిలేదు. తమకు సంబంధం లేదని తప్పించుకుని విదేశీ సంబంధాలు కాపాడుకోవచ్చు. ఎప్పుడైనా సరే వాగ్నార్‌గ్రూప్‌ను రష్యాదళాలు అణిచివేయవచ్చు. ఈగ్రూప్‌నేరాలను రష్యాపై రుద్దకుండా ముందు జాగ్రత్త ఒప్పందాలున్నాయి. ఆరోపణలున్నాయి. రష్యాసేనలు ఉక్రెయిన్ చేతిలో దారుణంగా దెబ్బతింటున్న తరుణంలో వాగ్నార్ కిరాయిసైన్యంరంగంలోకి దిగింది. రష్యాజైళ్లను చుట్టేస్తూ ఖైదీలను ప్రసాపన్నామని చెప్తూ ఖైదీలతో అవసరమైన సిబ్బందిని ప్రిగోజిన్‌భర్తీచేసాడు. ఇలా 50వేలమందిని తయారుచేసాడు. భఖుమత్‌లో ఉక్రెయిన్ సేన నుంచి ప్రతిఘటన ఎదురయిన తరుణంలో రష్యా రక్షణశాఖ తమకు ఆయుధాలు ఇతర వనరులు ఇవ్వలేదని ప్రిగోజిన్ ఆరోపించాడు. అప్పటినుంచి రక్షణమంత్రి సెర్గెయ్ షోయిగు, మిలిటరీచీఫ్‌పై తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నాడు. ఒకదశలో తాము వెనక్కివచ్చేస్తామని కూడా ప్రకటించాడు. తాజాగా రష్యా సైనిక నాయకత్వంపైనే తిరుగుబాటు చేసాడు.

## బాలికను హింసిస్తున్న కేసులో మాజీ మంత్రి, భార్య అరెస్టు



**అసోం, జూన్ 24:** అసోం గణపరిషత్‌కు చెందిన మాజీ మంత్రి హాజీ రౌఫ్ చౌదరి, భార్య ఫర్హానా ఒక మైనర్ బాలికను కాలితో తన్నుతూ కొడుతున్న వీడియో ఒకటి వైరల్‌గా మారింది. వెంటనే బాలల హక్కుల సంరక్షణ సంస్థ ప్రతినిధి చంద్రధర్ భుయాన్ ఫిర్యాదు మేరకు అసోం పోలీసులు రంగంలోకి దిగి మాజీ మంత్రిని, అతని భార్యను అరెస్టు చేశారు. బాలల సహాయక సంస్థ ప్రతినిధి చంద్రధర్ భుయాన్ తెలిపిన వివరాల ప్రకారం మాజీ మంత్రి చౌదరి ఫర్హానా దంపతులకు 12ఏళ్ల బాలికను తీసుకొచ్చి పెంచుకుంటున్నామని చెబుతున్నారు. దానికి సంబంధించిన ఆధారాలేవైనా ఉన్నాయా అంటే లేదు అని వినిపిస్తున్నారు. ఏది ఏమైనా ఆ బాలికను ఎందుకలా చావగొడుతున్నారని అడిగితే స్కూల్ చదువుల్లో బాగా వెనకబడిపోయినందునే కోపంతో కొట్టానని చెబుతోంది మాజీ మంత్రి భార్య, అంతేకాకుండా ఆ వీడియో స్వయంగా నేనే తీశానని నా భర్తకు ఆ వీడియో గురించి ఏమీ తెలియదని చెబుతోంది. ఏది ఏమైనా ఆ బాలిక పట్ల ఆమె ప్రవర్తన అమానుషమన్నారు చంద్రధర్. కేసు నమోదు చేసిన హోజాయ్ పోలీసులు బాలిక తల్లితో పాటు మిగతా వారిని కూడా సంప్రదించి బంధం ఎందుకు వీరిద్దరితో కాకుండా మూడో వ్యక్తి ఎవరైనా ఉన్నారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. హాజీ రౌఫ్ చౌదరి పైనా అతని భార్య ఫర్హానా పైనా ఐపిసి 324, 25 సెక్షన్లతో పాటు బాల కార్మికుల చట్టం కింద కూడా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## రష్యా తన నాశనం తనే కొనితెచ్చుకుంది

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**క్యీవ్,(ఉక్రెయిన్),జూన్ 24:** చెడుమార్గాలను అనుసరించే ప్రతి ఒక్కరూ తమ నాశనాన్ని తామే కొనితెచ్చుకుంటారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. రష్యా మిలిటరీపై ఆదేశంపుప్రైవేటు సైనికసంస్థ వాగ్నార్ నిర్వహిస్తున్న తిరుగుబాటుపై జెలెన్‌స్కీ స్పందించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై మరోసారి ఆయన ధ్వజమెత్తారు. చాలాక ఆలంగా రష్యా తన బలహీనతను ప్రభుత్వ మూర్ఖత్వాన్ని కప్పిపుచ్చింది. ఇపుడు ఏమీ దాచిపెట్టలేనివిధంగా అల్లకల్లోలపరిస్థితులు ఏర్పడ్డాయి. దీనంతటికీ ఒకే ఒక్క వ్యక్తి కారణమని అన్నాడు. పూర్తిస్థాయిలో రష్యా బలహీనత స్పష్టంగా కనిపిస్తోందని, మాస్కో తన బలగాలను కిరాయి సైన్యాలను ఉక్రెయిన్‌లో ఎంత ఎక్కువ కాలం ఉంచుతుందో అంత ఎక్కువనష్టాలు సమస్యలు ఎదుర్కొంటుందని జెలెన్‌స్కీ ట్వీట్‌చేసారు. తాము పూర్తి సామర్థ్యంతో ఐక్యంగాముందుకు సాగుతామని ముమ్ముందు ఏంచేయాలో తమ బలగాలకు తెలుసన్నారు. రష్యా చాలా బలమైన దేశం అంటూ చెప్పినవారు ఇపుడు ఏం జరిగిందో చూడాలని ఉక్రె యిన్ విదేశాంగ మంత్రి దిమిత్రో కులేబా పేర్కొ న్నారు. రష్యా పరంగా తటస్థ వైఖరి భయాం దోళనలు వీడాల్సిన సమయం వచ్చిందని పేర్కొంటూ ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు అందచేయాలని ప్రపం చదేశాలకు ఈ సం దర్భంగా విజ్ఞప్తి చేసారు. మరోవైపు మాస్కోవైపు దూసు కువస్తున్న వాగ్నార్ దళాలు వొరొనెజ్ నగరం దాటిపోయాయి. వారిని నిలువరించేం దుకు రష్యాదాడులకు దిగుతోంది. మార్గమధ్యంలో ఉన్న లిప్‌స్టెక్ ప్రాం తవాసులు ఇళ్లకే పరిమితం కావాలని ఆదేశాలు జారీచేసింది.

## దేశాన్ని రక్షించుకోవడానికి ఏమైనా చేస్తా

### వాగ్నర్ తిరుగుబాటు నేపథ్యంలో పుతిన్ వ్యాఖ్య



**మాస్కో, జూన్ 24:** వ్యక్తిగత లబ్ధి కోసం వాగ్నర్ గ్రూప్ అధిపతి రష్యాకు ద్రోహం చేస్తున్నాడని అధ్యక్షుడు పుతిన్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సమయంలో దేశ ప్రజలను రక్షించుకునేందుకు తాను ఏమైనా చేస్తానని హెచ్చరించారు. వాగ్నర్ గ్రూప్ తిరుగుబాటు నేపథ్యంలో దేశ ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. సొంతలాభం కోసం వాగ్నర్ గ్రూప్ అధిపతి ద్రోహం చేస్తున్నారు. ఇది రష్యాకు వెన్నుపోటు. ఇది దేశ ద్రోహచర్య. దీనికోసం ఆయుధాలు చేతపట్టినవారిపై కఠిన చర్యలు తప్పవు. దేశ ప్రజలు రక్షించుకునేందుకు ఎలాంటి చర్యలైనా తీసుకుంటాను' అని తీవ్ర హెచ్చరికలు పంపారు. పుతిన్ ప్రసంగానికి ముందు రక్షణ మంత్రి వాగ్నర్ సైన్యంతో మాట్లాడారు. మీరంతా మోసానికి గురయ్యారు. మిమ్మల్ని ఒక నేరంలోకి నెట్టేశారు అని అన్నారు. వారంతా స్థానిక అధికారులను సంప్రదించాలని సూచించారు. దానికి బదులుగా వారి భద్రతకు ఎలాంటి ప్రమాదం ఉండదని అన్నారు. వాగ్నర్ గ్రూప్ అధిపతి ప్రిగోజిన్‌కు స్టోమ్ జెడ్ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఒక విడియో సందేశం ఇచ్చింది. ఆయన వెంట రావడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. రష్యన్ జైళ్ల నుంచి బలవంతంగా నిర్బంధించిన ఖైదీల సమూహంఇది. రష్యా రక్షణ శాఖ దీనిని ఏర్పాటు చేసింది. మరోపక్క పుతిన్ నియమించిన క్రిమియా గవర్నర్,పుతిన్‌కు మద్దతు పలికారు. లుహాన్స్క్, డొనెట్స్క్, నేతలు కూడా అధ్యక్షుడి వెంటే ఉన్నారు. ఈ పరిణామంతో వాగ్నర్ గ్రూప్‌లో ఎలాంటినియామకాలు జరగవని తెలుస్తోంది. నియామకాలకు సంబంధించిన ప్రకటనలతో మాస్కోలో ఉన్న బిల్ బోర్డులను తీసివేసిన దృశ్యాలు చక్కర్లు కొడుతున్నాయి.

## భారత్‌లో చాలా మంది హుస్సేన్ ఒబామాలున్నారు

### అసోం సిఎం వ్యాఖ్యలపై రగడ



**గువాహటి, జూన్24:** అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాను ఉద్దేశించి అసోం సిఎం హిమంత బిశ్వశర్మ సంచల వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో అనేక మంది హుస్సేన్ ఒబామాలు ఉన్నారని వ్యంగ్యంగా ట్విటర్ వేదికగా అన్నారు. అలాంటి వారిని ఎదుర్కోవడమే మొదటి ప్రాధాన్యత అని చెప్పారు. భారత్‌లో మైనారిటీల దుస్థితిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేసిన ఒబామాను అరెస్టు చేసేందుకు రాష్ట్ర పోలీసులు వాషింగ్టన్ వెళ్తారా అంటూ ట్విటర్‌లో వచ్చిన ఓ ప్రశ్నకు ఆయన ఈ మేరకు స్పందించారు. అసోం పోలీసులు స్వీయ ప్రాధామ్యాల ప్రకారం నడుచుకుంటారని బిశ్వశర్మ తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విపక్షనేతపై పోలీసులు ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేయడాన్ని ప్రస్తావిస్తూ ఒక పాత్రికే యుడు ట్విటర్‌లో ప్రశ్న అడిగాడు. ఒబామాపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారా?అని ఆయన అడిగాడు. దీనిపై అసోం సిఎం వివాదాస్పదంగా బదులివ్వడం రాజకీయంగా రగడకు దారి తీసింది. సిఎం వ్యాఖ్యలపై నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధి కార ప్రతినిధి క్లైడ్ క్రాస్టో ఫైరయ్యారు. భారత్‌లో మతం ఆధారంగా వివక్ష లేదం టూ అమెరికా పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగానికి పూర్తి వ్యతి రేకంగా అసోం సిఎం వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు. దీనిపై హిమంత బిశ్వశర్మ క్షమాపణ చెప్పాలన్నారు. సిఎం ఈ అంశంలో క్షమాపణలు చెప్పకపోతే మోడీని ప్రపంచం ఎలా విశ్వసిస్తుందని ప్రశ్నించారు.

## ఇకపై పాస్‌పోర్ట్‌సేవా 2.0 వెర్షన్ షురూ

### విదేశాంగమంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, జూన్ 24:** పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కీలక ప్రకటన చేశారు. త్వరలో రెండోదశ పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇందులో కొత్త పాస్‌పోర్టులకు దరఖాస్తు చేసుకో వడంతో పాటు ఈ పాస్‌పోర్టులను అప్‌గ్రేడ్ చేసుకునేందుకు కూడా వీలు కల్పిస్తు న్నామన్నారు. ఈ మేరకు ప్రజలకు పాస్‌పోర్టు, సంబంధిత సేవలను సకాలంలో విశ్వసనీయంగా, పారదర్శకంగా, సమర్థంగా అందిస్తామని ప్రతిన బూనిన కేంద్రంతో కలిసి రావాలని భారత్‌తో పాటు,విదేశాల్లో పాస్‌పోర్టులు జారీ చేస్తున్న అధికారులకు జైశంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మనం త్వరలో పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ వెర్షన్ 2.0ను ప్రారంభించబోతున్నాం. ప్రజలకు ఈజ్ ఆఫ్ లింగ్‌ను పెంపొందించాలన్న ప్రధాని మోడీ ఆలోచనకు అను గుణంగా మేం ఈ కార్యక్రమాన్ని తలపెడుతున్నాం. ఇ అంటే డిజిటల్ విధానంలో పౌరులకు మెరుగైన పాస్‌పోర్టు సేవలు అందించడం. ఎ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సేవలను అందించడం. ఎస్ అంటే ఈ పాస్‌పోర్టులను ఉపయోగించి సులభతరమైన విదేశీ ప్రయాణాన్ని అందించడం. ఇ ంటే మెరుగైన డేటా భద్రత అని జైశంకర్ వివరించారు. జైశంకర్ ప్రకటనను కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఆరిందమ్ బాగ్చి ట్విటర్‌లో పోస్టు చేశారు. జైశంకర్ మాటలను తూచ తప్పకుండా పాటిస్తామని, ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని రాసుకొచ్చారు. కొవిడ్ వ్యాప్తి తరువాత భారత్‌లో పాస్ పోర్టులకు డిమాండ్ ఏర్పడిందని జైశంకర్ అన్నారు. రోజువారీ అపాయింట్‌మెంట్లు అమాంతం పెరిగిపోవడంతో వారాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌లు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. 2022లో దాదాపు 13.32 మిలియన్ల పాస్‌పోర్టులను జారీ చేసినట్లు చెప్పిన ఆయన 2021తో పోల్చుకుంటే వీటి సంఖ్య 63 శాతం ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. భారత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న డిజిటల్ ఇండియాను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం దోహదం చేసిందని జైశంకర్ తన సందేశంలో పేర్కొన్నారు. ఎంపాస్‌పోర్ట్ సేవా మొబైల్ యాప్. డిజిలాకర్‌తో పిఎస్‌పిని అనుసంధానం చేయడంతో పాటు ఎక్కడి నుంచైనా పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకోండి లాంటి పథకాలతో డిజిటల్ ఇండియా దిశగా అడుగులు వేయడంలో పిఎస్‌పి తన పాత్ర పోషించింది అని జైశంకర్ పేర్కొన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 2014 నాటికి దేశంలో 77 పాస్‌పోర్టు సేవా కేంద్రాలు ఉంటే ప్రస్తుతం 523 ఉన్నట్లు ఆయన గుర్తుచేశారు.

## న్యూయార్క్ గగనతలంలో మోడీ, జో బైడెన్‌ల భారీ బ్యానర్



**న్యూయార్క్, జూన్ 24:** అమెరికాలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ముగిసింది. ఈ సందర్భంగా ఒక విమానం భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ ఫోటోలతో ఉన్న భారీ బ్యానర్‌తో న్యూయార్క్ గగనతలంలో విహరించింది. మోడీ అమెరికాలో పర్యటించినందుకు గుర్తుగా ఇరుదేశాల నేతల చిత్రాలు ఆకాశంలో మెరిశాయి. దీనికి సంబంధించిన విడియోను కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ట్విట్టర్‌లో పోస్టు చేశారు. అయితే ఈ విడియోను ఎప్పుడు రికార్డు చేశారో తెలియలేదు. ఈ పర్యటనలో భాగంగా రెండుదేశాల మధ్య అనేక ఒప్పందాలు జరిగాయి. ఇదిలా ఉండగా అమెరికా పర్యటన ముగించుకుని ప్రధాని మోడీ ఈజిప్ట్ పర్యటన కోసం కైరోకు బయలుదేరి వెళ్లారు. ఆ దేశాధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్‌సిసి ఆహ్వానం మేరకు రెండురోజుల పాటు మోడీ అక్కడ పర్యటించనున్నారు.


## ఎన్‌ఎస్జీలో సభ్యత్వంపై భారత్‌కు అమెరికా సంపూర్ణమద్దతు

**వాషింగ్టన్, జూన్ 24:** అణుసరఫరాదారుల సమూహం (న్యూక్లియర్ సప్లయి(గ్రూప్)లో భారత్‌చేరేందుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని అమెరికా స్పష్టంచేసింది. భావసారూప్యతకలిగిన భాగస్వాములతో కలిసి వెళ్లేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది. ప్రధాని మోడీ అమెరిక ఆపర్యటన తర్వాత అమెరికా తన నిర్ణయాన్ని వెల్లడించడం గమనార్హం. ప్రధానిమోడీ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సమావేశాల అనంతరం ఇరుదేశాలు సంయుక్తంగా ప్రకటన విడుదలచేసాయి. భూవాతావరణాన్ని ప్రభావితంచేసే కర్బన ఉద్గారాలను తగ్గించేప్రయత్నాల్లో అణుశక్తిపోషించే ముఖ్యపాత్రను నొక్కిచెప్పారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఇంధన అవసరాలుపరిష్కరించడం, అనువైన వాతావరణం పరిరక్షించేందుకు అణుశక్తిని ఒక వనరుగా ఇరువురునేతలు వెల్లడించారు. అణుప్రాజెక్టుకోసం ఆంధ్రప్రదేశ్‌లోని టెక్నో కమర్షియల్ ఆఫర్ వృద్ధిచేసేందుకు అమెరికాకు చెందిన వెస్టింగ్‌హౌస్ ఎలక్ట్రిక్‌కంపెనీకి ఛాన్స్ సులభంచేసేందుకు ఇరుదేశాలు ఆమోదం తెలిపాయి. ఈ విషయంలో భారత అణుశక్తి విభాగం, అమెరికా ఇంధన విభాగం మధ్య సంప్రదింపులను ఇరుదేశాలనేతలు అహభినందించారు. రానున్న కాలంలో దేశీయ వినియోగం, ఎగుమతికోసం సహకార పద్ధతిలో చిన్న తరహా అణురియాక్టర్ టెక్నాలజీ వృద్ధి అంశాన్ని కూడా గుర్తించినట్లు మోడీ బైడెన్ తమ సంయుక్తప్రకటనలో వివరించారు. ఈ నేపథ్యంలోనే అణుసరఫరాదారుల సమూహంలో భారత్‌కు తన మద్దతు ప్రకటించింది. అణుఇంధనాన్ని సరఫరాచేసే దేశాల సమూహాన్ని ఎన్నెస్జీగా పేర్కొంటారు. అణుసంబంధిత ఎగుమతులకోసం మార్గదర్శకాలు నిర్దేశిస్తుంది. అణ్వాయుధాల వ్యాప్తిని నిరోదించేందుకు దోహదంచేస్తుంది. 1974లో దీనిని ఏర్పాటుచేసారు. ఎన్ఎస్జి మార్గదర్శకాలు వివిధ అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉంటాయి. ప్రస్తుతం ఎన్ఎస్జీలో అమెరికా, చైనా, రష్యా, ఉక్రె



యిన్,మెక్సికో, అర్జంటీనా,సైప్రస్, ఐర్లాండ్‌న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇటలీ, నార్వే తదితర 48 దేశాలు సభ్యత్వంతో ఉన్నాయి. గతంలో బరాక్ ఒబామా హయాంలో ఒకసారి భారత్‌చేసిన ప్రయత్నాలకు చైనా అడ్డుపడింది. మరోవైపు భారత్ సభ్యత్వాన్ని న్యూజిలాండ్, ఐర్లాండ్, ఆస్ట్రియా దేశాలుకూడా వ్యతిరేకిస్తున్నాయి.

## ఈ స్థాయికి వచ్చానంటే చిన్న తనంలో వారు నేర్పిన పాఠాలవల్లే: కమలా హారిస్



**వాషింగ్టన్, జూన్ 24:** భారత ప్రధాని నరేంద్ర మోడీ గౌరవార్థం అమెరికా వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్, విదేశాంగ కార్యదర్శి ఆంటోని బ్లింకెన్ శుక్రవారం విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కమలా హారిస్ భారతదేశం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అమెరికాలో భారత అమెరికన్లు చూపిస్తున్న ప్రభావాన్ని కొనియాడారు. 'నా చిన్నతనంలో నన్ను, సోదరిని మా అమ్మ యుఎస్ నుంచి భారత్‌కు తీసుకెళ్లేది. మద్రాస్‌లో మా అమ్మమ్మ, తాతయ్యలను చూడడానికి మేము వెళ్లేవాళ్లం. నా జీవితంలో నాకెంతో ఇష్టమైన వ్యక్తి మా అమ్మమ్మ. మేమిద్దరం మంచి స్నేహితులుగా ఉండేవాళ్లం.నాకు ఊహ తెలిసినప్పుడు మా తాతయ్య సివిల్ సర్వెంట్‌గా తన వృత్తి నుంచి రిటైర్ అయ్యారు. ఆయన ప్రతిరోజు ఉదయం తన స్నేహితులతో బీచ్‌లో నడిచేవారు. దేశంలో ఉన్న ఆనాటి సమస్యలపై చర్చించేవారు. నేను ఆయన చేయి పట్టుకుని నడుస్తూ వారి మాటలు ఆసక్తిగా వినేదాన్ని. ఒకరి విశ్వాసం, కులంతో సంబంధం లేకుండా అవినీతికి వ్యతిరేకంగా పోరాడడం, సమానత్వం కోసం పాటుపడడం గురించి వారు మాట్లాడడం నాకింకా గుర్తుంది. ఆ సంభాషణలు నా ఆలోచనలను ప్రభావితం చేశారు. ఈ రోజు నేను ఈ స్థానంలో ఉండడానికి ప్రధాన కారణం మా తాత పి.వి.గోపాలన్, ఆయన కుమార్తె మా అమ్మ శ్యామల నుంచి నేర్చుకున్న పాఠాలే. మా తాత నాకు పాఠాలు బోధించడమే కాదు, ప్రజాస్వామ్యం అర్థం తెలిపి దానికి కట్టుబడి ఉండడం నేర్పారు. చిన్న వయసులో నేను నేర్చుకున్న పాఠాలే నన్ను ప్రజాసేవ వైపు నడిపించాయి. ఈ రోజు మీ ముందు అమెరికా ఉపాధ్యక్షురాలిగా నిలబడేలా చేశాయి అని ఆమె తెలిపారు. మన దేశంలో భారత అమెరికన్లు అసాధారణమైన ప్రభావాన్ని కనబరుస్తున్నారు. ఉదాహరణకు భారతీయ వారసత్వం కలిగిన యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెస్ సభ్యుల చారిత్రక సంఖ్యను తీసుకోండి. భారత అమెరికన్ల ప్రభావం, అమెరికన్ కంపెనీల నుంచి పొరుగు వ్యాపారాల వరకు, హాలీవుడ్ స్టూడియోస్ నుంచి దేశవ్యాప్తంగా యూనివర్సిటీ రీసెర్చ్ ల్యాబ్‌ల వరకూ వ్యాపించింది. అమెరికా ఉపాధ్యక్షురాలిగా నేను ప్రపంచమంతటా తిరిగాను. భారతదేశ చరిత్ర, బోధనలు నన్ను మాత్రమే కాదు, మొత్తం ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి. తత్వశాస్త్రం, వేదాంతశాస్త్రం, ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత ద్వారా భారతదేశం ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రేరేపించింది అని కొనియాడారు.

## బీహార్‌లో పిల్లర్ కుంగిపోయి కూలిన మరో వంతెన



**పాట్నా,జూన్ 24:** బీహార్‌లోని ఖగారియా జిల్లాలో నిర్మాణంలో ఉన్న వంతెన కూలిపోయిన దృశ్యం జరిగి మూడు వారాలు కాకముందే మరో బ్రిడ్జి కూలిపోయింది. కృష్ణగంజ్ జిల్లాలో నిర్మించిన ఈబ్రిడ్జి కూలిపోయిందని అధికారులు తెలిపారు. పాట్నాకు 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న కృష్ణగంజ్‌జిల్లాలో మేచి నదిపై నిర్మాణంలో ఉన్న ఈ బ్రిడ్జికి చెందిన ఒక పిల్లర్ కృంగిపోవడంతో వంతెన ఒరిగిపో యిందని హైవే అథారిటీ డైరెక్టర్ అరవింద్‌కుమార్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ బ్రిడ్జినిర్మాణం ఇప్పటికీ కొనసాగుతోంది. కృష్ణగంజ్ జిల్లాను కటిహార్‌తో ఈ వంతెన కలుపుతుందని హైవే అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఏఒక్కరికీ గాయాలు కూడా కాలేదని కూలిపోవడానికి కల కారణంపై ఐదుగురు నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటుచేసి విచారణకు ఆదేశించినట్లు హైవే డైరెక్టర్ తెలిపారు. వంతెన పైలింగ్‌ప్రక్రియలో నెలకొన్న లోపం వల్లనే ఇలా పిల్లర్ కూలిందని చెపుతున్నారు. అయితే ఈ బ్రిడ్జి కేంద్ర ప్రాజెక్టు అని చర్యలు తీసుకోవడం అనేది హైవే అథారిటీపైనే ఉంటుందని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. డిప్యూటి ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఈ మంత్రిత్వశాఖను నిర్వహిస్తున్నారు. ఈ వంతెనను భారత్‌మాలాప్రాజెక్టు పరిధిలో నిర్మిస్తున్నారు. బీహార్‌ప్రభుత్వం నిధులు లేవని, ఎన్‌హెచ్ఎఐ బాధ్యత వహించాల్సి ఉంటుందని తేజస్వి చెప్పారు. బీహార్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఈ సంఘటనలపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. అన్ని వంతెనలపైనా నిర్మాణప్రక్రియపరంగా ఆడిట్ నిర్వహించాలని, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నవాటిని కూడా ఆడిట్ చేయాలని కోరింది.

## మణిపూర్‌లో మంత్రి ప్రైవేటు గోదాము దగ్ధం

### మంత్రి నివాసంవైపు వెళుతున్న దుండగులను అడ్డగించిన దళాలు



**ఇంఫాల్,జూన్ 24:** మణిపూర్‌లో కొనసాగుతున్న జాతుల వైరం రానురాను తీవ్రస్థాయికి చేరుతోంది. మణిపూర్ మంత్రి ఎల్ సుసీంద్రోకు చెందిన ప్రైవేటు గోదామును ఆందోళన కారులు దగ్ధంచేసారు. అంతేకాకుండా మరో మంత్రి ఆహారభద్రత, వినియోగదారుల వ్యవహారాలశాఖమంత్రి నివాసాన్ని దగ్ధం చేసేందుకు విఫలయత్నం చేసారు. అయితే సకాలంలో భద్రతా బలగాలు రంగంలోకి దిగడంతో ఈ చర్యకు అడ్డుకట్ట వేయగలిగారు. అసోం రైఫిల్స్ దళాలు అనేకపర్యాయాలు టియర్‌గ్యాస్ ప్రయోగించారు. ఖురాయిలో మంత్రికి చెందిన నివాసాన్ని దగ్ధంచేయకుండా బలగాలు అనేకపర్యాయాలు కాల్పులుజరిపాయి. అయితే ఈసంఘటనల్లో ఎలాంటిప్రాణహాని జరగలేదు. అంతకుముందు రాష్ట్ర మహిళా మంత్రి నెంచా కిప్‌జెన్‌కు లాంఫెల్ ప్రాంతంలో ఉన్న అధికార నివాసానికి ఆందోలన కారులు నిప్పుపెట్టారు. ఈ సంఘటన ఈనెల 14వ తేదీజరిగిందని, కేంద్ర మంత్రి ఆర్‌కె రంజన్‌సింగ్ నివాసాన్ని కూడా ఆ తర్వాతరోజునే మిలిటెంట్లు దగ్ధంచేసారు. ఇప్పటివరకూ ఈఘర్షణల్లో వందమందికిపైగా ప్రాణాలు కోల్పోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. మైటీ, కుకీ తెగలమధ్య నడుస్తున్న ఎస్టీ వివాదమే ఈ కల్లోలానికి కారణంగా మారింది. గతనెల 3వ తేదీ నుంచి ఈ అల్లర్లు నిరాఘాటంగా కొనసాగుతూనే ఉన్నాయి. మైటికులస్తుల ఎస్‌టి డిమాండ్‌కు వ్యతిరేకంగా గిరిజన జిల్లాల్లో గిరిజన సానుభూతి మార్చ్ నిర్వహించారు. మణిపూర్‌జనాభాలో 53శాతానికిపైగా మైటీ తెగ ప్రజలే ఉన్నారు. వీరంతా ఎక్కువశాతం ఇంపాల్ లోయలోనే ఉంటున్నారు. గిరిజనుల పరంగా నాగాలు, కుకీలు మరో 40శాతం జనాభా కొండప్రాంత జిల్లాల్లో నివస్తున్నారు. మైటీలకు ఎస్టీహోదా కల్పిస్తే తమకు నష్టం వాటిల్లుతుందని ఎంతమాత్రం వీలుకాదని నిరసన తెలుపుతున్న ఈ కుకీ మిలిటెంట్లే దాడులకు తెగబడుతున్నట్లు మణిపూర్‌ప్రభుత్వం సైతం ఆరోపిస్తోంది. ఇప్పటివరకూ 40 మందికిపైగా మిలిటెంట్లను హతమార్చినట్లు కూడా వెల్లడించింది.

## మణిపూర్‌లో తాజా పరిస్థితులపై చర్చకు అఖిలపక్ష సమావేశం



**న్యూఢిల్లీ, జూన్ 24:** జాతుల హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో తాజా పరిస్థితులపై చర్చించడానికి శనివారం ఇక్కడ కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. గత నెల 3న ఆ రాష్ట్రంలో జాతి హింస చెలరేగినప్పటి నుంచి దాదాపు 120 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, మూడువేల మందికిపైగా గాయపడ్డారు. ఈ సమావేశంలో బిజెపితోపాటు కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, వామపక్ష పార్టీలు తదితర పార్టీలకు చెందిన నేతలు భాగస్వాములయ్యారు. గత నెల మూడో తేదీన కొండ ప్రాంతాల జిల్లాలకు చెందిన కుకీలు నిర్వహించిన గిరిజన సంఘీభావ మార్చ్ సందర్భంగా మణిపూర్‌లో హింసాత్మక ఘర్షణలు చెలరేగాయి. మైటీ జాతుల వారు తమకు ఎస్టీ హోదా కల్పించాలంటూ చేస్తున్న డిమాండ్‌ను వ్యతిరేకిస్తూ కుకీ జాతి వారు నిర్వ హించిన గిరిజన సంఘీభావ యాత్ర సందర్భంగా ఈ ఘర్షణలు జరిగాయి. ఇక అప్పటి నుంచి హింస, అల్లర్లు చెలరేగుతునే ఉన్నాయి. ఈ కల్లోలిత రాష్ట్రంలో గత నెలలో కేంద్ర హోమ్‌మంత్రి అమి త్‌షా నాలుగు రోజులు పర్యటించారు. కాగా శాంతి పునరుద్ధరించడానికి అన్నివర్గాల ప్రజలతో మమేక మయ్యారు. ఇదిలా ఉండగా ఈశాన్య రాష్ట్రంలో గత 50 రోజులుగా హింస కొనసాగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దాన్ని అదుపు చేయలేకపోయిందని ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి.

## దేశంలో కరోనా తాజా కేసులు -55, మృతి ఇద్దరు

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 55 కసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,872కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,60,316 మంది కోలుకోగా 1653 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,903కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మంణాల రేటు 1.18శాతంగాఉంది.

మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,736కి చేరగా,80,21,081మంది వరకు కోలుకున్నారు. 1,48,554మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,933కి చేరింది.అందులో 68,33,909మంది కోలుకున్నారు.71,940మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,597కి చేరింది. అందులో 40,48,217 మంది కోలుకున్నారు. 40,357 మంది మరణించారు.

## కర్ణాటక బిజెపి అధ్యక్షుడి రాజీనామాపై పుకార్లు

### తన రాజీనామా అంశం హైకమాండ్‌చూస్తుందని నళినీకుమార్ కతీల్ వెల్లడి



**బెంగళూరు, జూన్ 24:** రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బిజెపి ఎంపి నళినీకుమార్ కతీల్ రాజీనామా చేస్తున్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఘోర ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాచేసారని బిజెపినేతలే వ్యాఖ్యలుచేసారు. అయితే బళ్లారిలో మీడియాతో మాట్లాడిని నలిన్ కతీల్ కర్ణాటక ఎన్నికల్లో బిజెపి ఓటమికి నైతిక బాధ్యత వహిస్తున్నట్లు తెలిపారు. ఇపుడు పార్టీలో తన హోదా పదవిపై మా జాతీయస్థాయి టీమ్ ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అసెంబీన లెన్నికల్లో 66 స్థానాలు గెలిచి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. అయితే శాసనభ విపక్ష నేతను ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఇపుడు నళినీ కుమార్ రాజీనామాచేస్తే ఆయన స్థానం ఎవరితో భర్తీచేస్తారన్నది తేలాల్సి ఉంది. దక్షిణ కన్నడ నియోజకవర్గం నుంచి ఎంపిగా ఎన్నికైన నళిన్ కతీల్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా 2019లో నియ మితులయ్యారు. మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యెడి యూరప్ప స్థానంలో ఆయన్ను బిజెపి హైకమాండ్ నియమించింది. అయితే తన రాజీనామా వార్త కేవ లం ప్రచారం మాత్రమేనని, తాను తన రాష్ట్ర అధ్య క్షపదవికి రాజీనామా చేయలేదని శనివారం స్పష్టం చేసారు. తన అధ్యక్షపదవిపై నిర్ణయం అనేది హైక మాండ్ నిర్ణయిస్తుందని ఆయన మీడియా ప్రతిని ధులకు స్పష్టం చేసారు. రాజీనామా వార్తలు కేవలం కల్పితమేనని ఆయన అన్నారు.

# నాడు నేడు పథకంతో ప్రభుత్వ బడులకు మహర్దశ

## - జగనన్న విజన్‌కు ఇదే నిదర్శనం ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జూన్ 24 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విజన్ ఉండే నాయకుడు. ఆయన విన్నూత్న పథకం' నాడు నేడు'.ఈ పథకంలో ప్రభుత్వ బడుల రూపు రేఖలు మారిపోతున్నాయి.తెలుగుదేశం హయాంలో బడులను కూల్చితే నేడు జనన్న పథకంలో కొత్త పాఠశాలల ప్రారంభోత్స వానికి శ్రీకారం అని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి



శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో నూతన పాఠశాల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అన్నారు.శ్రీకాళహస్తిమున్సిపల్ పరిధిలోని వాటర్ హౌస్ కాలనీలో రూ.65లక్షలతో నిర్మించిన మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాల కొత్త భవనాలను ఆయన ప్రారంభించారు. 2017లో సన్నిధివీధిలో ఉన్న పాఠశాలను అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఆలయ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా పాఠశాల భవనాలను తొలగించారు. దాని స్థానంలో కొత్తగా నిర్మించిన పాఠశాలను శనివారం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రారంభించారు.మున్సిపల్ కమిషనర్ బాలాజినాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఎంఎల్‌ఏ ముఖ్యఅతిదిగా వచ్చారు. కొత్త నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి మాట్లాడుతూ తాను కానీ తన ముఖ్యమంత్రి మాటలు చెప్పి మాయ చేసే వాళ్ళం కాదన్నారు. చేయగల్గిందే చెబుతాము. చేసేదే చెబుతామని ఆయన అభివర్ణించారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైకాపా వచ్చిన తరువాత ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిమితంగా ఉన్నాయన్నారు.ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. నిరుపేదల పిల్లల చదువులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన జగనన్న నాడు నేడు పథకంతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలోని బడుల పరిస్థితి చూస్తే కార్పొరేట్ బడుల గుండెల్లో గుబులు పుడుతుందన్నారు.నిరుపేదలే మాకు దేవుళ్లు. వారినినమ్ముకునే తాము రాజకీయం చేస్తున్నామని మధుసూధనరెడ్డి అన్నారు. జనం బలమే మా పార్టీకి శ్రీరామరక్ష అన్నారు.పాఠశాల రూపు రేఖలను మార్చటమే కాకుండా విద్యార్థులకు డెస్కులు, యూనిఫారాలు,పాఠ్యపుస్తకాలు ఇలా సకల సదుపాయాలు అందిస్తున్నామన్నారు.

ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి చెందిన ప్రతిభావంతులు కూడా కార్పొరేట్ చదువులపై ఆధారపడకుండా ప్రభుత్వ బడుల్లోనే రాణించాలన్నది లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

నేడు రూ.5కోట్ల విలువ కల్గిన భూమిలో సకల సదుపాయాలతో పాఠశాలను ఏర్పాటు చేయటం నిరుపేదల చదువు పట్ల జగనన్నకు గల గుర్తింపుకు నిదర్శనం అన్నారు.గత పాలకులు చేయలేనిది తాము చేస్తున్నామని శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,గుమ్మడి బాలకృష్ణయ్య, పగడాల రాజు, శెట్టిపల్లి సురేష్,వయ్యాల కృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్లు కంఠా ఉదయ్,సుమతి కమిషనర్ బాలాజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల అడవిలో పట్టుబడిన చిరుత

## రెండు బోన్లు, సిసికెమెరాలతో పర్యవేక్షణ



పట్టుబడిన చిరుతను పరిశీలిస్తున్న టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంఅడవిలో అలిపిరి కాలినడకమార్గంలో గురువారం రాత్రి మూడేళ్ళ బాలుడు కౌశిక్‌ను నోటకరచుకుని ఆపై గాయపరిచి వదలివెళ్ళిన ఏడాదివయస్సున్న పిల్లచిరుతను టిటిడి అటవీశాఖ బోనులో బందీచేసింది. కాలినడకమార్గంలో 7వ మైలు సమీపంలోని అటవీప్రాంతం నుంచి వచ్చి బాలుడిపై దాడిచేసిన చిరుతను పట్టుకోవడానికి యుద్ధప్రాతిపదికన సంచరించే మార్గంలో కొన్ని గంటల్లోపే రెండు బోన్లు ఏర్పాటు , కదలికలు గమనించేందుకు సిసి కెమెరాలు అమర్చి స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పర్యవేక్షణలో టిటిడి డిఎఫ్ఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో చిరుతకోసం సెర్చ్‌ఆపరేషన్ చేశారు.శుక్రవారం సాయంత్రానికి ఇవన్నీ సిద్ధం చేయడంతో అదేమార్గంలో మళ్ళీ రాత్రికి పిల్లచిరుత వచ్చే అవకాశం వుందని గ్రహించారు. అధికారుల అంచనాలు ఫలించాయి.....స్వయంగా చేపట్టిన పర్యవేక్షణ విజయవంతం కావడంతో శుక్రవారం రాత్రి 10.45గంటల ప్రాంతంలో బాలుడిపై దాడిచేసిన చిరుత బోనులో జిక్కుకుంది. శనివారం ఉదయం 6గంటలకు ఆ ప్రాంతానికి చేరుకున్న టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అటవీశాఖ అధికారులు బోనులో బందీ అయిన చిరుతను గమనించారు. దాడిచేసిన 12గంటల్లోపే చిరుతను పట్టుకోవడంతో అటు టిటిడి అధికారులు ఇటు భక్తులు రిలాక్స్ అయ్యారు. బోనులో జిక్కిన పిల్లచిరుతకు దాడి చేయడం రాదని, తల్లిచిరుత నుంచి విడిపోయి అలిపిరి గాలిగోపురం సమీపంలో పిల్లిని వేటాడి బాలుడి మెడను పట్టుకుందని ,ఇటుగా రావడంతో ఈ సంఘటన జరిగిందని అటవీశాఖ వర్గాలు ధృవీకరించాయి. ఈ నేపథ్యంలో కాలిబాట మార్గంలో భక్తులు రాత్రివేళ నడకకు భయ పడే పరిస్థితులు వచ్చాయి. పట్టుబడటంతో కొంత ఊపిరిపీల్చుకున్నారు. పట్టుబడిన పిల్లచిరుత ఆరోగ్యంగానే ఉందని తెలిపారు. కాగా దాడిచేసి మనిషిరక్తం రుచిమరగడంతో మళ్ళీ ఈ తరహా దాడిచేసే ప్రమాదం ఉండటంతో చిరుతను బోనుతో సహా తీసుకెళ్ళి ఆహారం లభించే దట్టమైన అడవిలో వదిలేస్తామని అటవీఅధికారులు చెప్పారు. తల్లినుంచి విడిపోయి ఇటుగా రావడంతో ఆహారం లేక అలమటిస్తోందన్నారు. శేషాచలం అటవీప్రాంతంలో తిరుమలను ఆనుకుని విస్తరించిన అడవుల్లో చంద్రగిరి, తిరుపతి,మంగళం, అవ్వాచారికోన,మోకాళ్ళపర్వతం ప్రాంతాల్లోని అడవిలో చిరుతలు సుమారు యాభైవరకు సంచరిస్తున్నాయి. వీటిల్లో పట్టుబడిన చిరుతపిల్ల తల్లి కోసం సెర్చింగ్ కొనసాగుతుందని అటవీవర్గాలు శనివారం మీడియాప్రతినిధులకు వెల్లడించారు. ఈ తల్లిచిరుత ఖచ్చితంగా 7వమైలు అటవీప్రాంతం పరిసరాల్లోనే సంచరిస్తూ ఉండవచ్చని, ఇటుగా వచ్చే అవకాశం ఉండటంతో సిసికెమెరాలు ఏర్పాటుతో కదలికలు గమనిస్తూ ఉంటామన్నారు. ఎక్కడైనా తల్లిచిరుత ఆనవాళ్ళు తెలిసినా దాన్ని భక్తుల కాలినడక మార్గాల్లో రానీయకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేగాక మొదటిఘాట్‌లో తిరుపతికి వెళ్ళే మార్గంలో తల్లిచిరుత సంచరించే అవకాశం ఉందని ఊహిస్తున్నారు. ఇందుకు మొదటిఘాట్‌రోడ్డుపై కూడా సెర్చింగ్ ఉంటుందన్నారు. ద్విచక్రవాహనదారులు, కాలినడక భక్తులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. మొత్తంమీద బాలుడిపై రాత్రివేళ దాడిచేసిన పిల్లచిరుత బందీకావడంతో అంతా ప్రశాంత వాతావరణం నెలకొంటోంది.

# తిరుమల ఆర్టీసి బస్సుల్లోనూ ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరణ

## స్టీల్ చెత్తబుట్టలు ఏర్పాటు -టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛతిరుమల-పరిశుభ్ర తిరుమలలో భాగంగా పలు ప్రాంతాల నుంచి తిరుపతి మీదుగా తిరుమలకు వస్తున్న ఆర్టీసిబస్సుల్లోనూ ప్రయాణీకులు పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకోసం తిరుమలకు నడిచే ప్రతి ఆర్టీసి బస్సుల్లోనూ స్టెయిన్‌లెస్‌స్టీల్ చెత్తబుట్టలు ఏర్పాటుచేయాలని ఆర్టీసి అధికారులకు ఆదేశాలందాయి. తిరుమలకొండపై పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇప్పటికే పూర్తిగా మూడేళ్ళుగా ప్లాస్టిక్ వస్తువులు, సంచులు, తాగునీటి సీసాలు పూర్తిగా నిషేదించిన విషయం విదితమే. ఇటీవల స్వచ్ఛతిరుమలలో భాగంగా ఘాట్‌రోడ్ల పరిసరాల్లో, కాలినడక మార్గాలు పరిసరాల్లో నిరుపయోగంగా పడిఉన్న, కుళ్ళిన ప్లాస్టిక్ వస్తువులు, పదార్థాలు, సీసాలను శ్రమదానం పేరుతో 2వేలమంది అధికారులు, సిబ్బంది తొలగించారు. తాజాగా తిరుమలకు వచ్చే బస్సుల్లో యాత్రికులు పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించేందుకు ఆర్టీసి బస్సుల్లోనే చెత్తబుట్టలు ఏర్పాటుచేయాలని టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి ఆదేశించారు. శనివారం పద్మావతివిశ్రాంతి భవనంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం,ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, స్విమ్స్ ఉపకులపతి డాక్టర్ వెంగమ్మ, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శేషశైలేంద్ర, పిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ ధర్మారెడ్డి సమీక్షించారు. తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సుల్లోనూ గార్బేజ్ సంచులు, స్టీల్ చెత్తబుట్టలు ఏర్పాటుచేసి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించే చర్యలు తీసుకోవాలన్నారు. ఘాట్‌రోడ్లు, నడకదారుల్లో రోడ్డుకు ఇరువైపులా ప్లాస్టిక్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలుచేపట్టాలన్నారు. తిరుపతిలోరైల్వేఓవర్‌బ్రిడ్జి వద్ద ఆగివున్న శ్రీనివాస సేతు పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమలలో విద్యుత్ మీటర్లు ఏర్పాటుపనులను జులైనెలాఖరుకు పూర్తిచేయాలన్నారు. ఎస్వీబిసిలో ప్రసారం చేసేందుకు వీలుగా"వేదవిజ్ఞాన తరంగిణి"పేరుతో ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంలో రూపొందిస్తున్న ఎపిసోడ్లను త్వరగా పూర్తిచేయాలన్నారు.



# సిఎం జగన్ అవగాహన లేకుండా సిపిఎస్ హామీ

## - మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు

**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగుల ఫెన్షన్ విధానంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అవగాహన లేకుండా సిపిఎస్ పై హామీ ఇచ్చారని సజ్జల చేసిన వ్యాఖ్యలు వాస్తవంగా ఉండవచ్చని మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. అయితే నాయకుడు హామీ ఇచ్చిన తరువాత మాటమీద నిలబడాలని, సిపిఎస్ రద్దుపై కేంద్రం కూడా ఆలోచనచేస్తోందని అన్నారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు జిపిఎస్ విధానాన్ని అంగీకరించలేదని, ఉద్యోగనాయకులు ప్రభుత్వం పెట్టిన భయంతో ఒప్పుకున్నట్లు ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఫెన్షన్ హక్కు అని, వారి కోరిక మేరకు ఓపిఎస్ అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న అశోక్‌బాబు వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.



శ్రీకాంత్ షిండేను సత్కరించిన ఎమ్మెల్యే

# శివయ్య సేవలో మహారాష్ట్ర సిఎం తనయుడుశ్రీకాంత్ షిండే

**శ్రీకాళహస్తి,జూన్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అతిధుల తాకిడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో శనివారం శ్రీకాళ హస్తీశ్వరాలయం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాథ్‌షిండే తనయుడు ఎం.పి శ్రీకాంత్ షిండే కుటుంబసభ్యులతో విచ్చేసారు. ఆయనకు పరిపాలనా భవనాల వద్ద స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి స్వాగతం చెప్పారు.ఆయనతో పాటు టిటిడిబోర్డు సభ్యుడు సౌరవ్,సిఎం రమేష్ తమ్ముడు రాజేష్ దంపతులు విచ్చేసారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో వారికి అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. షిండే శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన చరిత్రను, అలాగే ఇక్కడ సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత తాను శాసనసభ్యుడుగా బాధ్యతలు చేపట్టిన తరువాత శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి కానుకలను వివరించారు.స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. అతిధులకు ప్రోటోకాల్‌మేరకు ఏర్పాట్లను శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు.ఏర్పాట్లును ఆలయ ఇఓ సాగర్‌బాబు, డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, పిఆర్ఓ వెంకటస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, సుదర్శనం నాయుడులు నిర్వహించారు.దర్శనానంతరం వారికి శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి దుశ్శాలువతోనూ, దారు శిల్పాన్ని ఇచ్చి సత్కరించారు.



# చంద్రబాబు ఇకపై తిరుమలకు రాలేడు

## - శ్రీవాణిట్రస్ట్‌పై నిరాధార ఆరోపణలు

## - మాజీమంత్రి వెల్లంపల్లి

**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** అలిపిరి బాంబు దాడి ఘటనతరువాత పదవికోల్పోయిన చంద్రబాబు ఇకపై తిరుమలకు కూడా రాలేదని మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాసులు సంచలన వ్యాఖ్యలు చేశాడు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుకి టిటిడిలో నిధులు పక్కదారి పట్టదు అని తెలియదా?అని ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ సిగ్గులేకుండా టిటిడిపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో బినామీలతో దర్శనాలు చేయించిన టిడిపి అధికారులు శ్రీవాణి ట్రస్ట్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. టిటిడి ధార్మికసంస్థపై, వేంకటేశ్వరస్వామిపై చేస్తున్న ఆరోపణలు వారి మానసిక స్థితిని తెలియజేస్తుందన్నారు. శనివారం ఉదయం కుటుంబంతో కలిసి తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు. స్వామివారితీర్థప్రసాదాలు అందుకున్నారు.

# నెల్లూరులో అట్టహాసంగా లలితా జ్యుయెలరీ 50వ షోరూం ప్రారంభం

## - ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఒకే రోజు మూడు షోరూంలు ప్రారంభం
## - పుట్టిన ఊరులో ప్రజలకు అత్యల్పధరల్లో బంగారం ఇవ్వటమే ధ్యేయం
## - లలితా జ్యుయెలరీ చైర్మన్ డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్



జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి కాకాణి, ఎంపి వేమిరెడ్డి

**నెల్లూరు,జూన్24 ప్రభాతవార్త-విద్య** వజ్రాభరణాలు,బంగారు,వెండి విక్రయాల్లో అగ్రగామిగా దూసుకుపోతున్న లలితా జూవెలరీ సంస్థ వారి నూతన 50వ షోరూంను శనివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కేంద్రంలోని మినిబైపాస్‌రోడ్డులో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రా ష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. మంత్రి కాకాణి మాట్లాడుతూ నెల్లూరు నగరానికి చెందిన పేద కుటుంబంలో జన్మించిన కిరణ్ నేడు లలితా జ్యువెలరీ సంస్థ చైర్మన్‌గా ఎదగటం సంతోషంగా ఉందన్నారు. కృషితో నాస్తి దుర్భిక్షం అనే సామెతకు ప్రత్యక్ష నిదర్శనం కిరణ్ జీవితమేనని కొనియాడారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సూళ్లరుపేట, గూడూరు, నెల్లూరుల్లో ఒకే రోజు మూడు షోరూంలో ప్రారంభించటం గర్వకారణమని, రానున్న రోజుల్లో ఆయన మరో 150 షోరూంలు ప్రారంభించాలని ఆకాంక్షించారు. ఎంపీలు మేమిరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మహా నగరాలకు దీటుగా బంగారు నగలదుకాణాల్లో పేరుగాంచిన లలితా జ్యువెలరీ షోరూం నగరంలో ప్రారంభం కావటం సంతోషదాయకమన్నారు. భవిష్యత్‌లో లలితా గ్రూప్స్ మరిన్ని విజయాలుసాధించాలని కోరారు. లలితా జ్యూవెలరీ చైర్మన్ డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్ మాట్లాడుతు గత 39 సంవత్సరాలుగా దక్షిణ బారతదేశంలో తమ సంస్థ బంగారు విక్రయాల్లో అగ్రగామిగా పేరుగాంచిందని, ప్రస్తుతం ఉమ్మడి నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటలో 48వ షోరూం, గూడూరు లో 49వ షోరూం, నెల్లూరు నగంలో 50వ షోరూంను ప్రారంభించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నగరంలోని షోరూంను తమ కుమారైలు భక్తికిరణ్, భవ్య కిరణ్‌లను ప్రారంభించటం మిక్కిలి సంతోషాన్ని కలిగిందిదన్నారు. పుట్టిన ఊరులో నేడు 50వ షోరూంను ప్రారంభించి స్థానికులకు తకు ్కవ ధరల్లో బంగారాన్ని అందిచటమే తమ ధ్యేయమన్నారు. వైజాగ్, విజయవాడ, తిరుపతి,రాజమహే ంద్రవరం, భీమవరం, కాకినాడ, చిత్తూరు, గుంటూరు, శ్రీకాకుళం, గోపాలపట్నం, గాజువాక, విజయనగరం, అనకాపల్లి, అనంతపురం, ఒంగోలు, నరసారావుపేట, నిజామాబాద్, హైదరాబాద్, కూకట్‌పల్లి, సోమాజీగుడ, దిల్‌షుఖ్‌నగర్, చందానగర్, షోరూంలలో వినియోగదారుల ఆదరణ మరువలేనిదని, తనను నమ్మి ఆదరిస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. తమను ఆదరించిన వినియోగదారులకు ధన వందనం పేరుతో సరికొత్త నగల పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ పథకంలో వినియోగదారులు వారు చెల్లించే నగదును డబ్బు రూపంలోనూ, లేదా బంగారం లాగానూ ఆదా చేసుకోవచ్చన్నారు. తమ షోరూంలలో ధరలను ఇతర దుకాణాల్లో బేరీజువేసుకుని కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పించటం జరిగిందన్నారు. తనకు ధనార్జనమీద వ్యామోహం లేదని, గూడూరు, సూళ్లూరుపేట వంటి చిన్న ప్రాంతాల్లో తమ షోరూంలు ప్రారంభిస్తే వాటిని చూసి మరికొన్ని సంస్థలు ఆప్రాంతాల్లో వారి వ్యాపారాలను ప్రారంభిస్తాయని తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశం లబిస్తుందన్నారు. అత్యాధునికమైన పద్ధతుల్లో తయారుచేసిన సరికొత్త మోడల్స్‌ను అత్యుత్తమ క్వాలిటీతో అత ్యల్పధరలకు విక్రయించటమే తమ విజయరహస్యమని, తాము విక్రయించిన నగలను ఏ క్షణంలోనైనా తామే బైబ్యాక్ చేసే సౌకర్యాన్ని అందిస్తున్నామని ఆయన స్పష్టంచేశారు. పేదరికం, మద్యతరగతి కుటుంబం నుండి వచ్చిన తనకు డబ్బు, బంగారం విలువ బాగా తెలుసని, అందువల్లే సామాన్యుని బంగారు కొనుగోలు కలను నిజం చేసేందుకే తమ సంస్థలు నిత్యం తపిస్తుంటాయన్నారు. తమ నూతన షోరూంలను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాద్, వైకాపా నాయులు రూప్‌కుమార్ యాదవ్, పుర ప్రముఖులు, షోరూం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హాథీరాంజీ మఠంలో అక్రమాలపై దృష్టి

## - అద్దెచెల్లించని దుకాణాలకు నోటీసులు

**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల,తిరుపతి ప్రాంతాల్లో హాథీరాంజీమఠంకు సంబంధించిన స్థలాలు, దుకాణాలు, ఇతరత్రా కార్యకలాపాలపై ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ రమేష్‌నాయుడు దృష్టి సారించారు. హాథీరాంజీ మఠంకు సంబంధించి దుకాణాలు కేటాయించిన దుకాణాదారులు అద్దెసక్రమంగా చెల్లించడం లేదని గుర్తించారు. స్వామీ అర్జున్‌దాస్‌మహంతును తొలగించి ప్రభుత్వం ప్రత్యేక అధికారిని నియమించడంతో మఠం అక్రమాలపై కూఫీ లాగుతున్నారు.

తిరుమల,తిరుపతిలో 33 దుకాణాలకు అద్దె చెల్లించడంలేదని గుర్తించి ,లైసెన్స్‌దారులకు నోటీసులు జారీ చేశారు.దీంతో ఈ నోటీసులు సంచలనంగా మారింది. తిరుమలలో జపాలి ప్రాంతంలో మూడు దుకాణాలు, వేణుగోపాలస్వామి ఆలయం వద్ద 30 దుకాణాలు పొందిన దుకాణాల యజమానులకు నోటీసులు ఇవ్వడంతో ఏం జరుగుతుందనే ఆందోళన మొదలైంది. ఈనెల 30వతేదీ లోపు బకాయిలు చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అంతేగాక దుకాణాలు కేటాయించిన స్థలం కంటే ఎక్కువగా ఆక్రమించుకుని వున్న స్థలాలకు అద్దె చెల్లించాలని నోటీసుల్లో ఇవ్వడంతో దాదాపు 10లక్షల రూపాయలకు పైగా మఠంకు అద్దె వసూలుకావాలని తెలుస్తోంది. గత పది సంవత్సరాలుగా దుకాణాదారులు, లైసెన్స్‌దారులు అద్దె చెల్లించకుండా వ్యాపారాలు సాగించు కుంటున్నారని, ఇందులో మహంతు పాత్ర, కార్యాలయం అధికారులు పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలో కూడా విచారణ మొదలైంది. మొత్తంమీద ప్రత్యేక అధికారి పాలనలో అక్రమాలు వెలుగుచూస్తుండటంతో రానున్న రోజుల్లో ఏం జరుగుతుందనే బెంగ మొదలైంది.

# పపన్ సిఎం కావాలని నేనూ కోరుకుంటున్నా

## - తిరుమలలో మంత్రి విశ్వరూప్ సంచలనం



**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రికా వాలని ఆయన అభిమానులే కాదని,నేనూ కోరుకుంటున్నానని రాష్ట్రమంత్రి విశ్వరూప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి కావాలంటే రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో ఆ పార్టీ పోటీ చేయాలని ,కనీసం 80 స్థానాలు గెలవాలన్నారు.అంతేగాక పవన్ కూడా గెలవాలని, కనీసం వంద స్థానాల్లో పొత్తుతో పోటీ చేసినా 50సీట్లలో గెలిచి అయినా ముఖ్యమంత్రి కావడానికి ప్రయత్నం చేయాలన్నారు. గత ఎన్నికల్లో ఆయన కనీసం గెలవలేదని, ఇప్పుడు ముఖ్యమంత్రి కావాలని కోరిక కలిగిందని అనడం విడ్డూరంగా ఉందన్నారు. శనివారం ఉదయం తిరుమలకు వచ్చిన మంత్రి విశ్వరూప్ విఐపి బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేసి స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.



# 2028లో కర్ణాటకలో అధికారం దిశగా అడుగులు

## -కల్యాణరాజ్యప్రగతిపార్టీ అధినేత గాలిజనార్ధన్

**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** 2028వ సంవత్సరంలో కర్ణాటకలో జరిగే ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాల్లో పోటీచేసేందుకు బలోపేతమవుతుందని, ఆ దిశగా పార్టీని నడిపిస్తానని కల్యాణరాజ్యప్రగతిపార్టీ అధినేత గాలిజనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తమ పార్టీని కాంగ్రెస్‌లో కలపబోనన్నారు. ఇటీవల జరిగిన కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలుచేయలేని హామీలిచ్చి విజయం సాధించిందని, అయితే ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలు నెరవేర్చలేరన్నారు.

# ఘనంగా ప్రారంభమైన 12వ జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ 2కే 23 ఛాంపియన్‌షిప్ పోటీలు

**తిరుపతి (క్రీడ), జూన్ 24, ప్రభాతవార్త** తిరుపతి పట్టణంలోని గిరిజన భవన్ నందు 12వ జాతీయ స్థాయి తోంగ్ ఇల్ మూ డో మార్షల్ ఆర్ట్స్ 2కే 23 ఛాంపియన్‌షిప్ పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు 13 రాష్ట్రాల నుంచి దాదాపు 150 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కై అండ్ స్నోబోర్డ్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అర్షద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోలర్ స్కై అసోసియేషన్ అధ్యక్షులు సి. వెంకటప్రసాద్, రాష్ట్ర రోలర్ స్కై అసోసియేషన్ చైర్మన్ విశ్వం స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వ చందన్ రెడ్డి, రాష్ట్ర గ్రాపిలింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సురేంద్ర రెడ్డి తిరుపతి ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, ఇంటర్నేషనల్ అథ్లెట్ ఆంజనేయులు నాయుడు, ఏపీటీడబ్ల్యూఆర్ స్కూల్ తిరుపతి ప్రిన్సిపల్ ఎస్. రత్నప్రభ, రాష్ట్ర తోంగ్ ఇల్ మూ డో అధ్యక్షులు ఇందు, ప్రధాన కార్యదర్శి ఉన్నారు.

# కాణిపాకంలో పెరిగిన భక్తుల రద్దీ

కాణిపాకం, జూన్ 24 ప్రభాతవార్త: సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిది వినాయక స్వామి ఆలయం శనివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు శనివారం వివిధ ప్రాంతాల నుండి భక్తులు కాణిపాకం స్వామివారి దర్శనార్థం పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయంలోని క్యూలైన్లతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్ధితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో సుమారు మూడు గంటలకు పైగా వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది.

## యుద్ధ ప్రాతిపదికన గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలు మార్గం పనులు

# పలు రైళ్ల రద్దు - మరికొన్ని దారి మళ్లింపు

**అనంతపురం రైల్వే, జూన్ 24 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు-గుంతకల్లుప్రధాన రైలు మార్గం, గుంటూరు డివిజన్, నల్లప్పాడు-నంద్యాల సెక్షన్‌లోని తర్లుపాడు-కంభం-జగ్గంబోట్ల కృష్ణాపురంల మధ్య కీలకమైన 18.5 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గం సాంకేతిక, పనులు ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. ఇంజినీరింగ్, సిగ్నల్, టెలికాం, విద్యుత్ ట్రాక్షన్ విభాగాలకు సంబంధించిన పనులు పూర్తి చేసే నిమిత్తం ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను తొమ్మిది రోజులపాటు పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

రద్దు చేసిన రైళ్లు : గుంటూరు నుంచి ద్రోణాచలం వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 27 నుంచి జూలై 05 వరకు రద్దు చేయడంతోపాటు ద్రోణాచలం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 నుంచి జూలై 06 వరకు, విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 04 నుంచి 06 వరకు మూడు రోజులపాటు, హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 03 నుంచి 05 వరకు, విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17225 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను జూలై 03 నుంచి 05 వరకు హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17226 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను జూలై 04 నుంచి 06 వరకు, విజయవాడ నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 03 నుంచి 5 వరకు, ధర్మవరం నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17216 ఎక్స్‌ప్రెస్ జూలై 04 నుంచి 6 వరకు, గుంటూరు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17261 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 నుంచి జూలై 5 వరకు, తిరుపతి నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17262 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 నుంచి జూలై 6 వరకు, గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 27 నుంచి జూలై 05 వరకు, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను ఈన ఎల 28 నుంచి జూలై 6 వరకు రద్దు చేశారు. కర్నూలు నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్07068 ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28, 30, జూలై 02, 05 తేదీల్లోను, మచిలీపట్నం నుంచి కర్నూలు వెళ్లే నెంబర్07067 ప్రత్యేక ట్రై వీక్లీఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 27, 29 జూలై 01, 04 తేదీల్లో రద్దు చేశారు. అలాగే గుంటూరు నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17253 అన్‌రిజర్వ్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 నుంచి జూలై 06వరకు, సికింద్రాబాద్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17254 అన్ రిజర్వ్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 నుంచి జూలై 05 వరకు గుంటూరు-ద్రోణాచలం-గుంటూరుల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# వైభవంగా శ్రీ వల్లీదేవసేన సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవం



సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులకు చిత్రపటం అందిస్తున్న ఆలయ ఈవో డి బ్రమరాంభ

**ఇంద్రకీలాద్రి, జూన్ 24, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఉపాలయంలో కొలువైన శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారలకు ప్రతి నెల షష్ఠి రోజున నిర్వహించే కళ్యాణోత్సవం వేద పండితులు శనివారం వైభవంగా నిర్వహించారు. - ఆషాడం సారె : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటకు శనివారం ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు చింతా సింహాచలం, విజయవాడ నుండి అపరాజిత సేవా బృందం 200 మంది మరియు వివిధ ప్రాంతాలకు చెందిన బృందాలు కలిపి మొత్తం 400 మందికి పైగా భక్తులు ఆషాడం ఆడపడచు అమ్మవారికి సారె సమర్పణకు రాగా, ఆలయాధికారులు వారిని స్వాగతించి, అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి, 6వ అంతస్థులో అమ్మవారికి వేద పండితులు పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందచేయడం జరిగినది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవ స్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు రాగా వారిని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంభ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. వీరికి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వీరికి వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదము అందచేశారు. కార్యక్రమంలో ఉప ఈవో పి.గురుప్రసాద్, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ట్రస్టు బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు పాల్గొన్నారు.

# నల్లమల సిగలో గడపగడపకు మన ప్రభుత్వం

## - మంత్రి సురేష్ సాహసోపేత పర్యటన

**ఒంగోలు, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం జిల్లా నల్లమల అటవీ ప్రాంతం. కృష్ణానది నడిఒడ్డున తెలంగాణ, ఆంధ్రా సరిహద్దు ప్రాంతం.. , ఒకప్పుడు మావోయిస్టుల షెల్టర్ జోన్‌గా ఉండేది. పోలీసుల కూంబింగ్, తుపాకుల మోత, ఖాకీ బూట్ల చప్పుళ్లతో దద్దరిల్లిపోయేది.. ఈ ప్రాంతంవైపు అధికారులు,



ఇతరులుగానీ కన్నెత్తిచూసే పరిస్థితి లేదు.. 70 కిమీ మేరకు కాలినడకన వేళ్తేగానీ అక్కడున్న గూడెంకు చేరుకోలేరు.. ఎన్నికల సమయంలో కూడ అధికార యంత్రాంగం అక్కడున్న ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవటానికి అగచాటు పడేవారు. ఎన్నికల అధికారులు, సిబ్బందిని హెలికాప్టర్ల ద్వారా అక్కడకు పంపి ఎన్నికల తంతును నిర్వహించేవారు. అలాంటి ప్రదేశమది.. విషయంలోకి వస్తే.. ప్రభుత్వం చేపడుతున్నపలు సంక్షేమఫలాలు చెంచుగిరిజనులకు అందేలా వివిధ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మహాయజ్ఞంలా చేపట్టారు. పలు సేవా కార్యక్రమాలతో గిరిజనులకు చేరువైన మంత్రిని అక్కడి ప్రజానీకం అక్కున చేర్చుకుంది..వివరాలిలా ఉన్నాయి. ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంత్రి ఆదిమూలపు సురేష్ అటవీ ప్రాంతంలోని పాలుట్ల గిరిజనగూడెంలో విస్తృతంగా పర్యటించారు. కాగారవాణా సౌకర్యం ఇబ్బందిని దృష్టిలోఉంచుకుని ప్రత్యేకంగా 15 జీపు వాహనాలు ఏర్పాటు చేసుకుని ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతోకలిసి అక్కడకు చేరుకున్నారు. కాగామార్గమధ్యంలో నారుతడికల, పొన్నలబయలు గూడెంల్లో గిరిజనులతోఆయన సమావేశమయ్యారు.. అనంతరం పెద్దమ్మ తల్లి బేస్ కా ్యంపు వద్ద మంత్రి పూజలు చేశారు. అనంతరం 8మందికి 150 రోజుల పనిదినాలు కల్పిస్తూ ఉపాధి హామీ జాబ్‌కార్డులను అందజేశారు.. గర్భిణీలు, బాలింతలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహారం పంపిణీ చేశారు. కాగా పొన్నలబయలులో గూడెం చుట్టూ చిల్లచెట్లు తొలగించకపోతే పాములు ఇతర జంతువుల నుంచి ఇబ్బందులు ఉన్నాయని గిరిజనులు చెప్పటంతోతన సొంత ఖర్చులతో జెసిబి పంపి చెట్లు తొలిస్తామని వారికి హామీ ఇచ్చారు.అనంతరం పాలుట్లకు చేరుకున్న మంత్రి సురేష్‌కు గిరిజనులు ఘనంగా స్వాగతం పలికారు. గూడెంలో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.. నల్లమల అటవీ ప్రాంతంలో తమ స్థితిగతుల మార్పునకు ఎంతో కృషిచేసిన వైఎస్ విగ్రహాన్ని గిరిజనులు ఏర్పాటు చేసుకోవటం, ఆవిష్కరించే అవకాశం తనకు దక్కినందుకు నా జన్మ ధన్యమైందని మంత్రి సురేష్ పేర్కొన్నారు. గూడెంలోని రైతులకు యంత్రసేవ పథకం ద్వారా మంజూరైన ట్రాక్టర్‌ను ఆయన ప్రారంభించారు. అంతేకాకుండా నూతనంగా రూ.40లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.5లక్షలతోనిర్మించిన సిమెంట్ రోడ్డును మంత్రి ప్రారంభించారు. గూడెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గిరిజనుల నివాసాల్లో, ఇప్పటి వరకు విద్యుత్ సౌకర్యం కోసం మంత్రి చొరవ తీసుకుని దాదాపు రూ.8 లక్షల సొంత నిధులతో సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించి వారి జీవితాలతోపాటు గిరిజన ప్రాంతాల్లో సోలార్ వీధిలైట్లతో వెలుగులు నింపారు.

# గురుకులంలో మైనర్ బాలికపై అత్యాచారం

## పోలీసులను ఆశ్రయించిన విద్యార్థిని కుటుంబం

## సమగ్ర విచారణ చేపట్టిన ఉరవకొండ పోలీసులు

**ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా ఉరవకొండ ప్రాంతంలోని ఒక బాలికల గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుకొంటున్న 13 సంవత్సరాల వయసుగల మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందని సమాచారం. పాఠశాలలో పనిచేసిన కిందిస్థాయి ఉద్యోగితోపాటు బయటి నుంచి తాను వెంట తీసుకొచ్చిన మరొక వ్యక్తి కలిసి బాలికపై అత్యాచారం చేసినట్లు శనివారం బాలిక కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. బాధిత బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకిచ్చిన పిర్యాదు మేరకు వివరాల్లోకి వెళితే... ఉరవకొండ ప్రాంతానికే చెందిన తండ్రిలేని దళిత బాలికకు కూలిపని చేసుకునే తల్లి మాత్రమే ఉంది. గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో చేరి అక్కడే చదువుకొంటూ ప్రస్తుతం 7వ తరగతి పాసై 8వ తరగతికి వచ్చింది. అయితే వేసవి సెలవులకు గురుకులం నుండి ఇంటికి వచ్చిన బాలిక గురుకులం తెరిచినా తిరిగి వెళ్లడానికి నిరాకరించడంతో తల్లి ఇతర కుటుంబ సభ్యులు గట్టిగా అడగ్గా తనపై జరిగిన లైంగిక దాడి గూర్చి వివరించింది. గురుకులంలో ఇదివరకు పనిచేసిన దిగువశ్రేణి ఉద్యోగి అక్కడే పనిచేస్తున్న దిగువశ్రేణి మహిళా ఉద్యోగి సహకారంతో వేసవి సెలవులకు ముందు ఉగాది పండుగ, మరుసటి రోజు రాత్రి సమయంలో గురుకులంలోని హాస్టల్‌కు మరొక వ్యక్తితో కలిసి వచ్చి తనకు మత్తుమందు ఇచ్చి నోటికి ప్లాస్టర్ వేసి కాళ్లు చేతులు కట్టి పై గదిలో కొట్టి పడేసి ఒకరి తరువాత మరొక బాలికపై అత్యాచారం చేశారని బాలిక కుటుంబం సభ్యులు చెబుతున్నారు. న్యాయం చేయాలంటూ శనివారం మధ్యాన్నం బాధిత బాలిక కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో వారు వెంటనే రంగంలోకి దిగి గురుకుల పాఠశాల, అక్కడ పనిచేసే దిగువశ్రేణి మహిళా ఉద్యోగి ఇంటికి వెళ్లి విచారించినట్లు సమాచారం. ఇదిలావుండగా బాలికపై అత్యాచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దిగువశ్రేణి ఉద్యోగి గత ఏడాది జూలైలో మరొక గురుకులానికి బదిలీ అయి ఉండటం విశేషం. కాగా ఈ విషయమై ఆదివారం స్పష్టత వచ్చే అవకాశం కనబడుతోంది. ఎస్ఐ ఏమన్నారంటే.. బాలిక కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని ఎస్ఐ టి.పి.వెంకటస్వామి ప్రభాతవార్తకు తెలిపారు. సమగ్ర విచారణ చేస్తున్నామని వాస్తవ విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు.

## అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా వెంకటేశ్వరరావు నియామకం



**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డా.కెఎస్.వెంకటేశ్వరరావును నియమిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు కడపలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పని చేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. గతంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పనిచేసి మంచి సేవలు అందించిన విషయం తెలిసిందే.

# డ్వాక్రా సంఘాల్లో భారీ స్కాం

## స్త్రీనిధి రుణాల్లో రూ.16.49 లక్షల స్వాహా - బ్యాంకు రుణాల్లో రూ.50లక్షల పైబడి చేతివాటం

**అమలాపురం రూరల్, జూన్ 24, (ప్రభాతవార్త) :** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం డ్వాక్రా సంఘాల్లో భారీ స్కాం బయటపడింది. ఇటీవల బండారు లంక గ్రామంలో జరిగిన స్కాం మరువక ముందే మరో అవినీతి బాగోతం వెలుగులోకి వచ్చింది. పేరూరు గ్రామంలో ఈ అవినీతి బాగోతం చోటుచేసుకుంది. ఆ గ్రామ విఓఏ కనకదుర్గ డ్వాక్రా సంఘాల సభ్యులను మోసం చేసి దొరికిన కాడికి దోచేసింది. స్త్రీ నిధి రుణాల్లో రూ.16,49,500 లక్షలు స్వాహా చేసింది. అంతటితో ఆగకుండా బ్యాంక్ రుణాల్లో సైతం కక్కుర్తి పడింది. డ్వాక్రా సంఘాలకు ఇచ్చిన బ్యాంక్ రుణాల్లో రూ.50లక్షల పైబడి చేతివాటం ప్రదర్శించినట్లు అధికారులు గుర్తించారు. అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామంలోని 38 డ్వాక్రా సంఘాలకు సంబంధించి 21 సంఘాలకు స్త్రీ నిధి బ్యాంక్ ద్వారా రూ. 27లక్షలు పైబడి రుణాలు ఇచ్చారు. మూడు సంవత్సరాల క్రితమే ఈ రుణాలను డ్వాక్రా సంఘాల సభ్యులు తీసుకున్నారు. సభ్యులు వాయిదాలు కట్టే సమయంలో పేరూరు క్లస్టర్ విఓఏ కనకదుర్గ భారీ అవినీతి బాగోతానికి రూపకల్పన చేసింది. కరోనా మహమ్మారిని ఆసరాగా తీసుకుంది. వాయిదాల సొమ్మును వాస్తవానికి డ్వాక్రా సంఘాల అకౌంట్లో జమ చేసి తద్వారా స్త్రీ నిధి అకౌంట్‌కు జమ చేయాలి. కానీ ఇక్కడ రూల్స్‌కు వ్యతిరేకంగా వాయిదాల సొమ్మును విఓఏ కట్టించుకున్నారు. డ్వాక్రా సంఘాల సభ్యుల చేత వాయిదాల సొమ్ము కట్టించుకుని వారికి నకిలీ రసీదులు ఇచ్చారు. ఇలా సంవత్సరాలు గడిచిపోయాయి. తీసుకున్న రుణాలకు వాయిదాల గడువు కూడా ముగిసిపోయింది. అప్పు తీరిపోయిందన్న సమయానికి సభ్యులకు దిమ్మ తిరిగే షాక్ తగలింది. తీసుకున్న రుణాలకు ఇంకా బకాయిలు చెల్లించాలంటూ బ్యాంక్ అధికారుల నుండి డ్వాక్రా సంఘాల సభ్యులకు ఫోన్స్ రావడం మొదలయ్యాయి. కంగారు పడ్డ సభ్లుఉ దీనిపై ఆరా తీశారు. దాంతో



జరిగిన అవినీతి బాగోతం బట్టబయలైంది. పేరూరు గ్రామ పంచాయతీలో శనివారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో రుణాలు మింగేసిన విఓఏను బాధితులు నిలదీశారు. స్త్రీ నిధి ఏజీఎం లక్ష్మి ప్రసన్న, సర్పంచ్ దాసరి అరుణా డేవిడ్ సమక్షంలో డ్వాక్రా సంఘాల బాధితులు గగ్గోలు పెట్టారు. విఓఏ మింగేసిన తమ వాయిదాల సొమ్మును ఇప్పించాలంటూ డిమాండ్ చేశారు. నెల రోజుల్లో ఆ సొమ్ములను తిరిగి చెల్లిస్తానంటూ విఓఏ వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చారు. తాను మింగేసిన రుణాల సొమ్ములో క్లస్టర్ సీసీ లక్ష్మి పాత్ర కూడా ఉందంటూ విఓఏ బల్లగుద్ది మరీ చెప్పింది. తమ కుటుంబ సభ్యుల ఖాతాల నుండి సీసీకి రెండు లక్షల వరకు ఇచ్చానని డ్వాక్రా సంఘాల సభ్యులు, అధికారుల ముందు లేవనెత్తింది.

# బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవు

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి

**నెల్లూరు, జూన్24 ప్రభాతవార్త-విద్య** బాలకార్మిక వ్యవస్థను ప్రోత్సహించి చిన్నారులను పనులకు వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు హెచ్చరించారు. శనివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కేంద్రానికి విచ్చేసిన ఆయన నగరంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటి సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కేసలి మాట్లాడుతూ జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటి ఆధ్వర్యంలో ఈ నెలలోనే 23 కేసులు నమోదు చేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో కూడా కమిటీ సభ్యులు విధులు నిర్వహించి బాల కార్మిక వ్యవస్థ రహిత రాష్ట్రంగా ఆంధ్రాను నిలపాలన్నారు. చాన్నారుల చేత పనులు చేయించుకుంటున్న పలు హోటళ్లు , దుకాణాలు, పరిశ్రమలను తనిఖీచేసి ఆయా యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలకు వెళ్లని నిలిచిపోయిన పిల్లలను సచివాలయాలు, వాలంటీర్ల సహకారంతో గుర్తించి వారికి అవగాహన కల్పించి బడిలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బడికి రాని పిల్లలు ఏమేమి చేస్తున్నారు, సక్రమమైన మార్గంలో ఉన్నారా లేదా అనే అంశాన్ని పరిశీలించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాగే ప్రధానంగా బస్టాండు, రైల్వే స్టేషన్స్‌లోఉంచే నిరాధార చిన్నారులను గుర్తించి వారిని వసతి గృహాలకు తరలించి తద్వారా చదువుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు. బాలల అక్రమ రవాణా, చిన్నారుల మారకద్రవ్యాల వినియోగం వంటివాటిని అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక అధికారులబృందాలన్ని ఏర్పాటుచేయ్యాలన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో పోస్టర్స్, హోర్డింగ్‌లు పెట్టి బాల కార్మిక వ్యవస్థపై అందరికి అవగాహన కల్పించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చారని, ఆయన స్ఫూర్తితో అందరూ కష్టపడి పనిచేయ్యాలని పిలుపునిచ్చారు. సమగ్రశిక్ష జిల్లా పిఓ సిహెచ్.ఉషారాణి, కార్మికశాఖ ఉప కమిషర్ వెంకటేశ్వరారు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ మాధవి, ఐసిడిఎస్ పిడీ సౌజన్య, జిల్లాటాస్క్‌ఫోర్స్ కమిటి సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

# కావలి టిడిపి కార్యాలయాన్ని చుట్టుముట్టిన పోలీస్ బలగాలు

## టిడిపి నేత మాలేపాటి సహా 41 మంది నేతలు అరెస్ట్

## ఉద్రిక్త వాతావరణంలో టు టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**కావలి(నెల్లూరు), జూన్ 24 ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయాన్ని శనివారం రాత్రి పోలీస్ బలగాలు చుట్టుముట్టాయి. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుని అరెస్ట్ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొనే పరిస్థితులలో మాలేపాటి సర్దిచెప్పి టు టౌన్ పోలీస్ స్టేషన్‌కు 50 మందితో పోలీస్ బలగాల మధ్య వెళ్లారు. కావలి డిఎస్పీ వెంకట రమణ, వన్‌టౌన్ సిఐ శ్రీనివాసులు, టు టౌన్ సిఐ సుధాకర్, రూరల్ సిఐ రాజేష్, ఉదయగిరి సిఐ గిరిబాబు, కలిగిరి సిఐ అహ్మద్‌బాషా, కావలి పోలీస్ సబ్‌డివిజన్‌లోని పోలీస్ సిబ్బంది టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో తిష్టవేశారు. కావలి తహశీల్దార్ మాధవరెడ్డి ఫిర్యాదును పురస్కరించుకొని టిడిపి నేత మాలేపాటితో పాటు 41 మంది టిడిపి నేతలను పోలీసులు అరెస్ట్ చేసి వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. మాలేపాటిని అరెస్ట్ చేశారన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో టిడిపి నేతలు, కార్యకర్తలు టు టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలివెళ్లారు. అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొనింది. టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎజిపి పోట్లూరు శ్రీనివాసులు, టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి పోలీసుల నుండి ఎఫ్ఐఆర్ కాపీ తీసుకున్నారు. స్టేషన్‌లో వున్న మాలేపాటితో, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రలతో మాట్లాడారు. మాలేపాటి ఈ సందర్భంగా మాట్లాడారు. కావలి ప్రాంతంలో అక్రమ గ్రావెల్ తరలింపును అడ్డుకోవాలని తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చేందుకు తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లడం జరిగిందన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో లేరన్నారు. ఆయన వచ్చే దాకా శాంతియుత వాతావరణంలో కింద కూర్చోవడం జరిగిందన్నారు. ఏమి తప్పు చేస్తే అరెస్ట్ చేస్తారని మాలేపాటి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో అధికార పార్టీ చేస్తున్న అవినీతి దందా కార్యక్రమాల్ని ప్రశ్నించడం నేరంగా భావించి అధికార పార్టీ వత్తిడులకు తలొగ్గి మమ్మల్ని అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అరెస్టులకు వెనుకాడేది లేదని మాలేపాటి స్పష్టం చేశారు.

అరెస్ట్ అయిన వారు వీరే...

టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, బొట్లగుంట శ్రీహరినాయుడు, జ్యోతిబాబురావు, గుత్తికొండ కిషోర్, పోతుగంటి శ్రీకాంత్, మొగిలి కల్లయ్య, కమతం బలరాం, ఆత్మకూరి నాగరాజు,కోసూరు వెంకటేశ్వర్లు, చలంచర్ల రాజా, బుచ్చి రవి, అమరజ్యోతి, దావులూరి దేవకుమార్, ఉప్పాల శ్రీనివాసులు, స్వరూప్, షేక్ మస్తాన్, బిట్రగుంట నాగేశ్వరరావు, ప్రసాద్, సుకుమార్, ఆవుల రామకృష్ణ, పులి రమేష్, నాసిన జ్యోతిరావు, అక్కిలిగుంట సూర్యప్రకాష్, తుమ్మలపెంట వెంకటేశ్వర్లు, షేక్ రఫీ, ఉప్పాల మాలకొండయ్య, పులి సుధాకర్, తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో టిడిపి మహిళలు కూడా వున్నారు. టిడిపి నేతల అరెస్ట్ తీవ్ర సంచనం సృష్టించింది.

# రష్యాలో తిరుగుబాటు

>> బలగాలను అందించడంలేదని, పైగా క్షిపణి దాడులకుపూనుకో వడంపై వాగ్నార్‌చీఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసాడు. దీనితో ఒక్కసారిగా అనూహ్యరీతిలో రష్యాపై దండయాత్రను ప్రారంభించాడు. మిలిటరీ స్థావరాలు ఉన్న రోస్తోవ్ ఆన్‌డాన్ నగరంలోకి ప్రవేశించి మిలిటరీ స్థావరాలను తమ అధీనంలోకి తెచ్చుకున్న వాగ్నార్‌చీఫ్ 62 ఏళ్ల యెవెగెని ప్రిగోజిన్ తాము రష్యా ప్రజలకోసం ప్రాణత్యాగంచేస్తామని ప్రకటించారు. తమసేవలు వాడుకున్న రష్యా రక్షణ మంత్రిత్వశాఖ తమపైనే దాడులకు పురిగొలిపిందని, తమసేనలు మాస్కోవైపునకు సైతం కదులుతున్నాయని ప్రకటించారు. తమను దేశద్రోహిగా అభివర్ణించడం రష్యా అధ్యక్షుడు చేసిన తప్పు అని పేర్కొంటూ సేనలను మాస్కోవైపు నడిపించడంతో ఇపుడు రష్యాకు సొంతనగరాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. మిలిటరీస్థావరాలు, రోస్తోవ్‌లోని ఏరోడ్రోమ్ మా అధీనంలోనే ఉన్నాయని తెలిపారు. మిలిటరీ నాయకత్వాన్ని గద్దెదించడమే తన లక్ష్యం అంటూ ప్రిగోజిన్ తెలిపాడు. రష్యా దక్షిణప్రాంత నగరం వోరోనెజ్‌లోని ఇంధన డిపో దగ్ధంచేసినట్లు మేయర్ వెల్లడించారు. వాగ్నార్ తిరుగుబాటుదారులే ఈ దుశ్చర్యకుపాల్పడినట్లు తెలిపాడు. రక్షణమంత్రిత్వశాఖ అలసత్వం వల్లనే తమకు సరైన సమయంలో ఆయుధాలు, ఇతర యుద్ధ సామగ్రి అందలేదని, అందువల్లనే వేల సంఖ్యలో సైనికులను కోల్పోయామని, మరింత నష్టం కలుగకుండా ఉండేందుకే తాము ఉక్రెయిన్‌నుంచి ఉపసంహరిస్తామని ఒకదశలో పుతిన్‌ను కూడా హెచ్చరించారు. తిరుగుబాటు నేతపై రష్యా ఎఫ్ఎస్‌బి సెక్యూరిటీ ప్రిగోజిన్‌ను పౌరయుద్ధాన్ని రెచ్చగొడుతున్నాడని, విద్రోహక చర్యలకింద కేసునమోదుచేసి వెంటనే ఆతడిని అరెస్టుచేయాలని ఆదేశాలు జారీచేసింది. మరోవైపు రష్యా రక్షణ దళాలు కూడాప్రిగోజిన్ మాటలు పట్టించుకోవద్దని, వాగ్నార్ విధులు కొనసాగించాలని ప్రోత్సహిస్తోంది. వారి భద్రతకు మాదే హామీ అని చెపుతోంది. గడచిన 16 నెలలుగా ఉక్రెయిన్‌పై నిర్వహించిన రష్యా దండయాత్రలో వాగ్నార్ కీలకపాత్రపోషించింది. అనేక నగరాలను స్వాధీనంచేసుకోవడంలో రష్యాసేనలకు సహకరించింది. మొత్తం 25వేలమంది ఉన్నామని, మరో 25 వేలమందివరకూ పోరాటంచేస్తారని, అందరూ కూడా అవసరమైతే రష్యాప్రజలకోసం చనిపోతామంటూ టెలిగ్రామ్ సందేశం ఇచ్చాడు. ఉక్రెయిన్‌లోని తమసేనలపై నిర్వహించిన క్షిపణి దాడులవల్ల వందలాదిమందిచనిపోయారన్నారు. పిఎంసి వాగ్నార్ కమాండర్ల మండలి వెంటనే రష్యా సైనికమండలిని రద్దుచేయాలని నిర్ణయించి వెంటనే తిరుగుబాటుకు దిగుతున్నట్లుప్రకటించింది. ఈ అరాచరకానికి ఒక ముగింపు పలకాలని చెపుతున్నారు. రోస్తోవ్‌నగరాన్ని స్వాధీనంచేసుకున్న వాగ్నార్‌సేనలు ఇపుడు మాస్కోవైపు దూకుడుగా పోతున్నాయి. పరిస్థితిని గమనించిన రష్యాసేనలు రంగంలోకి దిగాయి. వీధుల్లో సైనిక వాహనాలు గస్తీతిరుగుతున్నాయి. అవసరమైతే బాంబులువేసి అయినా వాగ్నార్‌ను దారికితీసుకురావాలని రష్యా చూస్తోంది. సాయుధతిరుగుబాటుకు కుట్రపన్నారన్న అభియోగంపై ప్రిగోజిన్‌పై కేసునమోదుచేసి అరెస్టుకు ఆదేశాలు జారీచేసారు. ప్రస్తుతం రష్యాలోజరుగుతున్న పరిస్థితులపై నాటో దేశాలు బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, అమెరికా దేశాలు నిశితంగాపరిశీలిస్తున్నాయి.



## డాక్టర్ చలపతిరావుకు జాతీయ అవార్డు

**అంబాజీపేట,జూన్ 24, ప్రభాతవార్త** కొబ్బరి పంటనాశించిన తెల్లదోమ (రూగోస్ వైట్ ఫ్లై) నియంత్రణపై సమర్పించిన జీవ నియంత్రణ పరిశోధనా వ్యాసానికి కీటక విబాగ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.బి.వి.చలపతిరావుకు జాతీయ అవార్డు లబించింది.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధనా కేంద్రంలో కీటక విబాగ సీనియర్ శాస్త్రవేత్తగా ఎన్నో పరిశోధనలు చేసారని కేంద్రం అధిపతి డాక్టర్ బి.శ్రీనివాసులు తెలిపారు.ఈ నెల 22,23,24 తేదీలలో ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ న్యూఢిల్లీ ఆద్వర్యంలో బెంగుళూరులోని యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్‌స్‌లో జరిగిన జాతీయ సమావేశంలో డాక్టర్ చలపతిరావు పాల్గొన్నారని డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు.ఈ అవార్డును ఐఎస్ఎస్ఈ అద్యక్షులు డాక్టర్ ఇ.ఎస్.గౌతమ్,యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.సురేషాల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారని శ్రీనివాసులు తెలిపారు.

## న్యూఢిల్లీలో జాతీయస్థాయిలో విజయఘంకా మోగించిన జగ్గయ్యపేట స్విమ్మర్లకు ఘన సన్మానం

**జగ్గయ్యపేట, జూన్ 24, ప్రభాతవార్త :** దేశ రాజధాని న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ ఎస్‌బికెఎఫ్ 8వ జాతీయ ఈతల పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్లు విజయఢంకా మోగించి జగ్గయ్యపేట ఖ్యాతిని విస్తరింపజేయటం అద్భుతమని, ఈక్రీడాకారుల స్ఫూర్తి విశ్వవ్యాప్తం అవుతుందని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో శనివారం జరిగిన అభినందన సభలో ముఖ్యఅతిధిగా విప్ ఉదయభాను, ఆత్మీయ అతిధిగా ఛైర్మన్ రాఘవేంద్ర పాల్గొన్నారు. న్యూఢిల్లీలోని డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ స్విమ్మింగ్ పూల్ కాంప్లెక్స్‌లో జరిగిన పోటీల్లో స్విమ్మర్లు 8 మంది



పురుషులు, 7గురు మహిళలు, 5గురు బాలురు, ఇరువురు బాలికలు మొత్తం 22 మంది పాల్గొని మొత్తం 59 పతకాలు సాధించారు. 36 స్వర్ణపతకాలు, 19 రజిత పతకాలు, 4 కాంశ్య పతకాలతో అత్యధిక పతకాలు సాధించిన బృందంగా రికార్డు సృష్టించారు. ఈసందర్భంగా విజేతలను ఉదయభాను, రాఘవేంద్ర పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు, లక్ష్మిలను ప్రత్యేకంగా అభినందించారు. ఉదయభాను మాట్లాడుతూ జాతీయ స్థాయిలోనే కాకుండా గత ఏడాది నేపాల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఈతల పోటీల్లో కూడా పాల్గొని పతకాలు సాధించటం జగ్గయ్యపేట ప్రాంతవాసులకు గర్వకారణమన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో అతి త్వరలో స్విమ్మింగ్‌పూల్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు విప్ ఉదయభాను ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర వెల్లడించారు. స్విమ్మింగ్‌పూల్‌కు నీటిని అందించే బోరు పంపును ఏర్పాటు చేస్తున్నామన్నారు. నీటి సౌలభ్యంలోని లోపం వలననే ప్రారంభించిన అనంతరం వినియోగంలో జాప్యం వాటిల్లిందని, ఈసమస్య కూడా అతి శీఘ్నంగా పరిష్కరిస్తున్నామని అన్నారు.

## బసవ తారకరామ క్రియేషన్స్ 'బ్రీత్'

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, నందమూరి తారక రామారావు పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ, బసవతారక రామ క్రియేషన్స్ పేరుతో నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి, తొలి చిత్రంగా తన తనయుడు చైతన్యకృష్ణను హీరోగా పరిచయంచేస్తూ ఎమోషనల్ థ్రిల్లర్ 'బ్రీత్' చిత్రాన్ని నిర్మిస్తునానరు.. ఈచిత్రానికి వంశీ ఆకెళ్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం టీజర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. టీజర్ లాంచ్ వేడుకలో నిర్మాత నందమూరి జయకృష్ణ మాట్లాడుతూ, బ్రీత్ ఎమోషనల్ థ్రిల్లర్ అన్నారు.. అన్నివర్గాల వారిని అలరించేలా ఉంటుందన్నారు. ఈసినిమాకు పనిచేసిన అందరికీ కృతజ్ఞతలు అన్నారు. మా అమ్మానాన్నల పేరుతో బసవతారక రామ క్రియేషన్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ఈచిత్రాన్నిమా అమ్మానాన్నలకు అంకితం చేస్తున్నానని అన్నారు.. నాన్నగారి



శతజయంతి ఉత్సవాలు సందర్భంగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. హీరో చైతన్యకృష్ణ మాట్లాడుతూ, వంశీ కృష్ణ ఆకెళ్ల గారు చక్కనికథ, కథనంతో ఈచిత్రాన్ని మలిచారని అన్నారు. ప్రతిపాత్ర , సన్నివేశం అర్ధవంతంగా ఉంటుందన్నారు. నా తొలి చిత్రానికి ఆయన దర్శకత్వంలో పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమాతో నాకు ఆయన బ్రీత్ ఇచ్చారనానరు..హీరోయిన్ వైదిక అద్భుతంగా నటించిందని అన్నారు. ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇవాళ నేను మీ ముందుకు వచ్చానంటే దానికి కారణం మా నాన్న గారు, తాతగారు, నానమ్మ అన్నారు. అందరి ఆశీస్సులతోపరిచయం అవుతున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు వంశీ కృష్ణ ఆకెళ్ల మాట్లాడుతూ, మా నిర్మాత జయకృష్ణ, హీరో చైతన్య కృష్ణలకు జీవితాంతం రుణపడిఉంటానన్నారు. ఇంత మంచి థ్రిల్లర్‌ను చేసే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అన్నారు. కమర్షియల్ ఎలిమెంట్స్ కూడిన యూనిక్ థ్రిల్లర్ అన్నారు.. టీం అంతా హార్డ్‌వర్క్‌చేసిందని, ఈచిత్రం కచ్చితంగా ప్రామిసింగ్ మూవీ అవుతుందని అన్నారు.

## సురేష్‌బాబుచే 'హర్' రిలీజ్ డేట్ పోస్టర్




చిలసౌ మూవీతో రుహాని శర్మ టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. ఆసినిమాతో క్లాస్ ప్రేక్షకులను కట్టిపడేసింది.. మాస్ ఆడియెన్స్‌ను మెప్పించే చిత్రాలను సైతం చేశారు. ఇపుడు రుహానిశర్మ కొత్త జానర్‌ను ఎంచుకున్నారు. కెరీర్ పరంగా వైవిధ్యమైన కథలను ఎంచుకుంటున్న ఈ బ్యూటీ ఇపుడు హర్ అనే డిఫరెంట్ కాన్సెప్ట్ లేడీ ఓరియెంటెడ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. పోలీసు ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో తెరకెక్కిన ఈసినిమాకు శ్రీధర్ స్వరామన్ దర్శకత్వం వహించారు. డబుల్ ఆఫ్ మీడియాస్‌సంస్థ ఫస్ట్ ప్రొడక్షన్‌గా ఈసినిమాను రఘు సంకురాత్రి, దీపా సంకురాత్రి నిర్మించారు. ఈచిత్రంలో వికాస్ వశిష్ట, ప్రదీప్ చంద్ర, జీవన్ కుమార్, అభిగ్న, సంజయ్ స్వరూప్, బెనర్జీ, రవివర్మ ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. ఇప్పటికే పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకున్న ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది.. హర్ ఫైనల్‌కాపీ చూసిన సురేష్ ప్రొడక్షన్స్ సంస్థ ఈచిత్రానిన థియేటర్లలో విడుదల చేయబోతోంది.. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మేకర్స్ ఇదివరకే ఇచ్చారు. ఈసినిమాకు టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ అయిన సురేష్ ప్రొడక్షన్స్ సపోర్ట్ లభించటమే తమ విజయానికి తొలిమెట్టు అని దర్శక,నిర్మాతలు తెలిపారు.. తాజాగా ఈసినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను నిర్మాత డి.సురేష్‌బాబు రిలీజ్ చేశారు. అనంతరం యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. సురేష్ ప్రొడక్షన్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ద్వారా ఈసినిమా జూలై 21న థియేటర్లలోకి రాబోతోంది..

## పాన్‌ఇండియా స్థాయిలో 'ఓసాథియా'



ప్రేమ కథల్లో కొత్త కోణం తీసుకుని నేటితరం ఆడియెన్స్ కనెక్ట్ అయ్యేలా సరికొత్త ప్రేమకథగా రూపొందిన చిత్రం ఓ సాథియా.. ఆర్యన్ గౌరా, మిస్టీ చక్రవర్తి జంటగా నటించారు. ఈ చిత్రాన్ని తన్వికా–అశ్వికా క్రియేషన్స్ పతాకంపై తెరకెక్కించారు.. ఈ మూవీతో దివ్య భావన దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. చందన కట్టా, సుభాష్‌కట్టా నిర్మాతలుగా వ్యవహరి స్తున్నారు. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం జూలై 21న పాన్‌ఇండియా స్థాయిలో భారీగా విడుదల కానుందని తెలిపారు. ఈచిత్ర విడుదల తేదీ ప్రకటించిన తర్వాత నిర్మాత సుభాష్ మాట్లాడారు. . చిన్ని సినిమా అయినా పెద్ద బ్యాక్‌అప్‌తో పాన్‌ఇండియా స్థాయిలో సినిమా విడుదల కావటానికి ముఖ్యకారణం యుఎఫ్‌ఓ మూవీస్ సంస్థ ఎపి, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ జి.లక్ష్మణ్ అని అన్నారు. ఈసినిమానుచూసి చాలా బాగుందన్నారు. పాన్‌ఇండియా స్థాయిలో రిలీజ్ అయ్యేందుకు తాము సపోర్ట్‌చేస్తామని ఆయన ముందుకొచ్చినట్టు తెలిపారు. ఇందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.



## నాకు హద్దుల్లేవ్, సరిహద్దుల్లేవ్..

### -'భోళాశంకర్' మెగామాస్ టీజర్ రిలీజ్

మెగాస్టార్ చిరంజీవి తన వింటేజ్, స్టైలిష్ మాస్ అవతార్‌లో కన్పించటం ఎపుడూ కనులపండువగా ఉంటుంది దర్శకుడు మెహర్‌రమేష్, మెగా మాస్ యాక్షన్‌ఎంటర్‌టైనర్ భోళాశంకర్ లోమెగాస్టార్ చిరంజీవిని పవర్‌ప్యాక్డ్ రోల్‌లో ప్రజెంట్ చేస్తున్నారు.. ఈసినిమా టీజర్‌ను శనివారం లాంచ్ చేశారు.. 33 మందిని దారుణంగా చంపిన వ్యక్తి కోసం కోల్‌కతా పోలీసులు వెతుకుతున్నారని చెప్పే వాయిస్ ఓవర్‌తో టీజర్‌ప్రారంభమవుతుంది.. చిరంజీవి ఇంట్రడక్షన్ సీక్వెన్స్‌లో తన స్వాగ్, స్టయిల్‌తో అదరగొట్టారు. డెన్‌లో గూండాలను చితకొట్టి, షికార్ కొచ్చిన షేర్‌ని బే..అని చెప్పిన డైలాగ్‌పవర్‌ఫుల్‌గా పేలింది.. 'ఈ స్టేట్ డివైడ్ అయినా అందరూ నావాళ్లే..అన్ని ఏరియాలు అప్నా హై... నాకు హద్దుల్లేవ్, సరిహద్దుల్లేవ్.. 11 ఆగస్టు దేఖ్‌లేంగే..



అంటూ మెగాస్టార్ చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను అలరించింది. టీజర్ లాంచ్ ఈవెంట్ లో దర్శకుడు మెహర్‌రమేష్ మాట్లాడారు.. మెగాస్టార్ గారిలో మనకు నచ్చే అంశాలన్నీ ఈసినిమాలో ఉంటాయన్నారు.. అభిమానులను, ప్రేక్షకులను అందరినీ ఈ సినిమా అలరిస్తుందని అన్నారు. అన్నయ్య సంక్రాతికి వాల్తేరు వీరయ్యగా వచ్చారని, ఆగస్టు 11న మనం మళ్లీ మెగా ఫెస్టివల్ చేసుకుంటామనానరు. ఈసినిమా విడుదలలే మనకు పండుగ అన్నారు. నిర్మాత అనిల్ సుంకరగారితో పాటు అందరం మెగాస్టార్ గారికి ఒక బ్లాక్‌బస్టర్ ఇవ్వాలని ప్రేమతో కష్టపడ్డామన్నారు.. ప్రేక్షకులను అభిమానులను అలరించాలని చిరంజీవిగారు అహర్నిశలు కష్టపడుతున్నారని, ఆయన వేగాన్ని అందుకోవటం మనకి కష్టం అన్నారు. ఆగస్టు11న థియేటర్లలో కలుద్దాం అని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ, టీజర్ అదిరిపోయిందన్నారు. సినిమా దీనికి మించి ఉంటుందన్నారు. చిరంజీవిగారి కెరీర్‌లో ఈచిత్రం నెంబర్1 అవుతుందని బలంగా నమ్ముతున్నానని అన్నారు.మార్తాండ కె.వెంకటేష్, డిఓపీ డడ్లీ మాట్లాడారు. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మెగా మాసివ్ యాక్షన్‌ఎంటర్‌టైనర్ చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది.. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. భోళాశంకర్ చిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా థియేట్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది.



## 'వావ్'అంటూ పోస్ట్‌లు

అందాల భామ రకుల్‌ప్రీత్ సింగ్.. తెలుగులో 'కెరటం' మూవీతో అడుగు పెట్టినప్పటికీ, 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' ఇండస్ట్రీలో టర్న్ తీసుకుంది.. ఈసినిమా విజయం కావటంతో వరుస ఆఫర్లు ఆమె ఇంటి తలుపులు తట్టాయి.. దీంతో ఈ భామస్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఏకంగా నాలుగైదేళ్లపాటు తిరుగులేని స్టార్‌భామగా చాలా బిజీ కెరీన్‌ను కొనసాగించింది..అంతేకాదు బాలీవుడ్‌లోసైతం ఎంట్రీ ఇచ్చింది.. అక్కడ కూడ వరుస చాన్సులు దక్కాయి.. హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో అభిమానులతో నిత్యం టచ్‌లోనే ఉంటుంది.. అందాల ఆరబోత ఫొటోలు, వీడియోలను రెగ్యులర్‌గాషేర్ చేస్తుందనే సంగతి తెలిసిందే..తాజాగా మరోసారి కొన్ని ఫొటోలను షేర్ చేసి ఆకట్టుకుంటోంది.. ఈ ఫొటోలను వీక్షించిన నెటిజన్లు పలు కామెంట్లు చేస్తున్నారు. ఈ సూపర్ హిట్ పిక్స్ సూపర్‌అంటూ తమ అభిమాన హీరోయిన్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఫుల్‌డ్రెస్‌లో కన్పించినప్పటికీ 'వావ్' అంటూ తెగ లైక్స్ పెడుతున్నారు.

## ఘనంగా 'తొలిప్రేమ' రీరిలీజ్ ట్రైలర్ వేడుక

### ఈ ఒక్క సినిమా నా జీవితాన్ని మార్చేసింది:దర్శకుడు కరుణాకరన్

తెలుగు సినీ పరిశ్రమలో క్లాసిక్ హీరోగా నిలిచిన ప్రేమకథా చిత్రాల్లో 'తొలిప్రేమ' ఒకటి. పవర్ స్టార్ పవన్‌కల్యాణ్ , కీర్తిరెడ్డి జంటగా నటించారు. ఈచిత్రానికి ఎ.కరుణాకరన్ దర్శకుడు.. ఎస్ఎస్‌సి ఆర్ట్స్ పతాకంపై జివిజి రాజు నిర్మించారు. 1998 జూలైలో విడుదలై ఘన విజయం సాధించింది.. ఓ మధ్యతరగతి యువకుడి తొలిప్రేమ కథగా తెరకెక్కిన ఈచిత్రం యువతను కట్టిపడేసింది.. ప్రేమ సన్నివేశాలు హాస్య సన్నివేశాలు, దేవా సంగీతం మళ్లీ మళ్లీ చూసేలా చేశాయి.. ఇపుడు ఈసినిమాను మళ్లీ వెండితెరపై చూసే అద్భుతమైన అవకాశం కలి ్పంచారు.. తొలిప్రేమ విడుదలై ఈ ఏడాదితో 25 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా 4కెలోవిడుదల చేస్తున్నారు. శ్రీ మాతా క్రియేషన్స్ విడు దల చేస్తున్న ఈచిత్రం జూన్ 30న 300కిపైగా థియేటర్లలో భారీగా



విడుదల కానుంది.. ఈనేపథ్యంలో తాజాగా ఈ మూవీ రీరిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. ట్రైలర్ వేడుక శనివారం ఉదయం రామానాయుడుస్టూడియోస్‌లోజరిగింది.. యూనిట్‌తోపాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.. ప్రముఖ నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, తొలిప్రేమ అనేది ఒక గొప్ప జ్ఞాపకం అన్నారు. ఇందులో భాగమైన పవన్‌కల్యాణ్‌గారికి , కరుణాకరన్ గారికి, జివిజి రాజుగారికి అందరికీ మర్చిపోలేని జ్ఞాపకం అన్నారు. ఈచిత్రం నా సినీ ప్రయాణంలో తొలిప్రేమకి అంటూ ఓ ప్రత్యేక పేజీ ఉంటుందన్నారు. డిస్ట్రిబ్యూటర్‌గా అపుడప్పుడే నా ప్రయాణం మొదలైందని గుర్తుచేసుకున్నారు. ఈ రోజు ఇంతలా ఉన్నానంటే నాకు అడుగులు నేర్పించిన సినిమా తొలిప్రేమ అన్నారు. అలాంటి తొలిప్రేమలో నేను భాగమైనందుకు ఎప్పటికీ గర్వపడతానని అన్నారు. దర్శకుడు కరుణాకరన్ మాట్లాడూత, నా కథ అనేది కళ్యాణ్‌గారి చేతిలో పడింది.. అందువల్లే ఇంత పెద్దహిట్ అయ్యింద న్నారు. నిర్మాత జీవిజి రాజుగారికి కృతజ్ఞతలు అన్నారు. ఈసినిమా చేయటం నా అదృష్టమని, ఈసినిమా గురించి మాట్లాడుతుంటే భావోద్వేగానికి లోనవుతున్నానని అన్నారు. ఈ ఒక్క చిత్రం నా జీవితాన్ని మార్చేసిందన్నారు. అన్నయ్య పవన్‌కల్యాణ్ వల్లే ఇంత పెద్దహిట్ ఇవ్వటం జరిగిందన్నారు. అన్నయ్యకు ఎప్పటికీ కృతజ్ఞుడినై ఉంటానన్నారు. చిత్ర నిర్మాత జివిజి రాజు మాట్లాడుతూ, తొలి ప్రేమ విడుదలై 25 ఏళ్లు అవుతోందనానరు.. చాలా మంది ఈచిత్రంలో భాగమై ఎంతో పేరుతెచ్చు కున్నారన్నారు. తొలిప్రేమ ఎన్నో జ్ఞాపకాలు ఇచ్చిందన్నారు. ఈసినిమాను రీరిలీజ్ చేస్తున్న రఘు రాంరెడ్డి, రవికాంత్‌రెడ్డిగార్లకు ఆల్‌దిబెస్ట్ అన్నారు. కార్యక్రమంలో ఆర్ట్ డైరెక్టర్ ఆనందసాయి, నటి వాసుకి, ప్రముఖ నిర్మాత వివేక్ కూచిభొట్ల తదితరులు మాట్లాడారు

**జనసేన రైతుభరోసా యాత్రకు విరాళం:** శ్రీమాతా క్రియేషన్స్ నిర్మాతలు రఘురాంరెడ్డి, రవికాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఈసినిమాను రీరిఈలజ్ చేయటానికి కారణం, అభిమానిగా ఈసినిమాను విడుదల చేయాలని భావించామని, ఈసినిమాను రీరిలీజ్ చేసే అవకాశాన్ని కల్పించిన రాజుగారికి ధన్యవాదాలు అన్నారు. జూన్30న భారీగా రీరిలీజ్ చేస్తున్నామని, ఈసినిమా ద్వారా వచ్చేఆదాయంలో కొంత మొత్తాన్ని పవన్‌కల్యాణ్‌గారి జనసేన రైతుభరోసా యాత్రకు విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు

## 'నిదురించు జహాపన' మోషన్ పోస్టర్

పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు ఆనంద్‌వర్ధన్ హీరోగా పరిచయం అవుతున్నారు.. ఆనంద్ వర్ధన్ హీరోగా ప్రసన్నకుమార్ దేవరపల్లి దర్శకత్వంలో ఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీజ మూవీ మేకర్స్ బ్యానర్లపై సామ్‌జి., వంశీ కృష్ణ వర్మ ఓయూనిక్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'నిదురించు జహాపన' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను లాక్ చేశారు. ఈ సందర్భంగా మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. సముద్రతీరంలో హీరో మంచంపై నిద్రపోతుం డగా, చాలా ప్రశాంతంగా ఉన్న ఇతని జీవితంలోకి ఒకరోజు నిద్రముంచుకొచ్చింది నాయన.. అనే వాయిస్ విన్పిస్తూ వచ్చింది నిదరే అయినా అది ప్రమాదకరం అనే అర్థం డేంజర్



బోర్డ్ చూపించటం క్యూరియాసిటీని పెంచింది. ఈసందర్భంగా మీడియాతో ఆనంద్ వర్ధన్ మాట్లాడారు. చైల్డ్ ఆర్టిస్టుగా పలు చిత్రాలు చేశానని ఇపుడు ఈచిత్రంలో హీరోగా చేస్తున్నానని అన్నారు. ఈసినిమా కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశామన్నారు. ఇది గ్రేట్ జర్నీ అన్నారు. అనూప్ రూబెన్స్‌గారు మంచిసంగీతం అందించారని తెలిపారు. జీవితాంతం సినిమాల్లో ఉంటానని, సినిమా నా ప్రాణం అన్నారు. అందరినీఅలరించటానికి కృషిచేస్తానన్నారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, ఈసినిమాలో మా హీరో 6నెలలుగా కంటిన్యూగా నిద్రపోతూ ఉంటాడని అన్నారు. అందుకే ఈ టైటిల్ పెట్టామని తెలిపారు. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా నిర్మించారని అన్నారు.అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ, దర్శకుడు ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారనానరు. కథ చాలా నచ్చిందనానరు. పాటలన్నీ బాగా వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో రోష్మి సాహోత, నవమి గయాక్ తదితరులు మాట్లాడారు.

## ఆసక్తికర సన్నివేశాలతో 'పరమపద సోపానం' టీజర్

మాఫియా అక్రమాల నేపథ్యంలో ఎస్ఎస్ మీడియా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రం పరమపద సోపానం.. గుడిమిట్ల సువర్ణలత సమర్పణలో తెరకెక్కుతున్న ఈచిత్రంలో అర్జున్ అంబటి హీరోగా నటిస్తున్నారు. జెన్నిఫర్ హీరోయిన్‌గా నటిస్తోంది. కొన్ని నెలలుగా షూటింగ్ జరుపుకుంటున్న ఈచిత్రానికి సంబంధించి టీజర్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఆయువు కోసం అరువులు చాస్తూ నోరు తెరిచిన కాల సర్పం కంట పడకుండా ఎగిరిపోవాలి.. అనే డైలాగ్‌తో ప్రారంభమైన టీజర్‌లో ఆసక్తికర ఎలిమెంట్స్ చూపించారు. సినిమా సోల్ తెలిసేలా యాక్షన్ సన్ని వేశాలతోకట్ చేసి కథపై క్యూరియాసిటీని పెంచారు. టీజర్‌లో విన్పించిన ఒకటిరెండు డైలాగులు , బ్యాగ్రౌండ్ సోకర్ హైలెట్‌గా నిలిచాయి.. పోలీసు ఇన్వెస్టిగేషన్,మాఫియా ప్రధానంగా ఈ మూవీ రూపొందుతోందని తెలిపారు. అజయ్ రత్నం, పిల్లా ప్రసాద్, అనంత్, చింటూ, బాషా, సంతోష్, నమిత తదితరులు నటించారు.. అతిత్వరలో రిలీజ్ డేట్, ఇతర వివరాలను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.



## మట్టి నుంచి పుట్టిన 'భీమదేవరపల్లి బ్రాంచి'

ఎబి సినిమాస్, నిహాల్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రమేష్ చెప్పాల రచన, దర్శకత్వంలోడాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్ ,రాజా నరేందర్ చెట్లపెల్లి నిర్మించినచిత్రం భీమదేవరపల్లి బ్రాంచి... ఈచిత్రంలో బలగం ఫేమ్ సుధాకర్‌రెడ్డి, అంజి వల్గమాన్, సాయి ప్రసన్న, అభి, రూప ప్రధానపాత్రల్లో నటించారు. గ్రామీణ నేపథ్యంలో అత్యంత సహజమైన పాత్రలతో నవ్విస్తూనే భావోద్వేగానికి గురిచేసేలా రూపొందిన ఈచిత్రం ఈనెల 23న విడుదలైంది.. తొలి ఆట నుంచే ఆర్గానిక్ హిట్ టాక్‌ను అందుకుంది. ఈసందర్భంగా శనివారం ప్రసాద్ ల్యాబ్స్‌లో సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు. తెలంగాణ బిసి కార్పొరేషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ప్రముఖ దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వకుళాభరణం మాట్లాడుతూ, ఇటీవలే బలగం అనే



సినిమా తెలంగాణ పల్లె జీవితాలను చాలా సహజంగా చూపి సక్సెస్ అందుకుం దన్నారు. అదేకోవలో ఇపుడు ఈ భీమదేవరపల్లి బ్రాంచి కూడ విజయవంతం కావటం సంతోషంగా ఉందన్నారు. ఇందులో పల్లె ప్రజల జీవితాలను, వారి జీవన చిత్రాన్నిచాలా సహజంగా చూపించిన దర్శకుడు రమేష్ చెప్పాలకు అభినందనలు అన్నారు.. ప్రజల ఆశలను అడ్డుపెట్టుకుని రాజకీయ పార్టీలు కొన్ని సంస్థలు చేస్తున్న దురాగతాలను ఇందులో ధైర్యంగాచూపించారన్నారు. ఇంత మంచి సినిమాను నిర్మించిన నిర్మాత కీర్తిలత గౌడ్ మా గ్రామానికి చెందిన అమ్మాయి కావటం నాకు మరింత సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ యాస, భాష, సంస్కృతి, ఔన్నత్యం, ఔచిత్యం, సంప్రదాయాలకు పెద్దపీట వేసిన ఇలాంటి సినిమాలను ప్రజలకు తప్పకుండా ప్రోత్సహించాలన్నారు.. ఈచిత్రం ఇప్పటికే మంచి విజయం సాధించిందని, ఇది మరింత సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నా నని అన్నారు. కార్యక్రమంలో తమ్మారెడ్డి భరద్వాజ, నిర్మాతలురాజా నరేందర్ చెట్లపెల్లి, డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, దర్శకుడు రమేష్ చెప్పాల, అంజి వల్గమాన్ , సుధాకర్‌రెడ్డి, సంగీత దర్శకుడు చరణ్ అర్జున్, హీరో అభిరామ్‌తోపాటు యూనిట్ సభ్యులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.



# వర్షాకాలంలో తినాల్సిన పండ్లు..

వర్షాకాలంలో వచ్చే వ్యాధుల్ని ఎదుర్కొనేందుకు వ్యాధి నిరోధక శక్తిని పెంచే కొన్ని ప్రత్యేక పండ్లు తినాలి. చాలా మంది వర్షాకాలం వచ్చిందంటే చాల గరం గరం సమోస, మిర్చి బజ్జీలు లాగించాలి అనిపిస్తుంది. అయితే వర్షాకాల సీజన్‌లో రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు కొన్ని ప్రత్యేక పండ్లు తినాలి వర్షాకాలంలో వచ్చే వ్యాధులను దూరంగా ఉంచేందుకు మనకు అందుబాటులో ఉండే ఈ పండ్లు దోహదపడుతాయి

**నేరేడు :** వర్షాకాలంలో ఎక్కువగా దొరికేవి నేరేడు పండ్లు. నేరేడును పండ్లలో రాజు అని కూడా అంటారు. ఇందులో కేలోరీలు తక్కువగా ఉంటాయి. ఇనుము, ఫోలేట్, పొటాషియం విటమిన్లు అధికంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు నేరేడును తీసుకోవాలి. అజీర్తి సమస్యను ఇవి తగ్గిస్తాయి.

**దానిమ్మ :** రోగనిరోధక శక్తి పెంచడంలో దానిమ్మ కీలక పాత్ర పోషిస్తుంది. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ రోజూ ఓ పండు తింటే ఆరోగ్యంగా ఉంటారు.

**యాపిల్:** వర్షాకాలంలో జీవక్రియల రేటు కాస్త నిదానంగా ఉంటుంది. దీంతో శరీరం కూడా చురుగ్గా ఉండదు. కావున యాపిల్ ముక్కలు తింటే ఆరోగ్యంగా, చురుగ్గా కూడా ఉంటాం.

**అరటి :** అరటిలో విటమిన్లూ, మినరల్స్ అధికంగా ఉంటాయి. జీర్ణ వ్యవస్థను శుభ్రం చేసే శక్తి అరటికి ఉంది. అజీర్తి సమస్య ఉండదు. పిల్లలకు రోజూ ఓ పండు తినిపించాలి. దీంతో శరీరానికి శక్తి అందడమే కాదు. పొట్ట నిండిన భావన కూడా కలుగుతుంది.

**బొప్పాయి:** విటమిన్ 'సి' అధికంగా లభించే బొప్పాయి కూడా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వానాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలను దూరం చేస్తుంది. ఇందులో పీచు ఎక్కువ. అయితే బొప్పాయిని మితంగా తీసుకుంటేనే మంచిది. ❑

# సెకండ్ ఇన్నింగ్‌లో పెద్ద వ్యాపారం..

అరవయ్యేళ్లు వచ్చాయంటే ఇంకేముందిలే జీవితం అయిపోయింది అనుకుంటారు చాలా మంది. కానీ 67 ఏళ్ల వయసులో ఉత్సాహానికి చిరునామాగా ఉన్నారామె. మూడు దశాబ్దాలకు పైగా టీచర్‌గా చేసి రిటైరైన అనిసా బిలాల్‌కృష్ణా రామా అంటూ కాలక్షేపం చేద్దామనుకోలేదు. సెకండ్ ఇన్నింగ్‌లో పెద్ద వ్యాపారమే ఆరంభించి, విజయవంతంగా దూసుకుపోతున్నారు. ఆ స్ఫూర్తి ప్రయాణం ఆవిడ మాటల్లోనే..



ప్రభుత్వ పాఠశాలలో 32 ఏళ్లు టీచరుగా చేసి రిటైరయ్యా. ఖాళీగా ఉండటం నచ్చక ఏదైనా చేయాలి. అది నాకు, ఇతరులకూ కూడా మేలు చేసేదై ఉండాలి అనుకున్నప్పుడు.. కశ్మీరీ ఆహార ఉత్పత్తుల ఆలోచన వచ్చిందావిడకు. రిటైర్మెంట్ సొమ్మును, దాచుకున్న ధనాన్ని పెట్టుబడిగా పెట్టి బాదం, వాల్‌నట్స్, తేనె, కుంకుమ పువ్వు, జీడిపప్పులతో 2021లో వ్యాపారం ఆరంభించారు. వాటి నాణ్యత కనిపెట్టే కనీస జ్ఞానం కూడా అప్పట్లో లేదు. నా తపన, అంకితభావాలే అన్నీ నేర్పించాయి. 'వైల్డ్ వ్యాలీ ఫుడ్స్' పేరుతో ఇన్‌స్టాగ్రామ్ పేజి ప్రారంభించాను. రెండేళ్లు కష్టపడితే 7.5 వేల మంది ఫాలోయర్లు వచ్చారు. ఆ కొండా కొనల్లో రైతులను కలుస్తూ రసాయనాల వాడకంపై అవగాహన కల్పించేదాన్ని. కుంకుమ పూలు, పుల్వామా, జీలకర్ర కోసం కార్గిల్, నేరేడుపండ్లకు లాద్దాఖ్, పుట్టగొడుగుల కోసంకశ్మీర్ ఇలా అత్యుత్తమమైనవి ఎక్కడ దొరికితే అక్కడికి వెళ్లేదాన్ని ఎక్కువ ఆర్డర్లు ఇన్‌స్టాగ్రామ్ నుంచి తర్వాత వాట్సప్, ఫేస్‌బుక్‌ల నుంచి వస్తున్నాయి. కశ్మీరు వాతావరణం గురించి చెప్పేదేముంది? ఈ లోయల్లో తేనె, కుంకుమ పువ్వు, అడవి పుట్టగొడులు, ఎండు కూరగాయలు, తాజాపండ్లు, సోయాబీన్స్, అలసందలు లాంటివన్నీ సేంద్రియ ఎరువులతో పండిస్తారు. వీటికి ఎరువులు వాడకపోవడమే కాదు. సూర్యరశ్మిలోనే ఎండబెడతాం. అందుకే ఆ రుచీ, పరిమళం వేరేవాటికి రాదు. ఇక్కడి 'గుచ్చి' మాష్రూమ్స్ మహా అరుదైనవి. అవి కుళ్లిపోతున్న కలపపై పెరుగుతాయి. వాటిల్లో ఐరన్, కాపర్, డి-విటమిన్ ఉంటాయి. వీటి ధర వందగ్రాములేరూ. 2.5వేలు ఉంటుంది. ఇవి ఒక్కో రైతు వద్ద కిలో, కిలోన్నర కంటే దొరకవు. ఇక్కడి పర్వతవెల్లుల్లి సాధారణ వాటి కంటే ఏడింతలు మెరుగైంది. కొండవాలులోని కొన్ని పంటలకు పరికరాలు ఉపకరించవు. చేతులే సాధనాలు. ఇంత క్లిష్టం కనుక ఖరీదూ ఎక్కువే. కశ్మీరీ ఎర్రబియ్యం పాకిస్థాన్ సరిహద్దులోని భారతదేశపు చివరి ఊరుగా పిలుచుకునే తంగ్ధర్‌లో పండుతాయి. రుచీ, ఆరోగ్యం కూడా. తేనెలో నానబెట్టిన డ్రైఫూట్స్, ఎండిన గులాబిరేకలు, ఎండు సీమదానిమ్మ, బీన్స్ రకాలు, ఎండు ద్రాక్ష,మష్రూమ్ ఖర్జూర, బెర్రీపళ్లు, బాదం నూనె, నేరేడు నూనె, మిర్చి రకాలు, ఎండబెట్టిన కూరగాయలు కూడా సరఫరా చేస్తున్నా. ముందు అనుకున్నదానికంటే వ్యాపారం బ్రహ్మాండంగా సాగుతోంది. రైతుల సహకారం వల్లే ఇదంతా సాధ్యమైంది. ప్రతి దశలోనూ పరిశుభ్రత పాటిస్తాం. స్టీలు, గాజు జార్లలో భద్రపరుస్తాం. కానుకగా ఇచ్చేవారి కోసం అందమైన గిఫ్ట్ బాక్సులు, బాస్కెట్లను కశ్మీరీ కళాకారులు వద్ద కొంటాను. సంచుల్లాంటివన్నీ పర్యావరణ హితమైనవే ఉపయోగిస్తా. కాశ్మీర్‌లో దొరికే మరెన్నో కూరగాయలను, ఇక్కడి మసాలాల ఘుమఘుమలనూ ప్రపంచానికి పరిచయం చేయాలనుకుంటున్నా. కాలం వృథా చేయడం కంటే నలుగురికి మేలుచేసే పనిలో ఆనందం ఉంటుంది కదా. నా వల్ల స్థానికులకు ఉపాధి దొరకడం, కొనుగోలుదారులు సంతృప్తి వ్యక్తం చేయడం సంతోషాన్ని కలిగిస్తుంది' అంటున్న అనిసా బిలాల్. ఆశయాలను నెరవేర్చుకోవడానికి వయసు ఎన్నడూ అడ్డంకి కాదని చాటిచెప్పారు. ❑



## చెలి చిట్కా

బాదంపొడిలో కొద్దిగా ఆముదం కలిపి ముఖానికి రాసుకొని మర్దన చేస్తే మర్నాటికి చర్మం తాజాగా మారుతుంది. పిగ్మెంటేషన్ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. ❑

# ఉంగరాల జుట్టు సంరక్షణ కోసం ..

కొంత మంది అమ్మాయిల ముఖానికి అందాన్నిచ్చేవి ఉంగరాల జుట్టే అంటారు. అయితే శిరోజాలు రాలే సమస్య మొదలవడంతో తన జుట్టునెలా సంరక్షించు కోవాలో తెలియడంలేదామెకు. ఈ తరహా జుట్టును కాపాడుకోవడంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి అంటున్నారు సౌందర్య నిపుణులు.



ఉంగరాల జుట్టును పరిరక్షించుకోవడం కాస్త కష్టమే. ఒత్తుగా ఉండటంతో ఈ జుట్టు ఎక్కువగా చిక్కుపడుతూ ఉంటుంది. పొడిగా మారిందంటే ఈ సమస్య పెరుగుతుంది. తలస్నానం చేసేటప్పుడు షాంపూ తక్కువగా వాడాలి. లేదంటే ఇందులోని సల్ఫేట్స్ శిరోజాలను పొడి బారేలా చేస్తాయి. సహజంగానే నొక్కుల జుట్టు ఉన్నవారికి పొడిగానే అనిపిస్తుంది. ఎక్కువ షాంపూ ఈ సమస్యను ఇంకా పెంచుతుంది. మాడుకు షాంపూ ఎక్కువగా తగలకుండా శిరోజాలకు మాత్రమే వేయాలి. దువ్వెన లేదా బ్రష్‌తో కాకుండా చేతివేళ్లతోనే మృదువుగా రుద్దాలి. వేడినీటి స్నానం చేసినా, చివరిగా ఓ మగ్గు చన్నీటితో జుట్టును తడపాలి. ఇది జుట్టును బిగిసేలా కాకుండా మృదువుగా మారుస్తుంది. చివరిగా సీరం ఉపయోగిస్తే ఉంగరాల జుట్టు మరింత మృదువుగా కనిపిస్తుంది. మృదువైన వస్త్రంతో తలను తుడిచి సహజంగా ఆరేలా చూడాలి.

**నూనెతో..** మాడుకు గోరువెచ్చని కొబ్బరినూనె లేదా నువ్వుల నూనె మర్దనాతో ఈ విటమిన్, ఫాటీ యాసిడ్స్ రక్తప్రసరణను మెరుగుపరిచి కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే ఈ తరహా జుట్టు ఉన్నవారు మాడుకు మాత్రమే నూనె అంటేలా జాగ్రత్తపడాలి. లేదంటే నూనె జిడ్డు పోవడం కోసం ఎక్కువగా షాంపూ వాడాలి. దాంతో మళ్లీ పొడిబారే సమస్య ఎదురవుతుంది. ఆరకుండా.. తల స్నానం తర్వాత తడి జుట్టును దువ్వెనతో దువ్వొకూడదు. చేతి వేళ్లతో చిక్కును వీలైనంత విడదీయాలి. లేదంటే జుట్టు దెబ్బతినే ప్రమాదం ఉంది. పూర్తిగా ఆరనివ్వకుండా, అలాగే తడి ఎక్కువగా లేకుండా పెద్ద దువ్వెనతో దువ్వితే చిక్కు పోతుంది. రకరకాల హెయిర్‌స్టైల్స్ కోసం బిగుతుగా బ్యాండ్స్‌ను ఉపయోగించినా శిరోజాలు రాలే సమస్య ఎదురవుతుంది. ప్రతి సారీ డ్రయర్ వాడితే శిరోజాలు పొడిబారి, చివర్లు చిట్లిపోతాయి. మృదుత్వాన్ని కోల్పోయి సహజ అందానికి దూరమవుతాయి. తరచూ ట్రిమ్ చేయించుకోవడమూ మంచిది కాదు. ఇది శిరోజాల ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తుంది. ❑

# ఈ దుంపలో పోషకాలు ఎన్నో




తియ్యటి రుచితో.. అందుబాటు ధరలో దొరికే చిలగడదుంపల్లో పోషకాలు ఎక్కువే. వీటిని క్రమం తప్పక తింటే.. పోషకాహార లేమిని అధిగమించొచ్చు.

- చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్థులూ తీసుకోవచ్చు. ఇవి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. అంతర్గత అవయవాల వాపుని తగ్గిస్తాయి. ఫైబ్రినోజెన్ రక్తం గడ్డకట్టకుండా సాయపడుతుంది.
- ఇందులో ఉండే కెరొటినాయిడ్స్, విటమిన్ ఏ వంటివి కంటిచూపుని మెరుగు పరుస్తాయి. వ్యాధినిరోధక శక్తి పెంపొందిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి వృద్ధాప్య ఛాయల్నీ తగ్గిస్తాయి.
- ఈ దుంపల్లో మనికి అవసరమైన ఐరన్ అధికంగా ఉంటుది. ఇది శరీర కణాల సామర్థ్యాన్ని పెంచి అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరాని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయ పడతాయి. ❑

# సోయా రుచులు

ఇంట్లో ఏం లేకపోతే.. మీల్‌మేకర్లు ఉరఫ్ సోయా వడియాలు ఉంటే చాలు రుచులతో మాయాజాలం చేసేయొచ్చు. నాన్‌వెజ్ రుచిని తలపించే ఈ సోయాతో మంచూరియాలు, బిర్యానీలు చేసి ఇంట్లో మంచి మార్కులు కొట్టేయొచ్చు. పోషకాలు నిండుగా ఉండే సోయా వంటకాలివి.

## సోయా ఫ్రై



**కావాల్సినవి :** సోయాచంక్స్-రెండు కప్పులు, ఉల్లిపాయ-1, పచ్చిమిర్చి-మూడు, అల్లం, వెల్లుల్లి పేస్ట్-చెంచా, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు- చెంచా, నూనె-4 చెంచాలు, ఆవాలు-తాలింపుకోసం, కరివేపాకు రెబ్బ-ఒకటి, కారం-చెంచా, ధనియాలపొడి-2 చెంచాలు, జీలకర్రపొడి-పావు చెంచా, గరంమసాలా-అరచెంచా, పసుపు-పావుచెంచా, మిరియాలపొడి-పావుచెంచా.

**తయారీ :** కొద్దిగా ఉప్పువేసిన వేడినీళ్లలో సోయాచంక్స్‌ని పావుగంటపాటు నానబెట్టుకోవాలి. తర్వాత చంక్స్‌ని పిండి పక్కనపెట్టుకోవాలి. ఒక కడాయిలో కొద్ది నూనె వేసి వేడెక్కాక అందులో ఆవాఉ, కరివేపాకు, ఉల్లిపాయ ముక్కలు, మిర్చి వేసి ఎర్రగా వేయించుకోవాలి. అల్లం, వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చివాసన పోయేంతవరకూ వేయించుకోవాలి. సోయాచంక్స్ వేసికలిపి పావుకప్పు నీరుపోసి మూతపెట్టి ఆ నీళ్లన్నీ ఇగిరిపోనివ్వాలి. ఆ తర్వాత మసాలా పొడులన్నీ వేసుకుని మరో రెండు చెంచాల నూనె వేసుకుని మంట పెంచి చంక్స్‌ని వేయించుకోవాలి. ఆ పొడులు అందుబాటులో లేకపోతే.. చికెన్ మసాలా వేసి వేయించుకున్నా సరిపోతుంది.

## కట్‌లెట్....



**కావాల్సినవి :** మీల్‌మేకర్-కప్పు, ఉడికించిన బంగాళదుంపలు-రెండు, అల్లం-చిన్నముక్క, ఉల్లిపాయ-ఒకటి, కొత్తిమీర తరుగు-రెండు చెంచాలు, పచ్చిమిర్చి-రెండు, జీలకర్ర-చెంచా, కారం-చెంచా, గరంమసాల-అరచెంచా, ధనియాపొడి-అరచెంచా, ఆమ్‌చూర్‌పొడి- అరచెంచా, చాట్ మసాల-అరచెంచా, బ్రెడ్‌పొడి- ముప్పావు కప్పు, ఉప్పు తగినంత, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా, బైడిగ్

**తయారీ :** మీల్‌మేకర్‌ని పావుగంట పాటు వేడినీళ్లఓ నానబెట్టి.. వాటిల్లోని నీరంతా పిండేయాలి. తర్వాత వాటిని మిక్సీలో వేసి చిన్నముక్కలు చేసుకోవాలి. వీటిని ఒక పాత్రలోకి తీసుకుని ఉడికించిన బంగాళదుంపల్ని చేత్తో మెదుపుకొని వేసుకోవాలి. ఇందులోని ఉల్లిపాయముక్కలు అల్లం తురుము కొత్తిమీర తరుగు, పచ్చిమిర్చి ముక్కలు వేసుకోవాలి. తర్వాత జీలకర్ర, కారం, గరంమసాల, ధనియాల పొడి, చాట్‌మసాల, ఆమ్‌చూర్‌పొడి, తగినంత ఉప్పు వేసి ముద్దగా కలపాలి. నచ్చిన ఆకృతిలో కట్‌లెట్‌లుగా చేసి పక్కన పెట్టుకోవాలి. కార్న్‌ఫ్లోర్, మైదాలతో తగినన్ని నీళ్లు పోసి కలిపి పక్కన పెట్టుకోవాలి. బాండీలో నూనె పోసి డీప్ ఫ్రైకి తగ్గట్టుగా వేడి చేయాలి. ఇపుడు కట్‌లెట్లని మైదా మిశ్రమంలో ముంచి తర్వాత బ్రెడ్‌పొడిలో దొర్లించి నూనెలో వేయాలి. రెండు వైపులా దోరగా వేయించుకోవాలి. వీటిని గ్రీన్ చట్నీ లేదా టొమాటో సాస్‌తో సర్వ్ చేసుకోవచ్చు.

## మంచూరియా...

**కావాల్సినవి :** సోయాచంక్స్-రెండు కప్పులు, నీళ్లు-4 కప్పులు, మైదా-పావుకప్పు, మొక్కజొన్నపిండి-రెండు చెంచాలు, అల్లంవెల్లుల్లిపేస్ట్ చెంచా, ఉప్పు, మిరియాలపొడి రుచికి తగినంత, నూనె-ఒకటిన్నర కప్పు, గ్రేవీకోసం: నూనె-నాలుగు చెంచాలు, వెల్లుల్లి పలుకులు-రెండు చెంచాలు, అల్లం తురుము-చెంచా, పచ్చిమిర్చి తురుము-చెంచా, ఉల్లిపాయ ముక్కలు-అరకప్పు, క్యాప్సికమ్ ముక్కలు-అరకప్పు, వైట్ వెనిగర్-చెంచా, సోయాసాస్-చెంచా, చిల్లీసాస్-2, చెంచాలు, టామాటో సాస్-2 చెంచాలు, ఉప్పు తగినంత, నీళ్లు కప్పు, ఉల్లిపొరక ఒక కాడ.



**తయారీ :** ఒక పాన్‌లో నీళ్లు పోసుకుని కొద్దిగా ఉప్పు వేసుకుని సోయాచంక్స్ మృదువుగా అయ్యేంతవరకూ ఉడికించుకుని తర్వాత నీళ్లు వార్చి చంక్స్‌లోని నీరంత పోయేలా పిండేయాలి. ఒక పాన్‌లో కొద్దిగా నూనె పోసుకుని అందులో సోయాచంక్స్‌ని వేసి కరకరలాడేలా వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో మైదా, కార్న్‌ఫ్లోర్, ఉప్పు, మిరియాలపొడి, అల్లం, వెల్లుల్లి ఫేస్ట్, వేయించిన సోయాచంక్స్ వేసుకుని కలుపుకోవాల. వీటిన నూనెలో డీప్ ఫ్రై చేసుకుని పక్కన పెట్టుకోవాలి ఇక గ్రేవీ కోసం.. ఒక పాన్‌లో కొద్ది నూనెపోసి అందులో వెల్లుల్లి పలుకులు, అల్లం పచ్చిమిర్చి పలుకులు వేసి నిమిషం పాటు వేయించుకోవాలి. మాడిపోనివ్వద్దు. ఆ తర్వాత ఉల్లిపాయలు, క్యాప్సికమ్ ముక్కలు, వెనిగర్, సోయాసాస్, చిల్లీసాస్, టొమాటోసాస్ వేసి మరో నిమిషంపాటు వేయించాలి. ఎక్కువ సేపు వేయిస్తే ముద్ద అయిపోతాయి. ఇందులో కప్పు నీళ్లు కాస్త ఉప్పు వేసి అఇ దగ్గరకు వస్తున్నప్పుడు అందులో సోయా చంక్స వేసి రెండు నిమిషాలు ఉంచితే మంచూరియా సిద్ధం.

## సోయా రైస్




**కావల్సినవి :** మీల్‌మేకర్-కప్పు, ఉల్లిపాయలు-రెండు, నానబెట్టిన బఠానీలు-పావుకప్పు, బిర్యానీ ఆకు-ఒకటి ఉప్పు-తగినంత, పచ్చిమిర్చి, నాలుగు, జీలకర్ర-అరచెంచా, తరిగిన కొత్తిమీర-రెండు చెంచాలు, గడ్డ పెరుగు-రెండు చెంచాలు, సన్న బియ్యం-రెండు కప్పులు, టొమాటో-ఒకటి, లవంగాలు-రెండు, దాల్చినచెక్క-చిన్నది, పసుపు-పావుచెంచా, నీళ్లు నాలుగు కప్పులు, నెయ్యి-మూడు చెంచాలు, నిమ్మరసం-చెంచా.

**తయారీ :** బియ్యాన్ని 10 నిమిషాలు నీళ్లలో నానబెట్టుకోవాలి. మీల్ మేకర్లని వేడి నీళ్లలో 20 నిమిషాలు పాటు నాననివ్వాలి. స్టౌపై కుక్కర్ పెట్టి నెయ్యి వేసి వేడి చేయాలి. అందులో జీలకర్ర, లవంగాలు చెక్క వేయించాలి. తర్వాత ఉల్లిపాయ ముక్కలు, టొమాటో, పచ్చిమిర్చి ముక్కలు, బిర్యానీ ఆకు, బఠానీలు వేసి కలియబెట్టాలి. కాసేపటి తర్వాత నీళ్లు పిండేసిన మీర్ మేకర్లని కడాయిలో వేసుకోవాలి. తర్వాత పెరుగు, బియ్యం పసుపు వేసి సరిపడా నీళ్లు, ఉప్పు వేయాలి. చివర్లో నిమ్మరసం కూడా వేసి మూత పెట్టి మూడు విజిల్స్ రానివ్వాలి. దాన్ని మరో గిన్నెలోకి తీసుకొని కొత్తిమీర చల్లుకుంటే వేడి వేడి మీల్ మేకర్ రైస్ రెడీ. దీన్ని రైతాతో తింటే అద్భుతం అనాల్సిందే. ❑

# దేవుడిని ప్రార్థిస్తే చాలు..

'అయితే ఇశ్రాయేలీయులు ఆరిననేలను సముద్రము మధ్యనున్నప్పుడు ఆ నీళ్లు వారి కుడి యెడమ ప్రక్కలను గోడవలె నుండెను. ఆ దినమున యెహోవా ఐగుప్తీయుల చేతిలో నుండి ఇశ్రాయేలీయులను రక్షించెను.



ఇశ్రాయేలీయులు చచ్చిన ఐగుప్తీయులను సముద్రతీరమున చూచిరి. యెహోవా ఐగుప్తీయులకు చేసిన గొప్ప కార్యమును ఇశ్రాయేలీయులు చూచిరి గనుక ఆ ప్రజలు యెహోవాకు భయపడి యెహోవాయందును ఆయన సేవకుడైనా మోషేయందును నమ్మకముంచిరి' (నిర్గ 14:29,30,31). యెహోవా దేవుడు ఎర్రసముద్రాన్ని ఆరిన నేలగా చేసి, ఇశ్రాయేలీయులను కాపాడిన సంగతి మనకందరికీ తెలిసిందే. అదే సముద్రంలో ఐగుప్తీయులను హాత మార్చాడు. ఈ దృశ్యాన్ని ఆనాటి ఇశ్రాయేలీయులు కళ్లారా చూశారు. తమను దేవుడు ఏవిధంగా రక్షించాడు, తమ శత్రువులైన ఐగుప్తీయులను ఎలా నాశనం చేశాడో చూశారు. దేవుడిని విశ్వసించారు. మోషేపై నమ్మకాన్ని ఉంచారు. అయితే ఈ నమ్మకం ఎక్కువ కాలం నిలబడలేదు. వారికి తాగేందుకు నీరు లేనప్పుడు, తినేందుకు మాంసం లేనందుకు గొణిగారు, సణుగుకున్నారు. మోషేకు, దేవుడికి వ్యతిరేకంగా మాట్లాడి, దేవుడి ఉగ్రతకు గురయ్యారు. వారి అపనమ్మకమే వారిని కనాను దేశానికి చేర్చలేకపోయింది. ఐగుప్తుదేశం నుంచి బయలుదేరిన వారిలో కేవలం యెహోషువ, కాలేబులు తప్ప మిగిలినవారంతా అరణ్యంలోనే మరణించారు. మరణించిన వారి సంతానం కనాను దేశంలోకి చేరుకుని, దేవుడి దీవెనలను అనుభవించారు. మనజీవితంలో కూడా దేవుడు చేసిన అనేక అద్భుతాలను అనుభవించాం. దేవుడిని విశ్వసించాం. అయితే ఈ విశ్వాసం అన్నివేళల్లో స్థిరంగా ఉండడం లేదు. కష్టాలు, బాధలు, నష్టాలు వచ్చినప్పుడు అసలు దేవుడు ఉన్నాడా? అనే అనుమానం కలుగుతుంది. లేదా దేవుడు నన్ను పట్టించుకోవడం లేదని భావిస్తాం. తద్వారా ఆధ్యాత్మిక బలహీనతలో పడిపోతున్నాం. 'యేసుక్రీస్తు నిన్న, నేడు, ఒక్కటే రీతిగా ఉన్నాడు' (హెబ్రీ 13:8). ఆయన మారని, మార్పులేని దేవుడు. 'యెహోవానైన నేను మార్పులేనివాడను గనుక యాకోబు సంతతివారైన మీరు లయముకాలేదు' (మలాకీ 3:6). ఈ వాగ్దానాన్ని నమ్మి, తిరిగి దేవుడి కృపాసనం వద్దకు చేరి, విన్నవించుకుందాం. చాలాసార్లు మనం ప్రార్థనలోను, విశ్వాసంలో బలహీనంగా ఉండిపోవచ్చు. అయినా మారని దేవుడి వద్దకు విశ్వాసంతో ప్రార్థిస్తే, తిరిగి మనల్ని బలపరుస్తాడు. అవిశ్వాసంతో పతనమైన మన పితరులవలె ఉండకుండా, విశ్వాసంతో దేవుడిని వెంబడిద్దాం. ఒకవేళ విశ్వాసంలో పడిపోయినా పర్వాలేదు. ప్రార్థన అపివేసినా బాధపడవద్దు. ఇప్పటికైనా దేవుడు మనల్ని తనవద్దకు రమ్మని పిలుస్తున్నాడు. క్షమించమని వేడుకుని, 'దేవా! నన్ను తిరిగి బలపరచు, పడిపోకుండా కాపాడు' అనే చిన్న ప్రార్థన చాలు. దేవుడు ఆయనే మనల్ని ఆదుకుంటాడు.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# శరీరాన్నీ మెదడునూ సేదతీరుస్తుంది..



జబ్బు చేశాక మందులు వేసుకోవడం కంటే రాకుండానే జాగ్రత్తపడటం మేలు కదా! అందుకు యోగాను మించింది లేదు. పిల్లలు అనారోగ్యాల బారిన పడకుండా ఉల్లాసంతో, ఉత్సాహంగా ఉండాలంటే గుప్తపద్మాసనం వేయించండి.

**ఇలా చేయాలి ..** ముందుగా పద్మాసనంలో కూర్చోవాలి. ఆ భంగిమలోనే నెమ్మదిగా బోర్లా పడుకుని రెండు చేతులూ ముందుకు చాచాలి. పొట్ట మీద ఒత్తిడి తగులుతుండగా.. నెమ్మదిగా చేతులను వెనక్కి తీసివెళ్లి నమస్కార ముద్రలో ఉంచాలి. ఇలా ఎంత సేపు ఉండగలగతే అంతసేపు ఉండి తర్వాత రెండు అరచేతులనూ కింద ఉంచి వాటిపై బరువు మోపుతూ మోకాళ్ల మీద పైకి లేవాలి. ముడిచి ఉన్న కాళ్లను నెమ్మదిగా తీసి మామూలుగా కూర్చుని సేదతీరాలి.

# ఆరెంజ్ ఆర్మీలోకి పృథ్వీషా



**న్యూఢిల్లీ:** ఈఏడాది ఐపిఎల్‌లో దారుణంగా విఫలం అయిన సన్‌రైజర్స్ వచ్చే ఐపిఎల్‌కోసం ఇప్పటి నుంచే ఫోకస్ పెంచింది. 14 మ్యాచ్‌ల్లో నాలుగు మాత్రమే విజయం సాధించిన ఆరెంజ్ ఆర్మీ టేబుల్‌లో చివరిస్థానిలో నిలిచింది. టీమ్ హెడ్‌కోచ్ బ్రియాన్ లారా తీరుపైనా యజమాని కావ్యమారన్ అసంతృప్తితో ఉన్నారు. జట్టుతోపాటు సపోర్టింగ్ సిబ్బందినికూడా మార్చేందుకు నిర్ణయించుకున్నారు. మినీవేలంకోసం ఇప్పటినుంచే ప్రనణాళికలు సిద్ధంచేస్తున్నారు. ప్రతిభ కలిగిన యువ ఆటగాళ్లను అన్వేషించేందుకు టాలెండ్ స్కౌట్స్ కూడా నియమించారు. శుభమన్‌గిల్‌తో పాటు పృథ్వీషాను ట్రేడింగ్ విండోద్వారా తీసుకొచ్చే ప్రయత్నాలుచేస్తున్నారు. ఇప్పటికే ఆఫ్రాంచైజీలతో చర్చలుకూడా జరిపారు. వారికోసం స్టార్ పేసర్లను కూడా వదులుకుంటామనే ఆఫర్ ఇచ్చారని టీమ్ మేనేజ్‌మెంట్‌ప్రతినిధులు చెపుతున్నారు. ఢిల్లీ కేపిటల్స్ వదులుకోవాలనిచూస్తున్న పృథ్వీషాను రాబట్టుకోవాలనిచూస్తోంది. మిని వేలంలో నైనా ఆతడిని తీసుకోవాలనిచూస్తోంది. టాప్‌ప్లేయర్లను తీసుకుని చేతులు కాల్చుకున్న సన్‌రైజర్స్ యువ ఆటగాళ్లను ఎంపికచేసేపనిలోపడింది.



# టీమిండియాకు లెఫ్ట్‌హ్యాండర్స్ ఎంతో అవసరం: రవిశాస్త్రి

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌లో టీమిండియా ఎలా ఉండాలనేదానిపై మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి తన అంచనాలు చెప్పాడు. టాప్‌సిక్స్‌లో కనీసం ఇద్దరు లెఫ్ట్‌హ్యాండర్లను చూడాలని ఉందన్నాడు. టీమిండియాలో సీనియర్లను రీప్లేస్ చేసేంత లెఫ్ట్‌హ్యాండ్ ట్యాలెంట్ మనవద్ద ఉందని, ఇప్పటినుంచే వారిలో కొందరని సానపెడితే ప్రపంచ కప్ సమయానికంతా మెరికలుగా మారతారన్నాడు. వన్డే వరల్డ్‌కప్‌లో భారత జట్టు బ్యాటింగ్ టాపార్డర్‌లోకనీసం ఇద్దరు లెఫ్ట్ బ్యాటర్లను చూడాలనుకుంటానన్న రవిశాస్త్రి ఈ ఇద్దరూ ఓపెనర్లే కానవసరంలేదన్నాడు. టాప్‌ఫోర్‌లో ఒకరు, టాప్ సిక్స్‌లో ఇద్దరు అయితే జట్టు సమతూకంగా మారుతుందన్నాడు. లెఫ్ట్ బ్యాటర్లలో యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ, సాయిసుదర్శన్‌లకు మంచి ట్యాలెంట్ ఉందని, సీనియర్లను భర్తీచేసే సామర్థ్యం ఉందన్నాడు. నేహాల్ వధేరా, రికూసింగ్ వంటివారుకూడా లైన్‌లో ఉన్నారన్నాడు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వీరికి ఇప్పటినుంచే శిక్షణ ఇస్తే మెరికల్లా తయారవుతారన్నాడు. ప్రపంచకప్ లాంటి మెగా టోర్నీలో ఈ సమతూకం ఫాలోకాకపోతే టీమిండియాకు చాలా నష్టం జరుగుతుందన్నాడు.

## టీమిండియా జట్టులోకి ట్యాక్సీవాలా కొడుకు!



**పాట్నా:** టీమిండియాకు వెస్టిండీస్ పర్యటనలో ఒక ట్యాక్సీవాలా కుమారుడు ఎంపికయ్యాడు. మహ్మద్‌షమీకి రెస్ట్ ఇచ్చిన సెలక్టర్లు ఆతనిస్థానంలో ముకేష్ కుమార్‌కు ఛాన్స్ ఇచ్చారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ముకేష్ ఎంతో కష్టపడి టీమిండియాలో స్థానం సాధించాడు. గత ఏడాది దక్షిణాఫ్రికాతో వన్డేల సిరీస్‌కు ఎంపికయినా తుది జట్టులో చోటు సాధించలేదు. తర్వాత ఐపిఎల్‌లోభారీ ధర పలికి ఆర్థికంగా బలపడిన ముకేష్ కుమార్ తన బౌలింగ్‌లో జోరు చూపిస్తూ వచ్చాడు. దేశవాళీ క్రికెట్‌లో బెంగాల్‌కు ఆడుతున్నా ముకేష్‌కుమార్ బీహార్‌లోని గోపాల్‌గంజ్‌కు చెందినవాడు. క్రికెట్‌పై ఆసక్తితో ఆర్మీ పరీక్షలకు వెళ్లినా ఉద్యోగం సాధించలేకపోవడంతో క్రికెట్‌పైనే ఎక్కువ ఫోకస్‌పెట్టాడు.

2008లో ప్రారంభం అయిన ముకేష్ క్రికెట్ జర్నీ పాట్నావేదికగా జరిగిన 25 ఓవర్ల టోర్నీలో ఏడు మ్యాచ్‌లు ఆడాడు. ముకేష్ 34 వికెట్లతో సత్తా చాటి బీహార్ అండర్19 టీమ్‌కు ఎంపికయ్యాడు. 2012లో డిగ్రీపూర్తిచేసిన ముకేష్‌కు క్రికెట్‌పై మక్కు ఉందని తెలిసిన తండ్రి ఆతడిని కోల్‌కత్తాకు పంపించాడు. కోల్‌కత్తాలో ట్యాక్సీనడుపుతు జీవనం కొనసాగించాడు. కోల్‌కత్తాకు వచ్చాక కాళీఘాట్‌క్లబ్‌లో ముకేష్‌చేరాడు. ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న తండ్రికి సాయంగా డివిజన్‌లీగ్‌క్రికెట్ ఆడుతూ రోజుకు 500 సంపాదించేవాడు. బెంగాల్‌క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ట్రయల్స్ ముఖేష్ టర్నింగ్‌పాయింట్‌గా నిలిచింది. ఐపిఎల్‌లో ఐదు కోట్ల భారీ ధర పలికాడు. ఢిల్లీకేపిటల్స్ తరపున మంచి ప్రదర్శన చూపించాడు. ఇపుడు వెస్టిండీస్ పర్యటనకు ఎంపికయ్యాడు. బిసిసిఐ మాజీ అద్యక్షుడు గంగూలీకి ఎంతో రుణపడి ఉంటానని ముకేష్ చెప్పాడు.



## విండీస్‌టూర్‌కు ఎంపికపై సైనీ ఆశ్చర్యం!

**ముంబయి:** కౌంటీ క్రికెట్‌లు ఆడుతున్న తనకు ఒక్కసారిగా విండీస్‌టూర్‌కు అవకాశం రావడంతో ఎంతో ఆశ్చర్యం కలిగిందని సీనియర్‌క్రికెటర్ నవదీప్‌సైనీ పేర్కొన్నాడు. ఉమేశ్ యాదవ్ స్థానంలో నవ్‌దీప్‌సైనీని ఎంపికచేసారు. 2021 నుంచి టెస్టులే ఆడని సైనీ వెస్టిండీస్ టూర్‌కు ఎంపికకావడం ఆతనికే ఆశ్చర్యం వేస్తోంది. కౌంటీ క్రికెట్‌కోసం యుకెకు వచ్చానని, ఎయిర్‌పోర్టునుంచి బయటకు వస్తుంటేనే వెస్టిండీస్‌టూర్‌కు ఎంపికయ్యానని తెలిసిందన్నాడు. విండీస్ పర్యటనకు రెండోసారి వెళుతున్నానని, మొదటిసారి నాకు ఆడే అవకాశం రాలేదని, పిచ్‌లు చాలా స్లోగా నెమ్మదిగా ఉండే విండీస్‌లో తప్పక రాణిస్తానని ధీమా వ్యక్తంచేసాడు. కౌంటీల్లో వర్సెస్టర్‌షైర్ తరపున నాలుగు మ్యాచ్‌లు ఆడేందుకు సైనీ ఒప్పందం చేసుకున్నాడు. ఆదివారం డెర్బీషైర్‌తో మ్యాచ్ ఆడిన తర్వాత సైనీ విండీస్‌కు బయలుదేరే ఛాన్స్ ఉంది.

## స్వగ్రామంలో నటరాజన్ సొంత క్రికెట్ స్టేడియం



**చెన్నై:** టీమిండియాపేసర్ సన్‌రైజర్స్ జట్టు యార్కర్ల కింగ్ టి నటరాజన్ తన స్వగ్రామంలో సొంతంగా క్రికెట్ స్టేడియం నిర్మించాడు. తన లాంటి పేద క్రికెటర్లకోసం మైదానం నిర్మించి ఉచితంగా కోచింగ్ ఇస్తానని ఐపిఎల్‌లోకి వచ్చిన కొత్తలో చెప్పిన నటరాజన్ అన్నమాట నిలబెట్టుకున్నాడు. తమిళనాడు సేలంజిల్లాలోని తన స్వగ్రామం చిన్నప్పంపట్టిలో క్రికెట్‌స్టేడియం ప్రారంభించాడు. అంతర్జాతీయ స్థాయిలోనిర్మించిన స్టేడియంను టీమిండియా వెటరన్ వికెట్‌కీపర్ దినేశ్‌కార్తీక్ ప్రారంభించాడు.

తమిళనాడుక్రికెట్ అసోసియేషన్ పెద్దలతో పాటు తమిళనాడు క్రికెటర్లు అభిమానులు హాజరయ్యారు. దినేశ్ కార్తీక్‌తోపాటు నటరాజన్ తల్లితండ్రులు రిబ్బన్‌కట్‌చేసి ఈస్టేడియం ప్రారంభించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌ఫ్రాంచైజీ నటరాజన్‌కృషిని ప్రశంసించింది. బ్యాటింగ్‌కోచ్ హేమాంగ్ బదోని కూడా స్టేడియం సందర్శించాడు. ఐపిఎల్‌లో భారీ ధరపలికిన నటరాజన్ సొంత గ్రామంలో స్టేడియం నిర్మిస్తానని చెప్పాడు. మైదానంకోసం భూమిని కొనుగోలుచేసి నిర్మించాడు.

2019-20లో ఆస్ట్రేలియా పర్యటనకు నెట్ బాలర్‌గా వెళ్లిన నటరాజన్ అనూహ్య పరిస్థితుల్లో జట్టులోకి వచ్చి మూడు ఫార్మాట్లలో అరంగేట్రం చేసాడు. ఆ తర్వాత మోకాలి గాయంతో జట్టుకు దూరం అయ్యాడు. ఐపిఎల్ 2023లోనూ రాణించలేకపోయాడు.

# వాణిజ్యం


## అమెరికాను దాటేస్తున్న భారత్ ఆర్థిక వ్యవస్థ!

**న్యూఢిల్లీ, జూన్ 24:** భారత్ ఆర్థికవ్యవస్థ 2025 నాటికి ప్రపంచ దేశాలతో పోలిస్తే మూడో స్థానానికి చేరుకుంటుందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. అలాగే ఈ అభివృద్ధి నిరంతరం కొనసాగి 2075 నాటికి భారత్ అమెరికాను కూడా దాటి ప్రపంచవ్యాప్తంగా రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని 'ది పాత్ టు 2075 కేపిటల్ మార్కెట్ సైజ్ అండ్ ఆపర్చునిటీ' అనే పేరుతో గోల్డ్‌మన్ శాక్స్ ఇటీవల విడుదల చేసిన ఒక నివేదికలో పేర్కొంది. ప్రస్తుతం ప్రపంచంలో టాప్ 10 ఆర్థిక వ్యవస్థలుగా ఉన్న దేశాల స్థానాల్లో రాబోయే సంవత్సరాల్లో మార్పులు రానున్నాయి. 2050 నాటికి ప్రపంచంలో ఐదు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలుగా చైనా, యుఎస్, ఇండియా ఇండోనేషియా, జర్మనీ అవుతాయని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. నివేదిక ప్రకారం 2035 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అమెరికాను చైనా అధిగమిస్తుంది. అలాగే 2075 నాటికి చైనా, ఇండియా, యుఎస్ మూడు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలుగా మిగిలిపోయే అవకాశం ఉందని నివేదిక అంచనా వేసింది. గ్లోబల్ ఈక్విటీ మార్కెట్ కేపిటలైజేషన్‌లో, ఎమర్జింగ్ మార్కెట్‌ల వాటా ప్రస్తుతం ఉన్న 27 శాతం నుంచి 2030లో 35శాతానికి, 2050లో 47శాతానికి, 2075లో 55శాతానికి పెరుగుతుందని చీఫ్ ఎకనామిస్ట్, హెడ్ జాన్ హాట్జియస్ అన్నారు.




## ఇన్ఫోసిస్ ఉచిత ఎఐ శిక్షణ

**ముంబై, జూన్ 24:** భారత ఐటి దిగ్గజాల్లో ఒకటిగా ఉన్న ఇన్ఫోసిస్ భవిష్యత్ జాబ్ మార్కెట్ అవసరాలకు కావాల్సిన స్కిల్స్ అందించే పనిలో ఉంది. టెక్నాలజీ వినియోగంలో మార్పులను అందిపుచ్చుకోవాలనుకునే వారికి ఉచిత శిక్షణను అందిస్తోంది. తమను తాము అప్ స్కిల్లింగ్ చేసుకోవాలనుకునే వారికి ఇన్ఫిస్స్‌స్ప్రింగ్‌బోర్డ్ ద్వారా ఉచితంగా ఎఐ కోర్సుల్లో శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీనికింద వివిధ రకాల ఎఐ కోర్సులను అందిస్తోంది. డీప్ లెర్నింగ్, న్యాచురల్ లాంగ్వేజ్ ప్రోగ్రామింగ్, జనరేటివ్ ఎఐ ఉన్నాయి. అలాగే పైథాన్, డేటా సైన్స్, డేటా ఎనాలసిస్, ప్రాబబిలిటీ లాంటి మరిన్ని కోర్సులను అందుబాటులో ఉంచింది. ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ అనేది ఏ పరికరంలోనైనా యాక్సెస్ చేయగల డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్. దీనిని ఆరవ తరగతి నుంచి ఏ వయస్సు వారైనా ఉపయోగించుకోవచ్చు. ఇప్పటి వరకు 55 లక్షలకుపైగా వినియోగదారులను ఇది కలిగి ఉంది. ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ ప్రపంచ విద్య, కెరీర్ అభివృద్ధిపై ప్రభావం చూపాలని లక్ష్యంగా పెట్టుకుంది. సమీప భవిష్యత్తులో జనరేటివ్ ఎఐ మరిన్ని అవకాశాలను సృష్టిస్తుందని సిఇఒ సలీల్ పరేఖ్ తెలిపారు. 2015లో ఏఐ పాపులర్ కానప్పుడే ఇన్ఫోసిస్ ఎలాన్ మస్క్, అమెజాన్‌లతో కలిసి ఒపెన్‌ఎఐకి ఒక బిలియన్ డాలర్లను విరాళం అందించింది. ప్రస్తుతం చాట్‌జిపిటి ఎలాంటి మార్పులను తీసుకొచ్చిందో మనందరం చూస్తూనే ఉన్నాం. కోడింగ్ మరింత ఆటోమేటిక్‌గా మారడంతో కంపెనీ తన దృష్టిని కోడింగ్ నుంచి అల్గారిథమ్‌లకు మారుస్తోంది. ఇదే క్రమంలో ఇందుకు అనుగుణగా ఉద్యోగుల మ్యాథమెటికల్ ఎబిలిటీస్ మెరుగుపరచడం, సంక్లిష్ట క్వాంట్ నమూనాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇది టెక్కీలకు ఎంతగానో ఉపయోగపడనుందని ఐటి వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.




## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, జూన్ 24:** వారం ప్రారంభం నుంచి క్రమంగా తగ్గుతూ వస్తున్న పసిడి ధరలు తిరిగి మళ్లీ పరుగులు తీస్తున్నాయి. రానున్న స్వల్పకాలంలో 3-4శాతం మేర తగ్గే అవకాశం ఉందని విక్రయదారులు అంచనా వేస్తున్నారు. శనివారం 22 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాములకు రూ.150 మేర పెరిగి రూ.54,250కి చేరుకుంది. ఇదే క్రమంలో దేశంలోని వివిధ నగరాల్లో రేట్లను పరిశీలిస్తే, చెన్నైలో 22 క్యారెట్లు రూ.54,550, రూ.54,400, ముంబైలో రూ.54,250, కోల్‌కతాలో రూ.54,250, బెంగళూరులో రూ.54,250, కేరళలో రూ.54,250, వడోదలో రూ.54,300, జైపూర్‌లో రూ.54,400, కోయం బత్తూరులో రూ.54,550, లక్నోలో రూ.54,400, నాగపూర్‌లో రూ.54,250, పుణెలో రూ.54,300, నాసిక్‌లో రూ.54,280గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.160 మేర పెరిగింది. ఇదే క్రమంలో చెన్నైలో రూ.59,510గా ఉండగా, ఢిల్లీలో రూ.59,300, ముంబైలో రూ.59,180, కోల్‌కతాలో రూ.59,180, బెంగళూరులో రూ.59,180, కేరళలో రూ.59,180, వడోదరలో రూ.59,230, జైపూర్‌లో రూ.59,330, కోయంబత్తూరులో రూ.59,510, లక్నోలో రూ.59,330, నాగపూర్‌లో రూ.59,180, పుణెలో రూ.59,230, నాసిక్‌లో రూ.59,210గా కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్లు రూ.54,250గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,180గా ఉన్నాయి. విజయవాడలో 22క్యారెట్లు రూ.54,250, అలాగే 24 క్యారెట్లు రూ.59,180గా ఉంది. ఇక వెండి విషయానికి వస్తే శనివారం కిలో వెండి ధర రూ.400 తగ్గింది. దీంతో వెండి ధర రూ.71,100 వద్ద ఉన్నాయి.



## హెచ్‌డిఎఫ్‌సి-ఆపిల్ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు!

**న్యూఢిల్లీ, జూన్ 24:** ఐఫోన్ తయారీ సంస్థ ఆపిల్ భారత్‌లోకో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును విడుదల చేయాలని భావిస్తోంది. అందుకోసం దేశీయ బ్యాంకులు, నియంత్రణా సంస్థలతో చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. 'ఆపిల్ కార్డ్' పేరుతో తీసుకురానున్న కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును తీసుకొచ్చేందుకు దేశంలోని అతి పెద్ద ప్రైవేట్ రంగ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుతో కంపెనీ భాగస్వామ్యం కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల భారత పర్యటనకు వచ్చిన ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిఇఒ శశిధర్ జగదీశన్‌తో భేటీఅయ్యారు. ఆ సమయంలోనే దీనిపై చర్చించినట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. అమెరికాలో ఇప్పటికే మాస్టర్ కార్డు, గోల్డ్‌మన్ శాక్స్‌లతో కలిసి విడుదల చేసిన ఆపిల్ కార్డు యూజర్ల నుంచి లేట్ ఫీజు వంటి ఎలాంటి ఛార్జీలను వసూలు చేయడంలేదు. కానీ బకాయిలచెల్లింపులకు సంబంధించి యూజర్ల నుంచి వడ్డీ వసూలు చేస్తోంది. అయితే భారత్‌లో తీసుకురాబోయే కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు గురించి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు గానీ, ఆపిల్ సంస్థ గానీ అధికారికంగా స్పందించాల్సి ఉంది. ఒకవేళ తెస్తే అమెరికాలోఉన్న తరహా నిబంధనలు ఉంటాయా లేదా అనేది తెలియాల్సి ఉంది. అలాగే దేశంలో ఆపిల్ పే సేవలందించేందుకు ఎన్‌పిసిఐతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

## బిజోటిక్ ఐపిఒ డీలా

**ముంబై, జూన్ 24:** మార్కెట్ల ట్రేడింగ్ చివరి రోజున మార్కెట్లో లిస్టయింది బిజోటిక్ కమర్షియల్ ఐపిఒ. అయితే ఇది ఇన్వెస్టర్ల అంచనాలను తారుమారు చేసి నిరాశకు గురిచేసింది. ఏదో నాలుగు రూపాయలు వస్తాయనుకుంటే మొదటి రోజునే లోయర్ సర్క్యూట్ కొట్టింది. శుక్రవారం మార్కెట్లోకి అడుగుపెట్టిన బిజోటిక్ కమర్షియల్ లిమిటెడ్ మ్యూట్ లిస్టింగ్ ఇన్వెస్టర్ల మూడ్ చెడగొట్టింది. దీంతో అనేక మంది తొలిరోజే షేర్లను విక్రయించడం ప్రారంభించారు. ఆ తర్వాత కంపెనీ షేర్లు తొలిరోజే లోయర్ సర్క్యూట్‌కు చేరాయి. ఈ కంపెనీ బిఎస్ఇలో రూ.180 ధరకు లిస్టింగ్ చేయబడింది. అయితే మార్కెట్ల ట్రేడింగ్ ముగిసే సమయానికి కంపెనీ షేర్ ధర రూ.171గా ఉంది. అసలు బిజోటిక్ కమర్షియల్ ఐపిఒ ద్వారా రూ.42.21 కోట్లను మార్కెట్ల నుంచి సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం తాజా ఇష్యూ రూపంలో కంపెనీ 24.12 లక్షల షేర్లను జారీచేసింది. ఇందుకోసం షేరు ధర 172 రూపాయలుగా నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ ప్రారంభ రోజు ఐపిఒ 37శాతం సబ్‌స్క్రైబ్ అయి మంచి స్పందనను పొందింది. అయితే ఆ తర్వాత రెండవ రోజు 1.11 సార్లు, మూడవ రోజు 1.29 సార్లు, నాలుగవ రోజు 1.87 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఈ కంపెనీ వివిధ రకాలైన పురుషుల ఫార్మల్ వేర్, పార్టీ వేర్, ఫిట్ వేర్, స్పోర్ట్స్ వేర్, కంఫర్ట్ వేర్, ఎత్నిక్ వేర్, వింటర్ వేర్ వంటి విభిన్న శ్రేణిలో రెడీమేడ్ వస్త్రాల తయారీ, డిజైనింగ్ అండ్ మార్కెటింగ్ వ్యాపారంలో ఉంది. ఇది రిటైల్ స్టోర్స్, ఇ-కామర్స్ ఛానెల్‌ల ద్వారా తన ఉత్పత్తులను విక్రయిస్తోంది.

## బైజూస్ సంక్షోభంపై రంగంలోకి కేంద్రం!

**ముంబై, జూన్ 24:** విదేశీ డైరెక్టర్లు ముగ్గురు బైజూస్ కంపెనీ బోర్డు నుంచి రాజీనామాలు చేయడం పెద్ద ప్రమాదాన్ని సూచిస్తోంది. అయితే ఈ రాజీనామాల తర్వాత ప్రభుత్వం రంగంలోకి దిగడంతో అందరి చూపు ఎడ్‌టెక్ స్టార్టప్‌పై పడింది. బైజూస్‌లో ఇప్పుడు సిఇఒ వ్యవస్థాపకుడు బైజు రవీంద్రన్, అతని భార్య దివ్య గోకుల్‌నాథ్, సోదరుడు రిజు రవీంద్రన్ మాత్రమే డైరెక్టర్ల బోర్డులో ఉన్నారు. అయితే రాజీనామా చేసిన బోర్డు సభ్యు లను వాటిని వెనక్కి తీసుకునేలా చేసేందుకు కంపెనీ చర్చలు కూడా జరుపుతోందని వెల్లడైంది. అలాగే ఆడిటింగ్ సంస్థ కూడా రాజీనామా చేయడంతో పరిస్థితులు చేజారుతున్నట్లు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బైజూస్ నిర్వహణలో అనేక పెద్ద రాజీనామాలు రావడంతో, తాజాగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కంపెనీ కార్పొరేట్ పాలనలో లోపాల గురించి తెలుసుకునేందుకు విచారణకు ఆదేశించినట్లు ఒక నివేదిక తెలిపింది. అలాగే ప్రభుత్వంవైపు నుంచి దర్యాప్తు గురించి అధికారికంగా ఎలాంటి విషయాలు ప్రస్తుతానికి బయటకు రాలేదు. అయితే కంపెనీ మాత్రం రాజీనామాలు చేసిన వారిని పునఃపరిశీలించమని ఒప్పించే ప్రయత్నంలో నిమగ్నమై ఉంది. బైజూస్ కంపెనీ అకౌంట్లను, ఆర్థిక వ్యవహారాలను ఆడిట్ చేసేందుకు 2025 వరకు ఎంచుకున్న డెలాయిట్ హాస్కిన్స్ అండ్ సెల్స్, ఆర్థిక నివేదికల్లో జాప్యం కారణంగా తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. బైజూస్ ప్రమోటర్ కంపెనీ అయిన థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డుకు రాసిన లేఖలో డెలాయిట్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్‌ల స్వీకరణలో జాప్యం కారణంగా ఆడిట్‌ను చేపట్టలేకపోయామని, దీని ఫలితంగా సకాలంలో ఆడిటింగ్ పూర్తి చేయడంలో విఫలమైనట్లు పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.